
తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం



సంపుటి :03, సంచిక :44 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, శుక్రవారం ఆగస్టు 08, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur


## బిసి బిల్లును వెంటనే

# ఆమోదించండి

### 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఆర్డినెన్స్

**బిసిలపై చిత్తశుద్ధిని నిరూపించుకోండి**

**రాష్ట్రపతిని నేరుగా కలసి విన్నవిస్తాం**

**బిజెపి, బిఆర్ఎస్‌ల కితాబు అవసరం లేదు**

**మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి**



**న్యూఢిల్లీ, ఆగస్ట్7(తెలుగు వెలుగు):** బీసీలపై ప్రేమ ఉంటే బీసీ బిల్లును కేంద్రం వెంటనే ఆమోదించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో మీడియాతోమాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ 42శాతం ఇవ్వాలన్నది తమ కమిట్మెంటని అన్నారు. రిజర్వేషన్ సాధనకోసం తాము చేయాల్సింది చేశామని చెప్పారు. కులగణన, రిజర్వేషన్ల సాధనలో మిగతా2లో...

## రాజీ పడే ప్రసక్తే లేదు..

### ట్రంప్‌కు ప్రధాని మోడీ కౌంటర్



**న్యూఢిల్లీ,ఆగస్ట్7(తెలుగు వెలుగు):** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అదనపు సుంకాలపై ప్రధాని మోడీ స్పందించారు. రైతుల ప్రయోజనాలను కాపాడటమే తమ ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని, భారత్ రాజీ పడే ప్రసక్తే లేదని మోడీ కౌంటర్ ఇచ్చారు. రష్యా ముడి చమురు కొనుగోలు చేస్తుండటంతో అమెరికా అధ్యక్షు డు డొనాల్డ్ ట్రంప్ భారత్ పై రెండుసార్లు అదనంగా 25 శాతం సుంకాలను విధించిన సంగతి తెలిసిందే. మిగతా2లో...

## నకిలీ జిఎస్టీ ఇన్‌వాయిస్‌లతో 750 కోట్ల లూటీ

### - మూడు రాష్ట్రాల్లో ఇడి సోదాలు




**న్యూఢిల్లీ,ఆగస్ట్7(తెలుగు వెలుగు):** రూ. 750 కోట్ల విలువైన 'నకిలీ' జిఎస్‌టి ఇన్వాయిస్‌ల జనరేషన్ కేసులో భాగంగా జార్ఖండ్, పశ్చిమబెంగాల్,మహారాష్ట్రల్లో గురువారం ఈడి సోదాలు నిర్వహించింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం మిగతా2లో...

## బీహార్‌లో లక్షల ఓట్ల

# తొలగింపు

**జాబితా చూపడానికి అభ్యంతరం ఎందుకు**

**మరోమారు ఇసి తీరుపై రాహుల్ విమర్శలు**



**న్యూఢిల్లీ,ఆగస్ట్7(తెలుగు వెలుగు):** ఎన్నికల సంఘం తీరుపై మరోసారి కాంగ్రెస్ అగ్ర నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ విమర్శలు గుప్పించారు. ఢిల్లీలో ఆయన మాట్లాడారు. ఈవీఎంలతో ఎన్నికల నిర్వహణపై అనుమానం కలుగుతుందన్నారు. అంచనాలకు అందని ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. ఇటీవల జరిగిన రాష్ట్రాల ఎన్నికల ఫలితాలపై అధ్యయనం చేశామని.. హర్యానా, మధ్యప్రదేశ్‌లోనూ అంచనాలకు భిన్నంగా ఫలితాలు వచ్చాయని పేర్కొన్నారు. ప్రభుత్వ వ్యతిరేకత ఉన్న చోట కూడా బీజేపీకి మాత్రమే అనుకూలంగా వస్తున్నాయని చెప్పారు. మిగతా2లో...



## హైదరాబాద్‌లో

# వర్ష బీభత్సం

**భారీ వర్షంతో రోడ్లన్నీ జలమయం**

**అప్రమత్తంగా ఉండాలని సిఎం రేవంత్ ఆదేశం**

**హైదరాబాద్,7(తెలుగు వెలుగు):** హైదరాబాద్ నగరంలో పెనుగాలులతో కుండపోత వర్షం బీభత్సం సృష్టించింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిలింనగర్, గచ్చిబౌలి, కొండాపూర్, మియాపూర్, హిమాయత్‌నగర్, మిగతా2లో...

## ఆర్టీసీలో ఉద్యోగాల పేరుతో ఎర

### - బ్రోకర్లతో జాగ్రత్త అంటూ సజ్జనార్ హెచ్చరిక

**హైదరాబాద్,ఆగస్ట్7(తెలుగు వెలుగు):** టీజీఎస్ ఆర్టీసీలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఉద్యోగార్థుల్ని కొందరు మోసం చేస్తున్నట్లుగా యాజమాన్యం దృష్టికి వచ్చిందని ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. ఇలాంటి వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఉద్యోగాలు పైరవీలతో రావని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతి మేరకు తమ సంస్థలో 3038 పోస్టుల భర్తీకి సంబంధించిన కసరత్తు మొదలైనట్లు- ప్రకటించారు. ఈ పోస్టులకు ప్రభుత్వ నియామక బోర్డుల ద్వారా నోటిఫికేషన్ త్వరలోనే వెలువడనుందన్నారు. ఈ నియామక పక్రియ మెరిట్ ఆధారంగా పారదర్శకంగా జరుగుతుందని ఆయన ఓ ప్రకటనలో వెల్లడించారు. అడ్డదారుల్లో ఎవరికీ కూడా ఉద్యోగాలు రావు. ఉద్యోగాలు ఇప్పిస్తామని ప్రలోభాలకు గురిచేసి డబ్బులు వసూలు చేసే దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని ఉద్యోగార్థులకు విజ్ఞప్తి చేస్తున్నాం. ఆర్టీసీలో ఉద్యోగాల పేరిట ఎవరైనా మిమ్మల్ని సంప్రదిస్తే వెంటనే యాజమాన్యం దృష్టికి తీసుకొచ్చి, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సంస్థ సూచిస్తోందని పేర్కొన్నారు.





# చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం

**చేనేత ఉపాధి మాత్రమే కాదు...వారసత్వ కళ**

**పీపుల్స్ ప్లాజాలో చేనేత వస్త్ర ప్రదర్శనను ప్రారంభించిన తుమ్మల**

**హైదరాబాద్,ఆగస్ట్7(తెలుగు వెలుగు):** చేనేత కార్మికుల సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని, అదేవిధంగా జియో ట్యాగింగ్ లో కూడా మనమే ముందున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. చేనేత అనేది కేవలం ఉపాధి మార్గం మాత్రమే కాదు అని, భారతీయ సంస్కృతికి ప్రతీక అని అన్నారు. ఇది తరతరాలుగా వారసత్వంగా అందిన హస్తకళ. ఈ కళను పరిరక్షించడం బాధ్యత మనందరి మీద ఉందన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నకు, వస్త్రాన్నిచ్చే నేతన్నకు మిగతా2లో...

## రెండున్నరేళ్లలో మళ్లీ అధికారంలోకి

# బిఆర్ఎస్

**అప్పుడు అందరి లెక్కలు సరిచేస్తాం**

**కాంగ్రెస్ పాలనతో విసుగెత్తిన ప్రజలు**

**మళ్లీ కెసిఆర్ సిఎం కావాలని కోరుకుంటున్నారు**

**పార్టీమారిన ఎమ్మెల్యేల తీరు అధ్వాన్నం**

**తెలంగాణ భవన్‌లో కెటిఆర్ వెల్లడి**



**హైదరాబాద్,ఆగస్ట్7(తెలుగు వెలుగు):** రెండున్నరేళ్లలో బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని, అప్పుడు అందరి లెక్కలు సరిచేస్తామని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో పరిగి నియోజకవర్గంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కేసీఆర్ పాలనలో అందరికీ న్యాయం జరిగింది. ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి పరిస్థితి విచిత్రంగా ఉంది. భూములు విలువలు పడిపోయాయి. యూరియా కోసం రైతులు కష్టపడాల్సి వస్తోంది. పదేళ్లలో రేషన్ కార్డులు ఇవ్వలేదని ఐఏఎస్ అధికారులు అబద్ధాలు చెబుతున్నారు. ఐఏఎస్‌లు రాజకీయాలు మాట్లాడటం సరికాదు. రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. కాంగ్రెస్‌పై రైతులు ఆగ్రహంతో ఉన్నారు. ఓట్లు ఉన్నప్పుడు కాదు.. నాట్లు- వేసేటప్పుడు రైతుబంధు ఇవ్వాలి. స్థానిక సంస్థల ఎన్నికలు ముగిశాక ప్రభుత్వం రైతుబంధు నిలిపివేస్తుంది. ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలు పెట్టి బీసీ సబ్‌ప్లాన్‌ను ప్రవేశపెట్టాలి. మిగతా2లో...

## ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక

**● ఎన్‌డిఎ పక్షాల భేటీలో చర్చ ● నిర్ణయం మోడీ,నడ్డాలకు అప్పగింత**



**న్యూఢిల్లీ,ఆగస్ట్7(తెలుగు వెలుగు):** ఉప రాష్ట్రపతి ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం గురువారం నోటిఫికేషన్ విడుదల చేసిన వెంటనే ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక చేసే నిర్ణయాన్ని ప్రధాని నరేంద్ర మోదీతోపాటు-, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ జడ్డాకు దాఖలు పరుస్తున్నట్లు- ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు ప్రకటించాయి. గురువారం న్యూఢిల్లీలో పార్లమెంట్ చాంబర్‌లోని జేపీ నడ్డా కార్యాలయంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాలకు చెందిన కీలక నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎంపికపై వారంతా చర్చించారు. అనంతరం అభ్యర్థి ఎంపిక బాధ్యతను ప్రధాని మోదీతోపాటు- పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు అప్పగిస్తూ.. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఏకగ్రీవ తీర్మానం చేశారు. మిగతా2లో...

## బీసీ రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడుతాం

2లో

# రాజీ పడే ప్రసక్తే లేదు..

(మొదటి పేజీ తరువాయి)

ఈక్రమంలో గురువారం ఢిల్లీలో జరిగిన ఎంఎస్ స్వామినాథన్ శతాబ్ది అంతర్జాతీయ సమావేశంలో ప్రధాని మాట్లాడుతూ.. "మాకు రైతుల ప్రయోజనాలే ముఖ్యం. భారత్ ఎప్పుడూ రైతులు, మత్స్యకారులు, పాడి రైతుల ప్రయోజనాల విషయంలో రాజీపడదు. సుంకాల పెంపుతో నష్టం జరుగుతుందని నాకు తెలుసు. దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాను. దేశంలోని రైతులు, మత్స్యకారుల కోసం ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొంటాం" అని అన్నారు.

# నకిలీ జిఎస్టీ ఇన్వాయిస్‌లతో 750 కోట్ల లూటీ

(మొదటి పేజీ తరువాయి)

కింద మూడు రాష్ట్రాల్లో సుమారు 12కి పైగా ప్రాంతాల్లో దాడులు నిర్వహించినట్లు- అధికారిక వర్గాలు తెలిపాయి. జార్ఖండ్‌లో షెల్ సంస్థలు మరియు అనధికార ఆర్థిక మార్గాల్లో రూ.750 కోట్ల నకిలీ ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ జనరేషన్‌కు సంబంధించిన కేసు ఇది. ఈ కేసుకు సంబంధించిన కీలక సూత్రధారి శివకుమార్ దేవరాను ఈ ఏడాది మేలో అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఆయనపై చార్జిషీట్ దాఖలు చేసినట్లు- ఆ వర్గాలు తెలిపాయి. మనీలాండరింగ్‌లో అనేక మంది వ్యక్తులు మరియు సంస్థల ప్రమేయం ఉన్నట్లు- సూచించే విశ్వసనీయ ఆధారాలతో ప్రస్తుతం సోదాలు చేపడుతున్నట్లు- ఆ వర్గాలు వెల్లడించాయి.

# బీహార్‌లో లక్షల ఓట్ల తొలగింపు

(మొదటి పేజీ తరువాయి)

బీహార్‌లో లక్షల మంది ఓట్లను తొలగించారన్నారు. బీహార్‌లో ఓట్ల తొలగింపుపై ఈసీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అయినా ఓటర్ల జాబితా దేశ సంపద అని.. దానిని ఎందుకు చూపించట్లేదని నిలదీశారు. మహారాష్ట్రలో ఐదు నెలల్లోనే 40 లక్షల మంది ఓటర్లు నమోదయ్యారని.. ఐదేళ్లలో నమోదైన వారి కంటే.. ఐదు నెలల్లో నమోదైన ఓటర్లే ఎక్కువగా ఉన్నారని చెప్పారు. మహారాష్ట్రలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల మధ్య సమయంలో కోటి మంది ఓటర్లు నమోదయ్యారన్నారు. ఆ సమయంలో ఓటర్ల జాబితా ఇచ్చేందుకు ఈసీ నిరాకరించిందని గుర్తుచేశారు. దేశ సంపదను చూపించేందుకు ఎన్నికల సంఘానికి వచ్చిన ఇబ్బందేంటని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. బీహార్‌లో ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సర్వేపై తీవ్ర ఆందోళనలు జరుగుతున్నాయి.

# హైదరాబాద్‌లో వర్ష బీభత్సం

(మొదటి పేజీ తరువాయి)

లక్డీకపూల్, నాంపల్లి సహా పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. పంజాగుట్ట, ఎస్ఆర్ నగర్, అమీర్‌పేట్, మాదపూర్, కొండాపూర్, బయోడైవర్సిటీ-, ఐకియా సెంటర్, ఏఎంబీ, ఇనార్బిల్ మాల్, కొండాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, హైటెక్‌సిటీలో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది.. వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వచ్చే 2 రోజులపాటు- రాష్ట్రంలో విస్తారమైన వర్షాలు పడే అవకాశం ఉంది. హైదరాబాద్‌తో పాటు- రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రానున్న రెండు రోజులు వర్షాలు ఉంటాయనే సమాచారం ఉన్నందున కలెక్టర్లు జిల్లాల్లోని అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎం ఆదేశించారు. హైదరాబాద్ లో పలు ప్రాంతాల్లో అర్ధరాత్రి వరకు భారీ వర్ష సూచన ఉన్నందున అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలన్నారు. జీహెచ్ఎంసీతో పాటు- పోలీస్, ట్రాఫిక్, హైడ్రా విభాగాల అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని.. లోతట్టు- ప్రాంతాల్లో తగిన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. సిటీ-లో ప్రజలు అత్యవసరమైతే తప్ప తమ ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని పేర్కొన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా, విద్యుత్ అంతరాయం లేకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని.. వర్షాలు, వరదలతో ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కునేందుకు, ఎలాంటి సహాయమైనా అందించేందుకు అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

# ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక

(మొదటి పేజీ తరువాయి)

ఆ తీర్మానానికి ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు ఆమోదించాయి. అలాగే భారత ఉప రాష్ట్రపతి ఎన్నిక సెప్టెంబర్ 9వ తేదీన జరగనుంది. ఈ నేపథ్యంలో ఆ ముందు రోజు అంటే.. సెప్టెంబర్ 8వ తేదీన ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు సమావేశం కావాలని ఈ భేటీలో నిర్ణయించారు.ఈ సమావేశానికి కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, జేపీ నడ్డాతోపాటు- ఎన్డీయే భాగస్వామ్య పక్షాలకు చెందిన కీలక నేతలు జేడీ (యూ) నుంచి లలాన్ సింగ్, శివసేన నుంచి శ్రీకాంత్ షిండే. టీ-డీపీ నుంచి లావు శ్రీకృష్ణదేవరాయులు, ఎల్‌జేపీ నుంచి కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహించారు. మరోవైపు ఉప రాష్ట్రపతి పదవికి ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. సెప్టెంబర్ 9వ తేదీన ఈ ఎన్నిక నిర్వహించనున్నట్లు- కేంద్రం ఎన్నికల సంఘం గురువారం అంటే ఆగస్ట్ 7వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పదవికి పోటీ- చేసే అభ్యర్థి నామినేషన్ దాఖలు చేసేందుకు ఆగస్ట్ 21వ తేదీ చివరి తేదీగా ప్రకటించింది. ఇక 22వ తేదీన నామినేషన్ల పరిశీలన, 25వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ గడువు విధించినట్లు- తెలిపింది. సెప్టెంబర్ 9వ తేదీన పోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు ఉంటు-ందని ఎన్నికల సంఘం విడుదల చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. జులై 21వ తేదీన జగదీప్ దన్‌ఖడ్ ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు. అనారోగ్య కారణాలతోనే తాను ఈ పదవికి రాజీనామా చేసినట్లు- ఆయన ప్రకటించారు. అసలు అయితే ఆయన పదవీ కాలం 2027, ఆగస్ట్ వరకు ఉంది. ఈ నేపథ్యంలో ఉప రాష్ట్రపతి పదవికి ఎన్నిక అనివార్యమైంది.

# ఫామ్‌హౌజ్‌లో ఉండడమే ఓ జైలు

## ● కెసిఆర్ అరెస్ట్‌పై రేవంత్ వ్యాఖ్య



**న్యూఢిల్లీ,ఆగస్ట్7(తెలుగు వెలుగు):** కేసీఆర్ అరెస్ట్ వార్తలపై సీఎం రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అలాగే కేసీఆర్ అరెస్ట్ ఊహాగానాలకు తెరదించారు. కేసీఆర్ స్వీయ నియంత్రణలో బందీ అయ్యారని.. కొత్తగా ఆయన్ని జైల్లో పెట్టాల్సి అవసరం లేదని సీఎం రేవంత్ అన్నారు. చర్లపల్లి జైలుకు ఫామ్‌హౌస్‌కు పెద్ద తేడా లేదన్నారు. ఫామ్‌హౌస్‌లో పర్యవేక్షణ ఉంటుంది. జైల్లో పహారా ఉంటుందని చెప్పారు. ఆయన ఓ రకంగా జైల్లో ఉన్నట్లేనని అన్నారు. ప్రజలతో సంబంధాలు లేకుండా కేవలం ఫామ్‌హౌజ్‌కు పరిమితంకావడంతో జైలులాంటి జీవితానికి అలవాటుపడ్డారని అన్నారు. కేసీఆర్‌ను ప్రజలు ఓడించడమే పెద్ద శిక్ష అంటూ వ్యాఖ్యానించారు. ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, పలువురు మంత్రులతో కలిసి సీఎం మీడియాతో మాట్లాడుతూ ఈ వ్ఆయఖ్యలు చేశారు.

# బిసి బిల్లును వెంటనే ఆమోదించండి

(మొదటి పేజీ తరువాయి)

తమ చిత్త శుద్ధిని ఎవరు శంకించలేరన్నారు. రాష్ట్ర ప్రభుత్వంగా అన్ని విధాల పక్రియ పూర్తి చేశామన్న రేవంత్.. ప్రస్తుతం బీసీల రిజర్వేషన్ అంశం కేంద్రం పరిధిలో ఉందన్నారు. కేంద్రం, బీజేపీ కోర్టులో రిజర్వేషన్ల అంశం ఉందన్నారు. వాళ్లకు నిజంగా బీసీలపై ప్రేమ ఉంటే బీసీ బిల్లును ఆమోదించాలన్నారు. కేంద్రంపై ఒత్తిడి పెంచడం కోసంబీసీలకు న్యాయమైనా వాటా కోసమే తమ పోరాటమని సీఎం రేవంత్ చెప్పారు. జంతర్ మంతర్ వేదికగా తమ వాణిని బలంగా వినిపించామన్నారు. జంతర్ మంతర్ ధర్నాపై బీజేపీ, బీఆర్ఎస్ నేతల విమర్శలు విడ్డూరమన్నారు. తమ కమిట్ మెంట్ కు వాళ్ల సర్టిఫికేట్ అవసరం లేదని వ్యాఖ్యానించారు రేవంత్. ప్రజలను అబద్ధపు మాటలు చెప్పి మభ్యపెట్టబోమని... అది తమ నైజం కాదన్నారు. బీసీలకు రాహుల్ ఇచ్చిన మాటను అమలుచేడమే తమ టార్గెట్ అని తెలిపారు. మోదీ చేతుల్లోనే బీసీ రిజర్వేషన్ నిర్ణయం ఉందన్నారు సీఎం రేవంత్. తమ ఆఖరి పోరాటాన్ని పూర్తిచేశాం.. ఇక బీజేపీ నిర్ణయం తీసుకోవాలన్నారు. రాష్ట్రపతికి రాజకీయాలకు సంబంధం లేదన్నారు రేవంత్. కేంద్రం బిల్లుకు ఆమోదించక పోతే.. స్థానిక సంస్థల ఎన్నికలపై ఎలా వెళ్లాలో ఆలోచిస్తామని చెప్పారు. గ్రామస్థాయి నుంచి ప్రజల అభీష్టం మేరకే పార్టీ నిర్ణయం తీసుకుంటాం మన్నారు. లోకల్ బాడీ ఎన్నికలను సెప్టెంబర్ 30 లోపు నిర్వహించాలని హైకోర్ట్ చెప్పిందన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లు కోసం పోరాడుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. బిల్లును రాష్ట్రపతి ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నామన్నారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోసం సాయంత్రం వరకు వేచి చూస్తాం. రాష్ట్రపతి స్వతంత్రంగా నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నాం. ఆమె సమయం ఇవ్వలేదంటే ప్రధాని ఒత్తిడి చేసినట్టు భావించాల్సి ఉంటుంది. 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఉన్న మార్గాలన్నింటిని ప్రయత్నించాం. కుదరనప్పుడు ప్రత్యామ్నాయ మార్గాల్లో స్థానిక ఎన్నికలకు వెళ్లాల్సి ఉంటుందన్నారు. బీసీ రిజర్వేషన్ల అమలుకు మా వద్ద 3 మార్గాలు ఉన్నాయి. 50శాతం సీలింగ్‌పై గత ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని పక్కన పెట్టి జీవో ఇవ్వాలి. జీవో ఇస్తే.. ఎవరైనా కోర్టుకు వెళ్తే స్టే వస్తుంది. కాబట్టి జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్లే మొదటి మార్గం సాధ్యం కాదు. ఇప్పుడే స్థానిక ఎన్నికలు పెట్టకుండా ఆపడం రెండో మార్గం. స్థానిక ఎన్నికలు ఆపితే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగుతాయి. కేంద్ర నిధులు రాకుంటే గ్రామాల్లో వ్యవస్థలు కుప్పకూలుతాయి. మూడో మార్గం పార్టీ పరంగా బీసీలకు 42శాతం సీట్లు- ఇవ్వడం. బీసీలకు 42శాతం సీట్లపై ఇతర పార్టీలపైనా ఒత్తిడి తెస్తాం అని సీఎం తెలిపారు. సమయం కూడా తక్కువగా ఉందని అందుకు అనుగుణంగా తమ కార్యాచరణ ఉంటుందని అన్నారు.

# రెండున్నరేళ్లలో మళ్లీ అధికారంలోకి బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్‌రెడ్డికి కేసీఆర్ అంటే భయం పట్టు-కుంది. అందుకే దిల్లీలో కూడా ఆయన్నే విమర్శిస్తున్నారు. భారత రాష్ట్ర సమితి పాలనలో జరిగిన మంచి పనులు కార్యకర్తలు చెప్పలేకపోయారు.. అందుకే ఓడిపోయాం. కేసీఆర్‌ను మళ్లీ సీఎంను చేయడానికి అందరం కలిసికట్టు-గా పనిచేయాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉన్నంత కాలం ఈ గులాబీ కండువా బరాబర్ ఉంటది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీకు మూడు చెరువుల నీళ్లు తాగించి మళ్లొక్కసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందామని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అనవసరంగా గెలిపించామని రైతులు, మహిళలు, నిరుద్యోగులు బాధపడుతున్నారు. మొన్ననే నిరుద్యోగులు జాబ్ క్యాలెండర్‌కు సంవత్సరికం చేశారు. కొడంగల్‌లో విషయం అర్థమైంది కాబట్టే కాంగ్రెస్ కార్యకర్తలు ఆ పార్టీలో ఉండే ప్రయత్నం చేయట్లేదు. ఎక్కడ కోల్పోయామో అక్కడే వెతుక్కోవాలి. నేల విడిచి సాము చేయొద్దు. గట్టిగా పని చేస్తే మనమే గెలవబోతున్నాం. అప్పుడు అధికారులందరూ మన చుట్టే తిరుగుతారు. పార్టీ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలి. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో విపరీతమైన కోపం ఉంది. మనకు ఓటేయడానికి ప్రజలు సుముఖంగా ఉన్నారు. అవసరమైతే మనం చేసిన తప్పులను క్షమించండి అని అడగాలి. పద్ధతిగా పని చేయాలి. పోయినా పదేండ్లలో పార్టీని పెద్దగా చూడలేదు. వచ్చేసారి కంటికి రెప్పలా కాపాడుకుంటాం. ఆర్థికంగా బలోపేతం చేస్తాం. పార్టీ నిర్మాణంపై కూడా దృష్టి పెడుతాం. బీఆర్ఎస్ ఉండనే ఉండదు బీజేపీలో పోతదని తలకు మాసినోళ్లు అంటు-న్నరు మనకేం కర్మ పట్టింది. తెలంగాణ ఉన్నంతకాలం ఈ గులాబీ కండువా బరాబర్ ఉంటది. రెండు పార్టీలకు మూడు చెరువుల నీళ్లు తాగించి మళ్లొక్కసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకుందాం. మన రాష్ట్రాన్ని కాపాడుకుందాం అని గులాబీ సైనికులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. ఇకపోతే పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలకు కేటీఆర్ చురకలంటించారు. ఆ పదిమంది ఎమ్మెల్యేలు విచిత్రంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. మన పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు కొంతమంది పార్టీ మారారు. ఇక పార్టీ మారిన తర్వాత.. పార్టీ మారినం అని చెప్పుకోవాలి కదా..! ఏ పార్టీలో ఉన్నావ్ అంటే ఈ పార్టీలో ఉన్నా అని చెప్పుకోవాలి. ఇక ఓ వీడియోలో ఏ పార్టీలో ఉన్నావ్ సర్ అని ఓ విలేకరి అడుగుతుంటే ఏ పార్టీలో ఉండాల్నో ఆ పార్టీలోనే ఉన్నా అంటడు ఓ ఎమ్మెల్యే. మీ పిల్లలకు బయటకు పోయి టైమ్‌కు రాకపోతే.. ఫోన్ చేసి అడిగినప్పుడు యేడా ఉండాల్నో అక్కడే ఉన్నా అంటే వాన్ని దవడ మీదికెల్లి ఒక్కటి సంపుతవ్. ఇంటికి రాగానే దవడ మీద ఓటి సరుస్తామా..? లేదా..? అని కేటీ-ఆర్ ప్రశ్నించారు. ఇక ఈ 20 నెలలో విచిత్రమైన అనుభవాలు చూస్తున్నాం. కాలే యాదయ్య ఏ పార్టీలో ఉన్నడు అని చిన్న పిల్లగాన్ని అడిగినా కాంగ్రెస్‌లో ఉన్నడు అని చెప్తరు. కానీ స్పీకర్‌కు అర్థమైతలేదు. ఆయన ఏ పార్టీలో ఉన్నడో శోధించి, పరిశోధించి, మళ్లీ ఎం-కై-÷-వరీ పెట్టి చెప్తారట. రేవంత్ రెడ్డి పరిపాలన వచ్చాక అనుభవాలు ఎంత తమాషాగా ఉన్నాయంటే.. పది మంది ఎమ్మెల్యేల పరిస్థితి ఎట్ల తయారైదంటే.. మీరు ఏ పార్టీలో ఉన్నారని అడిగితే.. మేం బీఆర్ఎస్‌లోనే ఉన్నామని సుప్రీంకోర్టులో రాస్తున్నారు. మరి నువ్వు కండువా కప్పుకున్నావ్ కదా అంటే ఇది దేవుని కండువా అని అంటు-న్నరు. అది కాంగ్రెస్ కండువా కాదు అని చెబుతున్నరు. ఇలా 20 నెలలుగా విచిత్రమైన పరిస్థితి నెలకొని ఉంది అని కేటీఆర్ విమర్శించారు.

# చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)


ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలియజేశారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు- చేసిన చేనేత ప్రదర్శన కార్యక్రమంలో మంత్రి తుమ్మల పాల్గొన్నారు. కొండా లక్ష్మణ్ బాపుజీ చేనేత పురస్కారానికి ఎంపికైన చేనేత కళాకారులకు ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. తెలంగాణ రాష్ట్రం చేనేత రంగంలో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపును సంపాదించిందని, గద్వాల, నారాయణపేట, పోచంపల్లి ఇక్కత్, సిద్దిపేట గొల్లభామ, వరంగల్ దర్రిస్, కరీంనగర్ బెడ్‌షీట్లు- వంటి ఉత్పత్తులు అంతర్జాతీయంగా పేరుగాంచాయని పేర్కొన్నారు.చేనేత ఉత్పత్తుల వినియోగాన్ని పెంచేందుకు ప్రభుత్వ శాఖలు టెస్కో ద్వారానే వస్త్రాలను కొనుగోలు చేయాలనే ఆదేశాలు ఇచ్చినట్టు- తెలిపారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తూ చేనేత కళను కొత్త తరం వరకు తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా త్రిలింగ పట్టు- చీరలను,లోగోను మంత్రి ఆవిష్కరించారు. చేనేత కార్మికులకు ఏ సమస్య వచ్చిన మా ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా మంత్రిగారు హామీ ఇచ్చారు. చేనేత దినోత్సవం సందర్భంగా పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు- చేసిన వస్త్ర ఎగ్జిబిషన్ లో 100 పైగా స్టాల్స్ ను మంత్రి ప్రారంభించి, వారు తయారుచేసిన చేనేత ఉత్పత్తులను పరిశీలించారు. ముఖ్యంగా జైలు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు-చేసిన స్టాల్లోని వస్త్రాలను మంత్రి ప్రత్యేకంగా పరిశీలించి అభినందించారు. అంతేకాకుండా కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత అవార్డులకు ఎన్నికైన వారు తయారుచేసిన ఉత్పత్తులను పరిశీలించిన ఆయన, వారిని అభినందించారు. ఈ సందర్భంగా జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ.. అంతరించిన పోతున్న చేనేత కళలన్నింటికి పునర్వైభవం తెచ్చేలా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ ప్రభుత్వం చేనేత కార్మికుల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నదని అన్నారు. అందులో భాగంగా రెండు సంవత్సరాల కాల వ్యవధితో నేతన్న పొదుపు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. మరణించిన చేనేత కుటుంబానికి అండగా ఉండేలా నేతన్నకు భద్రత పథకం ద్వారా మరణించిన కుటుంబ నామినికి 5 లక్షలు అందజేస్తున్నామన్నారు. మార్చి నెలలో ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా చేనేత రుణమాఫీ కోసం 33 కోట్లు- విడుదల చేశామన్నారు. చేనేత కార్మికులకు సంవత్సరానికి 18 వేలు, అనుబంధ కార్మికులకు 6 వేలు వచ్చేలా నేతన్న భరోసా పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఒఐఐ÷ ని ప్రారంభించి, 120 మంది విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వడం జరిగిందన్నారు.

# బీసీ రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడుతాం

## కిషన్ రెడ్డి లాంటి వారి కుట్రలు సాగనివ్వం

## మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్

**న్యూఢిల్లీ,ఆగస్ట్7(తెలుగు వెలుగు):** బీసీ రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడతామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. గాంధేయ పద్ధతిలో పోరాడి అనుకున్నది సాధిస్తామన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి లాంటి వారి కుట్రలను సాగనివ్వమన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపా చావుతప్పి కన్నులొట్టబోయిన చందంగా.. గెలిచిందని ఎద్దేవా చేశారు. ఉత్తరాదిలో చాలా రాష్ట్రాల్లోబీసీలు ఆ పార్టీని తిరస్కరించారని చెప్పారు. రిజర్వేషన్లు పెంచకుంటే వచ్చే ఎన్నికల్లో భాజపా ఓటమి ఖాయమని పేర్కొన్నారు. శాసనసభలో బీసీ బిల్లుపై తీర్మానం సందర్భంలో కిషన్‌రెడ్డి దానికి వ్యతిరేకంగా అభిప్రాయం చెప్పిఉంటే ఆరోజే చర్చ జరిగేది. కానీ ఆ బిల్లు చట్టం రూపంలో మారి గవర్నర్ ఆమోదంతో దిల్లీకి వచ్చిన తర్వాత మీరు ముస్లింల పేరుతో ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవడం సరికాదన్నారు. వారికి రిజర్వేషన్లు ఇప్పుడే కొత్తగా ఇవ్వడం లేదన్నారు. మిమ్మల్ని బహిరంగ చర్చకు కూడా ఆహ్వానించ దల్చుకున్నా. మా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. కామారెడ్డి డిక్లరేషన్ నుంచి జంతర్ మంతర్ ధర్నా వరకు మేం బాధ్యతగా ఉన్నాం అని పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఉత్తరాదిలో చాలా రాష్ట్రాల్లో బిసిలు బిజెపిని తిరస్కరించారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లాంటి వారి కుట్రలను సాగనివ్వమని అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో బిజెపి చావుతప్పి కన్నులొట్ట అన్నట్లు-గా గెలిచిందని విమర్శించారు. బిసి రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడుతామని సవాల్ విసిరారు. బిసి రిజర్వేషన్లు పెంచపోతే వచ్చే ఎన్నికల్లో బిజెపి ఓటమి ఖాయమని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. బీసీ కోటాను అడ్డుకునే కిషన్ రెడ్డికి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి బీసీలపై మాట్లాడేమాటలు కరెక్ట్ కాదన్నారు. బీసీ కోటా ఇవ్వడం కుదరదని కిషన్ రెడ్డి లేఖ ఇవ్వాలన్నారు. బీసీ కోటాకు బీజేపీ నేతలు అడ్డుపడుతున్నారని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉందన్నారు. సమగ్ర కులగణ సర్వేను పకడ్బందీగా నిర్వహించామని చెప్పారు. అశాస్త్రీయమైన సర్వే చేసి, బీసీల సంఖ్యను తగ్గించారని కిషన్ రెడ్డి అన్నారు. ఆ తర్వాత దీనికి 10 శాతం ముస్లింలను చేర్చి.. బీసీలను మోసం చేస్తున్నారని అన్నారు . తెలంగాణ ప్రభుత్వం ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం వల్ల బీసీలకు కేవలం 32 శాతం మాత్రమే రిజర్వేషన్లు



అందుతాయని కిషన్ రెడ్డి ఆరోపించారు. ఇది బీసీలను మోసం చేయడమేనని చెప్పారు. ముస్లింలను బీసీల్లో చేర్చడాన్ని బీజేపీ అంగీకరించదన్నారు. ముస్లింలకు రిజర్వేషన్లు తొలగిస్తే, బీసీ రిజర్వేషన్ల బాధ్యతను తాను తీసుకుంటానని అన్నారు కిషన్ రెడ్డి. బీసీ రిజర్వేషన్లపై హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీనే వాటిని అమలు చేయాలని కిషన్‌రెడ్డి అన్నారు. అది కాకుండా బట్టకాల్చి బీజేపీపై వేస్తామంటే ఊరుకోబోమని మండిపడ్డారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ పెట్టుకున్న సభ.. గాంధీ కుటుంబాన్ని పొగడటానికే సరిపోయిందని ఎద్దేవా చేశారు. సీ రిజర్వేషన్లు ఇస్తామని తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ హామీ ఇచ్చింది..దాన్ని పూర్తిచేసుకోవాల్సిన బాధ్యత ఆ పార్టీదే. అందుకోసం న్యాయపరమైన, చట్టపరమైన అంశాలపై దృష్టిసారించి, చిత్తశుద్ధితో పనిచేయాలి తప్ప.. బట్టకాల్చి బీజేపీ మీద వేస్తానంటే చూస్తూ ఊరుకునేది లేదని ఆయన అన్నారు.

# జాతీయ చేనేత దినోత్సవం



**సదాశివపేట ఆగస్టు 7 తెలుగు వెలుగు ప్రతినిధి:** చేనేత సహకార సంఘ భవనం నందు అధ్యక్షులు చింత ఆనంద్ కుమార్ మరియు వారి కార్యవర్గము ఆధ్వర్యంలో చేనేత దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమంనకు సదాశివపేట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ ముఖ్యఅతిథిగా విచ్చేసి చేనేత కార్మికుల గురించి మాట్లాడుతూ వారికి పింఛన్లు అరులైన వారికి మంజూరు చేయిస్తానని తెలిపారు. సంఘము ఉపాధ్యక్షులు గడిల గణేశం మేనేజర్ చిలువరి వెంకటేశం సభ్యులు గోనశంకర్ చిలువరి రచన మునిపల్లి రమేష్ పోలా ప్రభు అడ్డగట్ల మనోహర్ శ్రీ మార్కండేయ మందిరం చైర్మన్ చిలువరి రవికుమార్ జగదీష్ గుజ్జరీ ఆంజనేయులు పద్మ మాణిక్యం మధునాల నర్సింలు, భీమనపల్లి నర్సింలు కొంగరి ప్రభు అమృతం స్వామి గడీల ప్రభాకర్ రుమాల్ల కృష్ణ ఏ శంకర్ గుజ్జారి నర్సింలు గంజి అంబదాసు చీకటి అంబయ్య కర్ణాటక అమృతం గంగారం చంద్రమౌళి రామచందర్ చేనేత కార్మికులు పాల్గొన్నారు. అనంతరం చేనేత కార్మికులకు సన్మానం చేయడం జరిగింది.

# పచ్చని షాద్ నగరే లక్ష్యంగా వన మహెూత్సవం

**మొక్కలు నాటిన సిడిఎంప డైరెక్టర్ జ్యోత్స్న**

**కార్యక్రమానికి హాజరైన పదో వార్డు మాజీ కౌన్సిలర్ శ్రావణి**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పచ్చద నాన్ని పెంచి ఆకుపచ్చని తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా వన మహెూత్సవం కార్యక్రమాన్ని చేపట్టిందని మొక్కలు నాటిన సిడిఎంప డైరెక్టర్ జ్యోత్స్న అన్నారు. గురువారం షాద్ నగర్ పట్టణంలోని పదవ వార్డు ప్యారడైజ్ కాలనీలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ శ్రావణి, మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి తదితర అధికారులు నిర్వహించిన వన మహెూత్సవ కార్యక్రమానికి హాజరై మొక్కలు నాటి మాట్లాడారు. వన మహెూత్సవం కార్య క్రమం కింద పెద్ద ఎత్తున ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. సరైన సమయం లో వర్షాలు పడాలన్న వాతావరణం సమతుల్యం ఉండాలన్న మొక్కలు కాపాడాలన్నారు ప్రభుత్వం ఇంటింటికీ మొక్కల పెంపకం కార్యక్రమం చేపడుతుందని మొక్కలు నాటడంతో పాటు కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరి పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మధురాపురం మల్కయ్యగారి కళావతిని ఆస్పత్రిలో పరామర్శించిన జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



గత నెల రోజుల నుంచి నిమ్స్ ఆసుపత్రిలోనీ అత్యవసర చికిత్స విభాగంలో (ఐసీయూ) లో చికిత్స పొందుతున్న మధురపురం గ్రామానికి చెందిన మల్కయ్య గారి కళావతినీ జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి పరామర్శించారు. టీఎన్జీవో నాయకుడు, ఆర్ఐ వెంకట్ రెడ్డి, షాద్ నగర్ రియల్టర్ గోవర్ధన్ రెడ్డి అమ్మ మల్కయ్యగారి కళావతి. ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతు కోలుకుంటున్నది. మిత్రుల ద్వారా తెలుసుకున్న మాజీ మంత్రి జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి డాక్టర్లతో కళావతి ఆరోగ్యానికి సంబంధించి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యాన్ని అందించాలని డాక్టర్లకు సూచించారు

# సంపర్క్ అభియాన్ కార్యక్రమం








సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పటాన్‌చెరు నియోజకవర్గంలోని గుమ్మడల మండలంలో రోడ్డు సమస్యపై ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసే ఉద్దేశ్యంతో సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి గారు. కనుకంట గ్రామం నుండి గుమ్మదల టౌన్ వరకు బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్ర నిర్వహించబడింది. 8 గ్రామాల రహదారుల పరిస్థితి మరింత దయనీయంగా మారిన నేపథ్యంలో ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నంగా ఈ పాదయాత్ర జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖరరెడ్డి. శంషాబాద్ రాజు. మండల అధ్యక్షులు కావాలి ఇలేష్. మాజీ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి. మరియు నాయకులు, యువత పెద్దఎత్తున పాల్గొన్నారు. రోడ్డు సమస్య తక్షణమే పరిష్కరించాలన్న డిమాండ్‌తో నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరినిచర్.

# రెండు, మూడు రోజులలో నాలా పెండింగ్ పనులను పూర్తి చేయాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు





**సనత్ నగర్ (తెలుగు వెలుగు ప్రతినిధి నరేష్) ఆగస్టు 7:** రెండు, మూడు రోజులలో నాలా పెండింగ్ పనులను పూర్తి చేయాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. అమీర్ పేట డివిజన్ లోని గాయత్రి నగర్ లో చేపట్టిన నాలా నిర్మాణ పనులు పూర్తికాకపోవడం వలన ఇబ్బందులు పడుతున్నామని, మిగిలిన పనులు త్వరగా పూర్తి చేయించాలని కాలనీ వాసులు ఇటీవల మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను కలిసి విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అదేరోజు అధికారులతో మాట్లాడి పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అందులో భాగంగా గురువారం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించి నాలాను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు విషయాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. నాలా పనులకు అడ్డంకిగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ షిఫ్టింగ్ పనులను అధికారులు ప్రారంభించగా, నాలా పై ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వర్షాకాలంలో గాయత్రి నగర్ లో వర్షపునీరు రోడ్లపై నిలిచి ప్రజలు పడుతున్న కష్టాలను చూసి శాశ్వత పరిష్కారం చూపాలని నాలా నిర్మాణం పనులు చేపట్టినట్లు వివరించారు. ఈ పనుల పూర్తితో గాయత్రి నగర్ వాసుల ఎన్నో సంవత్సరాల సమస్య పరిష్కారం అయినట్లేనని చెప్పారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, ఈ ఈ వెంకటేశ్వర్లు, వాటర్ వర్క్స్ జీఎం ప్రభాకర్, టౌన్ ప్లానింగ్, సయ్యద్, ఎలెక్ట్రికల్ ఏడి కిషోర్, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, నామన సంతోష్ కుమార్, కూతురు నర్సింహ, గోపిలాల్ చౌహన్, కట్టా బలరాం, టిల్లు బాయ్, కాలనీ వాసులు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదానికి అంతం పలికే దిశగా బిజెపి అడుగులు: ఎమ్మెల్యే నల్లమిల్లి

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో(అనపర్తి):** స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని బిజెపి ఆధ్వర్యంలో ఆగస్టు 10 నుండి 13 వరకు ప్రతి మండలంలోని ప్రతి గ్రామంలో జాతీయ జెండాతో పెద్ద ఎత్తున తిరంగా ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ అనపర్తి నియోజకవర్గం లో ఏ విధంగా కార్యక్రమం చేయాలని చర్చించడం జరిగిందని ముఖ్యంగా నియోజకవర్గ కన్వీనర్ రాజు, ఆకుల శ్రీధర్ తో చర్చించిన తర్వాత ఈ నెల 10న అనపర్తి మండలంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించడం ద్వారా జాతీయ జెండాను ఆవిష్కరిస్తూ రామవరం నుండి అనపర్తి వరకు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. అదే విధంగా ఆగస్టు 10 న అనపర్తి, 11 బిక్కవోలు, 12 రంగంపేట, 13 పెదపూడి లో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఆపరేషన్ సింధూర తర్వాత ప్రజల్లో దేశం పట్ల అభిమానం దేశభక్తి మరింత పెరిగిందని బిజెపి అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే దేశ సమగ్రత, సార్వభౌమాధికారం కాపాడే దిశగా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉగ్రవాదుల పట్ల అనుసరించిన ఉదాసీనత వైఖరి వలనే దేశం తీవ్రంగా నష్టపోయిందని దీనిని బిజెపి నాయకత్వం కాపాడుతుందని ఇది దేశ ప్రజలందరికీ సాటి చెప్పాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర ద్వారా పాకిస్తాన్లో ఉగ్రవాదులను సంహరించడం, ఉగ్రవాదానికి అంతం పలికే దిశగా బిజెపి ముందుందని ఎమ్మెల్యే తెలిపారు. దేశ గౌరవాన్ని తెలియచెప్పే కార్యక్రమం కాబట్టి ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే నల్లమిల్లి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు ఆకుల శ్రీధర్, బిజెపి కన్వీనర్ శివ రామకృష్ణంరాజు, మండలాల బిజెపి అధ్యక్షులు పాల్గొన్నారు.



# జెడ్పిహెచ్ఎస్ తడపాకల్ పాఠశాలలో రాఖీ పండుగ వేడుకలు





**తెలుగు వెలుగు ప్రతినిధి (ఏర్గట్ల మండలం):** నిజామాబాద్ జిల్లాతడపాకల్ గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో రాఖీ పౌర్ణమి సందర్భంగా రాఖీ పండుగను పాఠశాల ప్రాంగణంలో హర్షాతిరేకాలతో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సుధాకర్ సార్ ఆద్వర్యం జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు విద్యార్థులకు రాఖీలు కట్టడంతో పాఠశాలలో సోదర, సోదరీ భావనను ప్రతిబింబించే ప్రాముఖ్యతను మన పురాణాల నుండి మనకు వచ్చిన రాఖీ సంప్రదాయాన్ని ఉపాధ్యాయురాలు స్వప్న తెలియజేస్తూ విద్యార్థులను ఉత్సాహపరిచారు. అలాగే రాఖీ పండుగ ద్వారా భారతీయ సాంప్రదాయాల్లోని సోదరభావాన్ని మరియు మహిళల రక్షణకు ఇచ్చే ప్రాముఖ్యతను విద్యార్థులకు బయో సైన్స్ ఉపాధ్యాయులు నవీన్ వివరించారు. ఉపాధ్యాయులు గంగా ధర్, రాములు, రవి, చక్రపాణి ,దేవానంద్ గౌడ్, ఆనంద్ ,భూపతి ,విజయ, కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు

# జగద్గురువుల అనుష్టానంలో గరికపాటి ప్రవచనం



**సదాశివపేట ఆగస్టు 7 తెలుగు వెలుగు ప్రతినిధి:** పట్టణంలోని వీరశైవ సమాజం చౌకీమఠం, శ్రీ జగద్గురు పంచాయతీ ఆగస్టు 4 నుండి 8వతేదీవరకు నిర్వహించబడుతున్న కాశీ జగద్గురువుల శ్రావణమాస ధర్మ ప్రచార, అనుష్టాన, ప్రవచన కార్యక్రమంలో భాగంగా మూడవరోజు డాక్టర్. గరికపాటి బసవనరసింహారావు ప్రవచనం గావించారు. గరికపాటి నరసింహారావు శ్రావణమాసంలో జగద్గురువుల సామూహిక ఇష్ట లింగార్చన ప్రవచన కార్యక్రమంలో శివనామ మహత్యము గురించి ధార్మిక ప్రవచనాన్ని అందజేశారు. ప్రవచన అనంతరము జగద్గురువులు గరికపాటి నరసింహారావు దంపతులకు మంగళఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చీల మల్లన్న మాట్లాడుతూ సమాజంలోని భక్తుల్లో భక్తి భావనను పెంపొందింప చేసేందుకు సంవత్సరంలో ఒకసారైనా ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ ధార్మిక ప్రవచన ఖాతాలచే ప్రవచనాలు ఇప్పించడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. జగద్గురువుల మంగళ ఆశీస్సులు అనంతరం సమాజ సభ్యులు గరికపాటి నరసింహారావు దంపతులకు పూలమాల శాలువా వస్త్రాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో శివాచార్యులు గురు సిద్ధ మణికంఠ శివాచార్య, జ్ఞాన సిద్ధ ఓంకార్ శివాచార్య ,అర్చకులు,మరియు సమాజం ప్రధాన కార్యదర్శి పిల్లోడి విశ్వనాథం, గౌరవ అధ్యక్షులు బోడగామ శ్రీశైలం ఉపాధ్యక్షులు కోవిరి విజయకుమార్ ,గంతల బసవరాజ్, సి. హెచ్ రాములు మరియు రేణుక ఆచార్య మహిళా మండలి సభ్యులు సమస్త భక్తజనులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌పై దాడి అమానుషం:బిసిసెల్ అధ్యక్షులు కొండేటి భీమేష్




**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** వైయస్సార్సీపి రాష్ట్ర బీసీ విభాగం అధ్యక్షులు, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై టిడిపి గుండాల దాడి అమానుషమని అనపర్తి బీసీ సెల్ అధ్యక్షులు కొండేటి భీమేశ్వర స్వామి విమర్శించారు. గురువారం ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై దాడిని ఖండిస్తూ అనపర్తి వైసీపీ కార్యాలయంలో పూలే చిత్రపటం వద్ద తమ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రాజమహేంద్రవరం పూలే విగ్రహం వద్ద జిల్లా స్థాయి బీసీ నాయకులు ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండేటి భీమేశ్వర స్వామి(భీమేష్) మాట్లాడుతూ కూటమి నేతలు, సీఎం చంద్రబాబు మేలు చేసి ఉంటే ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. ఇది ముమ్మాటికి బీసీలపై రాజకీయ దాడి అని భీమేష్ ఆరోపించారు. టిడిపి నాయకులు నీచ సంస్కృతికి స్వస్తి పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ స్టేట్ కమిటీ సభ్యులు కొల్లాటి ఇజ్రాయిల్, పార్టీ పెదపూడి మండల కన్వీనర్ గుత్తుల వెంకటరమణ,జిల్లా బీసీ నాయకులు,గంగ్రేడు సర్పంచ్ వాసంశెట్టి మాధవ్, ఎంపీటీసీ డోకుబుర్ర మీనాక్షి కృష్ణ, సమ్మంగి దుర్గాప్రసాద్,బండారు శ్రీనివాసరావు, మార్ని వెంకట్రావు, వాసంశెట్టి కోటేశ్వరరావు, అంసూరి మల్లేశ్వరరావు, బొక్క సాంబమూర్తి, చిత్తూరు సత్తిబాబు, తిరగాటి సాయి, మెంతుల రాజు,ఇంకా పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మళ్లీ పొంగుతున్న అయ్యవారిపల్లి వాగు

**వాహనదారులు ప్రజలు రైతులు అయోవారిపల్లి వాగును దాటోద్దు**

**ప్రమాద భరితంగా ప్రవహిస్తున్న వాగు**



ఎగువన కురిసిన వర్షాల కారణంగా మరోసారి అయ్యవారిపల్లి వాగు పొంగిపొర్లుతుంది. ఇటీవల వారం కిందట వాగు పొంగడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. మళ్లీ ఈ వాగు ఎగువ కురిసిన వర్షాలకు పొంగడంతో అయ్యవారిపల్లి తదితర గ్రామాలకు వెళ్లేవారు వేరే గ్రామాల మీదుగా వెళ్లాలని కోరుతున్నారు. గతంలో అక్కడ పోసిన మట్టి కొట్టుకపోవడంతో వెళ్లడానికి వీలు లేకుండా ఉందని ద్విచక్ర వాహనాలు ఆటోలు కార్లు మరే వాహనాలైన వేరే గ్రామాల నుండి తమ గమ్యానికి చేరుకోవాలని ఇక్కడి నుండి వస్తే వాగు అడ్డంకిగా ఉందని, ఇప్పుడు కురుస్తున్న వర్షాలకు వాగు పెరుగుతోందని, ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయని గ్రామానికి చెందిన తిక్కన్న పేర్కొన్నారు.

శుక్రవారం, 08 ఆగస్టు 2025

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక తెలుగు-వెలుగు ప్రతిక్షణం ప్రజల పక్షం



# మాజీ మంత్రి కేటీఆర్‌కు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆహ్వానం

● వివాహానికి హాజరవుతానని మాట ఇచ్చిన కేటీఆర్



షాద్ నగర్ బిజెపి సీనియర్ లీడర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి సోదరుడి కూతురి వివాహానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావును ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ నెలలో జరగనున్న వివాహానికి కేటీఆర్ తో పాటు పలువురు ప్రముఖులను రాజకీయాల్లో ప్రతి విధంగా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి కలుసుకుంటున్నారు. పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డికి ఆయా పార్టీలను మంచి సత్సంబంధాలు అగ్ర నేతలతో ఉండడంతో ఆయన తన సోదరుడి కుమార్తె వివాహానికి వారందరిని ప్రత్యేకంగా ఆహ్వానించే పనిలోపడ్డారు. గురువారం హైదరాబాద్ లో కేటీఆర్ ను ప్రత్యేకంగా తెలుసుకొని వివాహానికి సంబంధించిన పెళ్లి పత్రికను అందజేశారు. ఈ వివాహ వేడుకకు తప్పకుండా హాజరవుతానని కేటీఆర్ పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డికి తెలియజేశారు. అదేవిధంగా ఇటీవలే మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కూడా కార్డును స్వయంగా అందజేశారు.

# వెలిజర్ల గ్రామంలో 50లక్షలతో సిసి రోడ్డు పనులు ప్రారంభం

● సీసి పనులు ప్రారంభించిన వెలిజర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నేతలు



ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని వెలి జర్ల గ్రామంలో హెచ్ఎండిఏ నిధుల నుంచి వచ్చిన 50 లక్షల రూపాయలతో వెలి జర్ల గ్రామంలో వివిధ వార్డులలో ఏర్పాటు చేస్తున్న సిసి రోడ్డు పనులను స్థానిక వెలిజర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నేతలు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు వాద్యాల నర్సింహ్మా రెడ్డి,కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు వాద్యాల శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ ఈరమోని రాజు,మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జాంగారి జంగయ్య, అనిమి గణేష్ గౌడ్, యువ నాయకుడు జాంగారి రవి, నేతలు తుప్పారీ శేఖర్, మట్ట వెంకటేష్ గౌడ్, కావాలి (కేవిఎం) నర్సింహులు, జనుముల యాదయ్య, దామర్లపల్లి యాదయ్య, కావాలి బాల నర్సింహ,దిర్శనం వెంకటేష్, కొత్త రాఘవేందర్ గుప్త , ఎస్టీ సెల్ నేతలు హరి చందర్ నాయక్, పత్లా వత్ రవి నాయక్, శంకర్ నాయక్, సూరి బాబు నాయక్,యువ నాయకులు అనిమి అఖిల్ గౌడ్,వట్టేల మహేష్ యాదవ్,అన్వర్, దొడ్డి రాందాస్, దొడల అంజయ్య, యాదయ్య, మంగలి ప్రవీణ్, పత్లవత్ రవి, దొడల వినోద్, నవీన్ ,దిర్షణం సాయి, జాంగారి బాలరాజు, బొట్టు నర్సింహులు, గండేటి వెంకటయ్య గౌడ్, ఈరమోని శివ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగహన



**తెలుగు వెలుగు ప్రతినిధి(ఏర్గట్ల మండలం):** ఏర్గట్ల, మండలం దోంచంద గ్రామంలో వ్యవసాయ మరియు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో అధికారులు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ముక్యంగా ఆయిల్ పామ్ సాగు లాభాలు, రైతులకి ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ వివరాలు చెప్పడం వివరించారు. అలాగే పసుపులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు అధిక ఎరువులు వాడడం వల్ల జరిగే నష్టాలు, పాటించవలసిన మెళుకువలు సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వైష్ణవ్, ఉద్యాన అధికారి రుద్రవినాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగారెడ్డి, సొసైటీ చైర్మన్ పెద్దకాపు శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ విస్తరుణాధికారి సాయి సచిన్, ప్రియునిక్ కంపెనీ ప్రతినిధి ప్రేమ్ సింగ్, గ్రామా రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్ట సగర సంగం ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమం...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** జగద్గిరిగుట్ట సగర సంఘం ఆధ్వర్యంలో ఆర్ఎస్ఎస్ వారి సహకారంతో సగర మహిళా సంఘం సగర యువజన సంఘం వారి సహాయ సహకారాలతో రక్షాబంధన్ కార్యక్రమం మంత్ర ఉచ్చరణతో నీకు నేను రక్ష నాకు నీవు రక్ష నీవు నేను దేశానికి సమాజానికి రక్ష అనే మంత్రంతో రక్షాబంధనం కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ ఆర్ఎస్ఎస్ వక్త కల్వ అంజన్ కుమార్ హాజరై హిందూ పండుగల హిందూతత్వం గురించి రక్షబంధనం పండుగ గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి సగర సంగం అధ్యక్షులు రామకృష్ణ సాగర్ కార్యదర్శి సుదర్శన్ సాగర్ స్టీరింగ్ కమిటీ చైర్మన్ కి పీ రాంసాగర్ స్టీరింగ్ కమిటీ సభ్యులు సలహాదారులు పాలకవర్గ సభ్యులు మరియుసగర మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శి కోశాధికారి మహిళా సంఘం పాలకవర్గము, యువజన సంఘం పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్ కై ఢిల్లీ గడ్డపై తెలంగాణ కాంగ్రెస్ సైన్యం

**బీసీ కోటా కోసం కాంగ్రెస్ పోరుబాట ఢిల్లీలో సామూహిక నిరసనలో**

**మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి గారు**

**మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఓబైదుల్ల కొత్వాల్ గారు**



ఢిల్లీ.. ఈరోజు ఢిల్లీలో 42 శాతం బీసీ రిజర్వేషన్లకై రెండవరోజు సామూహిక నిరసనలో భాగంగా ఢిల్లీ గడ్డపై తెలంగాణ భవన్ నుంచి షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి గారు, తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబైదుల్ల కొత్వాల్ గారు రెండవ రోజు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.. మాజీ ఎమ్మెల్యే ప్రతాప రెడ్డి గారు మాట్లాడుతూ.. బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించకుండా దేశ అభివృద్ధి సాధ్యం కాదు అని అన్నారు, కాంగ్రెస్ పార్టీ బీసీల హక్కుల కోసం రాజీపడదని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు ఈ పోరాటం అని తెలిపారు, తెలంగాణ రాష్ట్రం బీసీలకు న్యాయమైన 42 శాతం కోటా కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కనబరుస్తుందని అన్నారు, తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు, బీసీల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని, బీసీల హక్కులు రావాల్సిందే అని పేర్కొన్నారు, బీసీ రిజర్వేషన్ల పెంపునకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు చేస్తున్న ప్రయత్నాలకు దేశవ్యాప్తంగా చాలా ప్రభుత్వాలు పెద్దఎత్తున మద్దతు తెలుపుతున్నారని ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం బిజెపి మెడలు వంచైనా సరే తెలంగాణ రాష్ట్ర బీసీలకు 42 శాతం సాధిస్తామని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ ఓబేదుల్లా కొత్వాల్ గారు నాగర్ కర్నూల్ మాజీ జెడ్పిటిసి కొండా మణిమా నాగేష్ మరియు షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# నూలి పురుగు నివారణ కై చర్యలు తీసుకోవాలి



**తెలుగు వెలుగు ప్రతినిధి(ఏర్గట్ల, మండలం):** జాతీయ నూలి పురుగు దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రం ఏర్గట్ల లోని రైతు వేదిక భవనంలో మండలంలోని అన్ని పాఠశాలలో ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లకు మండల వైద్యాధికారిని రక్షిత రెడ్డి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నూలి పురుగు వలన పిల్లల బరువు తగ్గడం, ఆజీర్తి లోపం, కడుపులో మంట, పోషకాహారాలు లోపం దీని యొక్క లక్షణం అని ఆగస్టు 11న నిర్వహించే ఈ కార్యక్రమంలో పిల్లలకు ఆల్బెండా జోల్ మాత్రలు ఇచ్చి నూలి పురుగు నివారణ చేయొచ్చని దీనితో పిల్లలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దవచ్చని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఆర్మూర్ డి ఎల్ పి ఓ శివకృష్ణ, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎం పి ఓ శివ చరణ్,మండల విద్యాధికారి ఆనందరావు,ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు,అంగన్వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు, తదితరులు,పాల్గొన్నారు.

# శేర్లింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో సమీక్షా సమావేశం..



**తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి:** నందినగర్ లోని కేటీఆర్ నివాసం వద్ద శేర్లింగంపల్లి నియోజకవర్గం బి ఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్,కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాటి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేలకోట్ల రూపాయల నిధులతో శేర్లింగంపల్లి నియోజకవర్గంను అభివృద్ధి చేశామని ఇదే విషయాన్ని నేటికీ ప్రజలు గుర్తుపెట్టుకున్నారని ప్రజల్లో ఉంటూ చేసిన అభివృద్ధిని వివరిస్తూ వారికి ఏదైనా సమస్య ఉన్నా కూడా పరిష్కరించే దిశగా నాయకులు కార్యకర్తలు ముందుకు వెళ్లాలని పార్టీ ఎప్పుడూ కార్యకర్తలకు అండగానే ఉంటుందని అన్నారు. ఆనాడు కేసీఆర్ చేసిన అభివృద్ధి తప్ప నేడు ఒక్క మంచి పని కూడా జరగలేదని కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ మంచినీటితో ప్రజలు మౌలిక సదుపాయాలు అందక ఇబ్బంది పడుతున్న విషయాన్ని గుర్తు చేశారు. తిరిగి మళ్లీ బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని మళ్లీ పూర్వ వైభవం తీసుకొద్దామని తొందర్లోనే నియోజకవర్గం కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయమని మేము కూడా వస్తామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో కార్పొరేటర్లు మాధవరం రోజాదేవి రంగారావు,వీణవరం సింధు ఆదర్శరెడ్డి,మాజీ కార్పొరేటర్లు సాయిబాబా,రంగారావు,బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు రవి యాదవ్,హరీష్ రావు,బద్రయ్య ,మల్లా రెడ్డి సతీష్ రావు శ్రీనివాస్ గౌడ్ బాబూమియా శ్రీకాంత్ ముదిరాజ్ పురుషోత్తం యాదవ్ రోజా రామకృష్ణ కిరణ్ యాదవ్ శ్రీనివాస్ శ్రీకాంత్ వెంకటేష్ యాదవ్ సుబ్బరాజు సంజీవ రెడ్డి అల్లావుద్దీన్ పటేల్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఏర్గట్ల మండలంలో తనిఖీలు నిర్వహించిన డిఎల్పిఓ శివకృష్ణ



**తెలుగు వెలుగు ప్రతినిధి(ఏర్గట్ల మండలం)**ఏర్గట్ల, మండలంలోని బట్ట పూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను, గ్రామపంచాయతీని, పలు అభివృద్ధి పనులను ఆర్మూర్ డి ఎల్ పి ఓ, ఏర్గట్ల మండల ప్రత్యేక అధికారి శివకృష్ణ తనిఖిలు నిర్వహించారు. దీనితోపాటు మండల కేంద్రంలోని మండల ప్రభుత్వ దవాఖానను, కేజీబీవీ పాఠశాలను ఆయన తనకు నిర్వహించి రికార్డులను పరిశీలించారు. ఎంపి ఓ శివ చరణ్, మండల వైద్యాధికారిని రక్షిత రెడ్డి, కేజీబీవీ ఎస్ఓ సుంకరి సంధ్య, బట్ట పూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి ఆకుల రవి తదితరులు, అయిన వెంట ఉన్నారు.

# మానవత్వం చాటుకున్న చిన్న నాటి స్నేహితులు



**(ఏర్గట్ల మండలం) తెలుగు వెలుగు ప్రతినిధి:** ఏర్గట్ల, మండలం బాలమిత్రుడు బాల్యమిత్రుడు మరణించడంతో తోటి స్నేహితులు మిత్రుడు కుటుంబానికి ఎంతో కొంత సపోర్ట్ చేయాలని ఉద్దేశంతో స్నేహం స్నేహితులంతా కలిసి బుధవారం ఆర్థిక సహాయం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మండల కేంద్రం ఏర్గట్లకు చెందిన బాల్య మిత్రుడు చిమ్మెన పండరి గత పదిహేను రోజుల క్రితం అనారోగ్య కారణాల వలన కుభీర్ గ్రామంలో అకాల మరణం చెందడంతో ఈ విషయం తెలుసుకున్న తాము చిన్ననాటి మిత్రుడికి సహాయం చేయాలని, పండరి కుటుంబాన్ని ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతో 2002-03 పదవ తరగతి బ్యాచ్ స్నేహితులంత కలిసి తలా కొన్ని డబ్బులు జమ చేసి,ప్రస్తుతం కుభీర్ గ్రామంలో ఉంటున్న మిత్రుని ఇంటికి వెళ్లి అయన కుటుంబాన్ని ఓదార్చి,మనో ధైర్యాన్ని ఇచ్చి రూ.51,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసినట్లు వారు తెలిపారు.

# పల్లెపహాడు గ్రామంలో గ్రామ దేవతల పండగల నిర్వహణకు నిర్ణయం

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు 07:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెపహాడ్ గ్రామంలో ప్రజలు అందరు గుమిగూడి ఏకగ్రీవంగా తీర్మానిం చుకునీ గ్రామంలో నిర్వహించు గ్రామ దేవతల పడుగలను ప్రకటించారు. తేదీ:10/08/2025 ఆదివారం రోజున చెట్లకిం దికి(వనభోజనం) మరియు తేదీ: 17/08/2025 ఆదివారం రోజున పోచమ్మ, మారమ్మ అమ్మవార్లకు బోనాలు నిర్వహిం చాలని తీర్మానించారని గ్రామ ప్రజలు,గ్రామా ఆడ పడుచులు, యువజన నాయకులు, అన్ని పార్టీల అఖిలపక్ష నాయకులు పాల్గొని అమ్మవార్ల దీవెనలు అనుగ్రహం పొందగలరని కోరుతు న్నామని పల్లెపహాడు గ్రామ తాజామాజీ సర్పంచ్ సుబ్బురు వెంకటేష్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలియజేసారు.

# కుక్కల దాడిలో వంద గొర్రెల మృతి

**యాదాద్రి భువనగిరి ఆగస్టు 07:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో గురువారం రోజు ఎగ్గిడి సంపత్ గొర్లను కుక్కలు దాడి చేసి 100 గొర్లను చంపినవి. గొర్లను చంపినందున ఆ బాధిత కుటుంబానికి స్వయంగా ఢిల్లీలో ఉన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎంఎల్ఏ బీర్ల అయిలయ్యకి ఆలేరు పట్టణ కాంగ్రెస్ నాయకులు చరవాణి ద్వారా సమాచారం అందించగా ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేకంగా బాధిత కుటుంబానికి చరవా ణి ద్వారా మాట్లాడి ప్రభుత్వం తరుపున ఎమ్మెల్యే తరుపున హార్దిక సహాయం అందజేస్తామని ఆ కుటుంబానికి హామి ఇచ్చిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.చరవాణి ద్వారా గొర్రెల భాదిత కుటుంబానికి నేను ఉన్నాను ధైర్యాన్ని అందించిన ప్రజా సేవకు డు ప్రజాల మనిషికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసిన బాధి త కుటుంబీకులు మరియు ఆలేరు పట్టణ ప్రజలు, నాయకులు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన తేదేపా నాయకుడు పి.సోమనాథ్ గౌడ్



**బొమ్మనహాల్ ఆగష్టు 07:-**మండల పరిధిలోని, గోవిందవాడ గ్రామం,జంగమ.కె.బసవరాజు స్వామి,గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ, బుధవారం మృతిచెందాడు, విషయం తెలుసుకున్న,స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, సోమనాథ్ గౌడ్,అక్కడికి చేరుకొని, జంగమ. కె.బసవరాజు స్వామి,వారి మృతిదేహానికి, పూలమాల వేసి నివాళులు అర్పిస్తూ,అంత్యక్రియలు కోసం 6000 రూ, అందజేశారు, కుటుంబ సభ్యులతో, కలిసి ధైర్యం చెపుతూ భరోసా ఇచ్చారు, పి.రుద్రముని,ముద్దన్న వన్నూరుస్వామి, ఎం.మహాదేవ, యస్.జీ.వన్నూరుస్వామి, మరియు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు,కలసి నివాళి అర్పించారు,


## జోరుగా వైకాపా జడ్పీటీసీ ఉపఎన్నిక ప్రచారం

**- ప్రచారంలో పలువురు నాయకులు**



**పులివెందుల రూరల్ ఆగష్టు 07:-** పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నికలో వైకాపా ప్రచార జోరు ఊపందుకుంది. గురువారం మండల పరిధిలోని నల్లపురెడ్డి పల్లె గ్రామంలో ఉదయం ప్రచారం నిర్వహించగా సాయంత్రం మల్లికార్జునపురం (గుండువారిపల్లి) లో ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి , మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామి రెడ్డి లు వైకాపా అభ్యర్థి తుమ్మలూరు హేమంత్ రెడ్డి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి గెలిపించాల ని ఓటర్లను అభ్యర్థించారు. గత ఐదేండ్ల జగన్ పాలనలో ప్రజలకు జరిగిన మేలు గురించి ప్రజలకు వివరిస్తూ అభివృద్ధికి పాటు పడే వైకాపా అభ్యర్థిని గెలిపించాలని వారు ప్రజలను కోరారు ప్రచారం నిర్వహించడానికి గ్రామానికి విచ్చేసిన ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డిలను గ్రామనాయకులు బలరామి రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ఈ ప్రాంత ప్రజలకు వైఎస్ కుటుంబం ఎంతో చేసిందని అదేవిధంగా ఇక్కడ ప్రజలకు ఏ అవసరం ఉన్నా ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి అవసరాలు తీరుస్తూ వస్తున్న వైయస్ కుటుంబానికి మీ వంతు ఓటు వేసి సహాయం చేయాలన్నారు ఇప్పుడు చూస్తున్నారు కదా శాంతియుతంగా ప్రచారం చేసుకుంటున్నా మనమేంది ఎలా దాడులు చేస్తున్నారు మీరు వస్తే ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ భాస్కర్ రెడ్డి మరియు వందలాదిమంది మండల నాయకులు , కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ కోటీ విరాళం



**తిరుమల ఆగస్టు 07 :-** రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ తో కలిసి దాత సికెపిసి ప్రాపర్టీస్ ఎండి చిరాగ్ పురుషోత్తం ఈ మేరకు విరాళం డిడిని టిటిడి చైర్మన్ బీ.ఆర్ నాయుడుకు అందజేశారు. తిరుమలలోని చైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది.ఎందరో పేద రోగులకు శ్రీ వెంకటేశ్వర ప్రాణదాన ట్రస్ట్ ద్వారా ఉచిత వైద్యాన్ని అందిస్తున్న టిటిడి ఔదార్యాన్ని దాత కొనియాడారు.గుండె, మూత్రపిండాలు, మెదడు మొదలైన ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న అనేకమంది పేదలకు ఉచిత సేవలందిస్తున్న ఇలాంటి గొప్ప ట్రస్ట్ కు మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో రూ. కోటి విరాళం అందజేసినందుకు దాతను టీటీడీ చైర్మన్ అభినందించారు

# చేనేత కార్మికులకు ప్రభుత్వం అన్ని రకాల తోడ్పాటు అందిస్తుంది: అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

- **జాతీయ చేనేత దినోత్సవం ర్యాలీని ప్రారంభించిన అదనపు కలెక్టర్**
- **చేనేత కార్మికులు తమ వృత్తిలో అధునాతన పద్ధతులు అవలంబించాలి**
- **ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేనేత వృత్తి మరింత అభివృద్ధి**
- **చేనేత మహిళలు సంఘాలుగా ఏర్పడి ప్రభుత్వ పథకాలలో లబ్ధి పొందాలి**




**సంగారెడ్డి జిల్లా ఆగస్టు 7 తెలుగు వెలుగు ప్రతినిధి:** చేనేత కళాకారుల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని అదనపు కలెక్టర్ ( స్థానికసంస్థలు ) చంద్రశేఖర్ అన్నారు. గురువారం జాతీయ చేనేత దినోత్సవాన్నిపురస్కరించుకొనిచేనేత జౌలీశాఖఆధ్వర్యంలో సంగారెడ్డి ఐటిఐ కళాశాల నుండి కలెక్టరేట్ వరకు చేనేత కార్మికులుర్యాలీనిర్వహించారుఈ ర్యాలీని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కలెక్టరేట్ సమావేశమందిరంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన చేనేత కార్మికులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చేనేత కార్మికులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తమ వృత్తిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని నైపుణ్యాన్నిమెరుగుపరచుకోవడం ద్వారా చేనేత కల అంతరించిపోకుండా ఉంటుందన్నారు. చదువుకున్న యువకులు చేనేత వృత్తిలోకి వస్తే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పని సులువు అవడంతోపాటు అనేక నూతన రకాల ఉత్పత్తులు తీసుకువచ్చే అవకాశం ఉంటుందన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక రకాల పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 4 చేనేత సహకార సంఘాలలో 74 చేనేత మగ్గాలు జియో ట్యాగింగ్ చేసినట్లు తెలిపారు. జిల్లాలోని నాణ్యమైన లుంగీలు, తువ్వాలలు, చేతి రుమాలు , మెరినో ఉన్ని బ్లాంకెట్ లు, మగ్గాలపై ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నేతన్న అభయహస్తం కార్యక్రమంలో భాగంగా రూ.168 కోట్ల రూపాయలను ప్రభుత్వం విడుదల చేసినట్లు తెలిపారు. ఈ నిధులతో చేనేత సహకార సంఘాల%ఎబ% పావుల వడ్డీ రుణాలు కామన్ వర్క్ షెడ్ ఏర్పాటు , 40% రాయితీపై నూలు, క్యాష్ క్రెడిట్, లాంటి పథకాల ద్వారా చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం నేతన్న పొదుపు పథకం లో చేనేత కార్మికులు ఎనిమిది శాతం డబ్బులు చెల్లిస్తే ప్రభుత్వం ఎనిమిది శాతం డబ్బులు జమ చేస్తుందన్నారు జిల్లాలో అర్హత కలిగిన 31 మంది చేనేత కార్మికులు ఈ పథకానికి అర్హత పొందినట్లు తెలిపారు. నేతన్న భద్రతా పథకం ద్వారా 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల మధ్య వల్ల చేనేత కార్మికులు మరియు మరమగాల కార్మికులు మరణించితే వారి నామినీకి జీవిత బీమా సంస్థ ద్వారా ఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ డబ్బులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ పథకం లో 54 మంది చేనేత కార్మికులు అర్హత పొందినట్లు తెలిపారు.నేతన్న భరోసా పథకం లో జియో ట్యాగింగ్ నెంబర్ కలిగిన చేనేత కార్మికులకు వారి నిలవారి ఉత్పత్తి సామర్థ్యమును బట్టి సంవత్సరానికి 18000 మరియు అనుబంధ కార్మికులకు 6000 కార్మికుల ఖాతాలు జమ చేస్తున్నట్లు తెలిపారు ఈ పథకంలో జిల్లాలో 31 మంది చేనేత కార్మికులు నమోదైనట్లు తెలిపారు. ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమం కోసం చేపట్టిన పథకాలను సద్వినియోగం చేసుకొని చేనేత కార్మికులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సూచించారు.ఈ పథకాలతో పాటు చేనేత సహకార సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళలు డ్వాక్రా స్వయం సహాయక సంఘాల వలె సంఘాలుగా ఏర్పడి ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఉపాధి పొందవచ్చు అని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని తామ వృత్తిలో ఇంకా మెరుగైన పద్ధతులు ఏమేమి చేస్తే చేనేత రంగం అభివృద్ధి చెందుతుందో సమగ్రంగా నివేదిక సమర్పిస్తే జిల్లా కలెక్టర్, జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహాల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆయా కార్యక్రమాలు అమలు చేయడానికి చర్యలు తీసుకోనున్నట్లు అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు చేనేత మరియు జౌళి శాఖఅధికారివెంకట్రావు హెచ్ డబ్ల్యు సి ఎస్ ప్రెసిడెంట్ వర్కల అశోక్, కృష్ణయ్య హెచ్ డబ్ల్యు సి ఎస్ డైరెక్టర్ వరలక్ష్మి, గిపేట నారాయణఖేడ్ చేనేత సహకార సంఘాల సభ్యులు సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# మాపై “నక్సలైట్ల” ముద్ర వేశారు..!

- **మా ఫోన్లను ట్యాపింగ్ చేశారు**
- **షాద్ నగర్ మీడియా సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, గిరిజన నేత రఘునాయక్**
- **ఎన్నికల్లో గెలవకుండా.. మా ప్రత్యర్థులే ఈ పని చేశారు**
- **సిట్ సంస్థ దర్యాప్తులో ఆధారాలు ఇచ్చాం..**
- **గత ఎన్నికల్లో 20 వేలకు పైగా ఎమ్మెల్యే శంకర్ కు మెజార్టీ తగ్గడానికి కారణం కూడా ఇదే**
- **“షాద్ నగర్ డిక్టేటర్లు”గా చలామణి అయ్యేందుకే ఫోన్లు ట్యాపింగ్**
- **మీడియాలో వార్తలు వస్తే కూడా కొందరు ఎగిరెగిరి పడ్డారు..**
- **నీచంగా మా ఫోన్లు విన్నా.. మీ ఎత్తుగడలు పారలేదు**
- **మీరు చేసిన పనికి శిక్ష అనుభవించక తప్పదు**






గత ఎన్నికల సందర్భంగా మా రాజకీయ ప్రత్యర్థులే మా ఫోన్లను ట్యాపింగ్ చేయించారు.. సిగ్గు లేకుండా మాపై నక్సలైట్లు, తీవ్రవాదులు అనే ముద్ర వేసి మా ఫోన్లలో రహస్యాలు వినేందుకు బరితెగించారు. తగుదునమ్మా అని మీడియా ముందు మా గోడు వెళ్ళబోసుకుంటే కొందరు ఎగిసిఎగసి పడ్డారని.. త్వరలోనే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఓ కొలిక్కి రాబోతుందని దీనికి కారణమైన కొందరు శిక్ష అనుభవించక తప్పదని షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కాంగ్రెస్ గిరిజన ఆదివాసి రాష్ట్ర కోఆర్డినేటర్ పి. రఘునాయక్ లు సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం షాద్ నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. చట్ట వ్యతిరేక కార్యకలాపాలతో తమ రాజకీయ ప్రత్యర్థులు గత ఎన్నికల్లో తమ ఫోన్లను ట్యాపింగ్ చేయించారనీ ఇది దుర్మార్గమైన చర్యగా వారు అభివర్ణించారు. రాజ్యాంగం తమకు ఇచ్చిన హక్కును భంగపరిచే అధికారం ఎవరికి లేదన్నారు. భారతదేశ సార్వభౌమత్వానికి ఆపద రాకుండా, శాంతిభద్రతలు విచ్ఛిన్నం కాకుండా పోలీసులు తీసుకునే ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా నక్సలైట్లు, తీవ్రవాదులు, ఇంటర్నేషనల్ మాఫియా కదలికలను పసిగట్టేందుకు ప్రభుత్వం వాడుకునే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తమపై నక్సలైట్లుగా వారి సానుభూతిపరులుగా లేదా ఇంటర్నేషనల్ మాఫియా, తీవ్రవాదుల ముద్ర వేసి తమ ఫోన్ నంబర్లను కొందరికి అప్పగించి వారి ద్వారా తమ కార్యకలాపాలను ఫోన్ల ద్వారా విన్నారని ఇది ఎంతో దుర్మార్గం అని పేర్కొన్నారు. ఇలాంటి వాళ్లకు భవిష్యత్తులో ఎలాంటి శిక్ష పడితే బుద్ధి వస్తుందో అదే జరగబోతుందని పేర్కొన్నారు. తాము బుధవారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో సిట్ దర్యాప్తు సంస్థను కలుసుకొని తమ అభిప్రాయం (రఘునాయక్, బాబర్ ఖాన్, కృష్ణారెడ్డి) తెలియజేయడం జరిగిందని కొన్ని ఆధారాలు సమర్పించడం జరిగిందని పేర్కొన్నారు. తమ రాజకీయ ప్రత్యర్థి ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తమకు అనుమానాలు ఉన్నాయని వారే ఇదంతా చేయించారని గతంలో మీడియా ముందు చెప్పిన విధంగానే ఒక అభిప్రాయాన్ని సైతం దర్యాప్తు సంస్థ దృష్టికి తీసుకెళ్లామని ఆ కోణంలో కూడా విచారణ జరిపితే నిందితులెవరో తెలిసిపోతుందని వారు పేర్కొన్నారు. **మా ఫోన్లు వింటే ఎవరికి లాభం..?** కాంగ్రెస్ పార్టీలో మా ఫోన్లు వింటే ఎవరికి లాభమో ప్రజలు గమనిస్తున్నారని, గత ఎన్నికల్లో తమ రాజకీయ ప్రత్యర్థులు ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని ఆసరాగా చేసుకొని ఎన్నికలకు 15 రోజుల ముందు నుండి తమ ప్రతి కదలికను ఫోన్ సమాచారాన్ని సేకరించారని పేర్కొన్నారు. అంతేకాదు గత ఎన్నికల్లో తమ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ కు కచ్చితంగా 20,000 మెజార్టీ తగ్గిందని దీనికి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారమే కారణమని సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతకు ముందు ఎన్నికల్లో కూడా అప్పటి అభ్యర్థి ప్రతాప్ రెడ్డికి కూడా చాలా మోసం జరిగిందని అప్పట్లో కూడా ఆయన ఓటమికి ప్రధాన కారణం ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం అని రఘునాయక్ పేర్కొన్నారు. “నాయకులు పార్టీలు మారవచ్చని పౌరుల హక్కులు మాత్రం మారవన్న” విషయాన్ని గుర్తుంచుకోవాలని రఘునాయక్ పేర్కొన్నారు. **డిక్టేటర్లుగా చలామణి..** షాద్ నగర్ నియోజకవర్గంలో గతంలో కొందరు నాయకులు డిక్టేటర్లుగా చలామణి అయ్యేవారని గుర్తు చేశారు. తమకు షాద్ నగర్ లో ఎవరు ఎదురు చెప్పవద్దు, ఎవరు తమను విమర్శించవద్దు, ఎవరు మా జోలికి రావద్దు, ఎవరు తమ అధికారాన్ని దూరం చేయకూడదు అనే పెడ ధోరణితో డిక్టేటర్లుగా చలామణి అయ్యారని, కానీ తాను ఒకటి తలుచుకుంటే దైవం మరొకటి తలుచుకుందని ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారని రఘునాయక్ పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడు తాము ఏం చేసినా నడుస్తుందని భావనతో కొందరు డిక్టేటర్షిప్ చేశారని దానిని ప్రజలు గొయ్యి తీసి పాతి పెట్టారని పేర్కొన్నారు. ఇప్పుడు మళ్లీ ఏ మొహం పెట్టుకుని ప్రజల్లో విచ్చలవిడిగా గుంపులు గుంపులుగా తిరుగుతున్నారో వాళ్లకే తెలియాలని రఘునాయక్ ఘాటైన విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కే. చెన్నయ్య, కాంగ్రెస్ నాయకులు యాదగిరి యాదవ్ పాల్గొన్నారు.

# నటరాజ్ నువ్వు రాజకీయ బిచ్చగాడివే..!

**కాంగ్రెస్‌ను విమర్శించే ముందు నీ స్థాయి తెలుసుకో**

**తెలివి ఉండే విమర్శలు చేస్తున్నావా..?**

**పొద్దున ఓ మాట "రాత్రికి మరో మాట" మాట్లాడే వాళ్ళం మేం కాదు**

**నీకు రాజకీయ బిచ్చం పెట్టింది కాంగ్రెస్సే..**

**కాంగ్రెస్ చేసే అభివృద్ధి చూస్తే బిఆర్ఎస్ కు కళ్ళు మండుతున్నాయి**

**షాద్ నగర్‌లో గత పదేళ్లుగా "ప్రైవేట్ సైన్యం" ఎవరిదో ప్రజలకు తెలుసు**

**పోలీస్ స్టేషన్లు, రెవిన్యూ కార్యాలయాలను అడ్డాగా చేసుకున్నది మీరు కాదా..?**

**కాగితాలకే పరిమితం చేసిన బిఆర్ఎస్ అభివృద్ధిని.. కార్యాచరణకు తీసుకొచ్చిన ఘనత ఎమ్మెల్యే శంకర్ దే..!**

**అన్ని ఆధారాలు చూపిస్తాం అభివృద్ధి మంత్రంతోనే మిమ్మల్ని రాజకీయంగా దెబ్బ కొడతాం**

**షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెన్నయ్య ఆధ్వర్యంలో మీడియా సమావేశం**









షాద్ నగర్ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు నటరాజ్ తెలివి ఉండి మాట్లాడుతున్నాడా లేక తెలివి లేక మాట్లాడుతున్నాడా? ప్రజలకు అర్థం కావడం లేదని కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి కళ్ళు మండి అవాకులు చవాకులు పేలుతున్న బిఆర్ఎస్ నాయకులకు తమ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేస్తున్న అభివృద్ధిని చూసి రాజకీయంగా దెబ్బ కొడతామని అడ్డగోలుగా నోరు పారేసుకోమని షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ నాయకులు హితవు పోలికారు. గురువారం షాద్ నగర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే చెన్నయ్య ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన పలువురు కాంగ్రెస్ యువ నాయకులు మాజీ కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకుడు అందేమోహన్, మైనార్టీ నేత ముబారక్ అలీఖాన్, పటేల్ రోడ్డు షర్ఫుద్దీన్, నీరటి వాసు, యాదగిరి యాదవ్ మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఫరూక్ నగర్ లో నటరాజ్ ఇంటి ముందే ఉన్న పాఠశాలను కూల్చివేసి నేలమట్టం చేశాక స్థానిక ప్రజలు ఉపాధ్యాయులు ఎమ్మెల్యే శంకర్ వద్దకు వచ్చి మొరపెట్టుకుంటే వెంటనే రెండు కోట్లు మంజూరు చేయించిన సంగతి నటరాజు మర్చిపోయినట్టు ఉన్నారని చెన్నయ్య తదితరులు విమర్శించారు. రాత్రికి ఒక మాట పొద్దున ఒక మాట చెప్పే వాళ్ళు కాంగ్రెస్ నాయకులు కాదని ఆ విషయం పట్టణ ప్రజలకు నటరాజ్ గురించి బాగా తెలుసు అని ఎద్దేవా చేశారు.

కాంగ్రెస్ పార్టీ పట్టణంలో 29 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తూ ఉంటే బిఆర్ఎస్ నాయకులకు కంటగింపుగా ఉందని పేర్కొన్నారు. ఫరూక్ నగర్ లో అంగన్వాడి భవనం శిథిలమైపోయి చిన్నారి విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటుంటే అక్కడ ఫ్లోరింగ్ పనులు చేపట్టినా అది కూడా కంటగింపుగా మారిందని అన్నారు. అదేవిధంగా కొన్ని వార్డుల్లో నిన్న మొన్న జరిగిన పర్యటనల సందర్భంగా అక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంటే బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేకపోతున్నారని విమర్శించారు. తాము స్టేడియాన్ని నిధులు తెచ్చి నిర్మించగా ఆ తర్వాత ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ వచ్చి ఆయన హయాంలో ప్రారంభోత్సవం చేస్తే ఎవరైనా ఏమైనా అన్నారా అని వారు ప్రశ్నించారు. అదేవిధంగా ప్రతాప్ రెడ్డి చేసిన అనేక అభివృద్ధి కార్యక్రమాల విషయాల్లో ఆ తర్వాత వచ్చిన ఎమ్మెల్యేలు పనులు చేసినప్పుడు తామేమి విమర్శించలేదని పేర్కొన్నారు. కేవలం టిఆర్ఎస్ అభివృద్ధి గత పది ఏళ్లలో పేపర్లకే పరిమితమైంది తప్ప ఎక్కడ మంజూరీలు లభించలేదని టెక్నికల్ సాంక్షన్స్ లేవని వారు పేర్కొన్నారు. దీనికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని వస్తే చూపిస్తామని అన్నారు. **నీకు తెలివి ఉండే మాట్లాడుతున్నావా..?** బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజ్ మాట్లాడుతున్న మాటలను చూస్తే ఏమనాలో అర్థం కావడం లేదని కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు ముబారక్ అలీ ఖాన్, యువ నాయకులు అందే మోహన్, దిలీప్ ఘాటుగా విమర్శించారు.నిన్న జరిగిన మీడియా సమావేశంలో నటరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ప్రెస్ మీట్ లో కొందరు ప్రేలాపనలు చేశారని అన్నారు. అభివృద్ధి వారు చేసింది అయితే తాము చెప్పుకుంటున్నామని అంటూ ఎవరికో పుడితే ముద్దాడుతున్నట్టు కాంగ్రెస్ యవ్వారం ఉందని చెప్పడం కాంగ్రెస్ నాయకులు తప్పు పట్టారు. ఇలాంటి మాటలు నటరాజ్ తదితరులకు శోభాయమానం చేకూర్చావని అన్నారు. నటరాజ్ కు రాజకీయ భిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీ అన్న విషయం మర్చిపోవద్దని సమాధానం చెప్పారు. బిఆర్ఎస్ ఆరోపించినట్టుగా ఎవరికి పుడితే ఎవరు ముద్దాడారో ఏ పార్టీ నాయకులు ముద్దాడారో పట్టణ ప్రజలకు గమనిస్తున్నారని అని ఎద్దేవా చేశారు. ఇలాంటి మాటలు మాట్లాడితే తాము కూడా ఇంకా ఎన్నో మాటలు మాట్లాడగలమని ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. నిన్న మీడియా సమావేశం లో కాంగ్రెస్ పార్టీని విమర్శించిన మరో తాజా మాజీ కౌన్సిలర్ బచ్చలి నరసింహులు కూడా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఏ పార్టీ బీఫామ్ నుండి గెలిచారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయ భిక్షం పెడుతున్నది ఎవరు దాని పునాది ఏమిటో తెలుసుకోవాలని ఇంకిత జ్ఞానం లేకుండా మాట్లాడకూడదని హితవు పలికారు. **ప్రైవేట్ సైన్యం గురించి మీరా చెప్పేది..?** షాద్ నగర్ లో గత పదేళ్ళుగా అధికారంలో ఉన్న సమయంలో అది చేజారిన తర్వాత కూడా ఎవరు ప్రైవేటు సైన్యంగా చలామణి అవుతున్నారు ప్రజలు గమనిస్తున్నారని కాంగ్రెస్ పట్టణ నాయకులు విమర్శలు గుప్పించారు. ప్రైవేట్ సైన్యాలు మందలు మందలుగా గుంపులు గుంపులుగా ఎవరు ఎక్కడ ప్రతిదానికి ఎలా తిరుగుతున్నారో అందరికీ తెలుసని ఎద్దేవా చేశారు. ప్రైవేటు సైన్యాలను వెనుక వేసుకుని కొంతకాలంగా పట్టణంలో అనేక కార్యక్రమాలకు ప్రైవేట్ సైన్యంగా చలామణి అయి ఎవరు తిరుగుతున్నారు ప్రజలు గమనిస్తున్నారని, తాము వీళ్లపల్లి శంకర్ సైన్యంగా ఆయన వెంటే ఉంటామని అభివృద్ధి పనుల్లో చేదోడు వాదోడుగా నిలుస్తామని అంతేతప్ప ప్రైవేట్ సైన్యంగా చలామణి అయ్యే కర్మ తమకు పట్టలేదని దేప్పి పొడిచారు. గతంలో కొన్ని ప్రైవేటు సైన్యాలు నియోజకవర్గంలోని పోలీస్ స్టేషన్లు, రెవెన్యూ కార్యాలయాలు ఇతర ప్రభుత్వ సంస్థలలో మఖం వేసిన ప్రైవేటు సైన్యం గురించి ప్రజలు కథలుగా చర్చించుకున్నారని అందుకే ప్రజలు విసిగి వేసారి కాంగ్రెస్ పార్టీని గత ఎన్నికల్లో గెలిపించారన్న విషయం మర్చిపోకూడదని పేర్కొన్నారు. "వీర్లపల్లి శంకర్ అతడే ఒక సైన్యం" అని ఆయన వెంట నియోజకవర్గ ప్రజలు అన్ని వర్గాలు ఉంటాయని ధీమా వ్యక్తం చేశారు. ప్రైవేటు సైన్యం గురించి ప్రభుత్వ శాఖల్లో హాజమాయిషి గురించి చర్చించడానికి తాము సిద్ధంగా ఉన్నామని పలువురు యువ నాయకులు అందే మోహన్, ముబారక్ ఖాన్, దిలీప్ తదితరులు సవాల్ విసిరారు. **బిఆర్ఎస్ నాయకుల పని రాళ్లు విసిరేదే..!** ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పట్టణంలో చేస్తున్న అభివృద్ధి, వార్డుల్లో చేస్తున్న పర్యటనలు చూసి బిఆర్ఎస్ పార్టీకి కడుపు మండుతుందని ఓర్చుకోలేకపోతున్నారని కాంగ్రెస్ నాయకులు చెన్నై తదితరులు విమర్శలు గుప్పించారు. తాము అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేక తమపై నిందారోపణలు చేస్తూ రాళ్లు విసరడం బిఆర్ఎస్ నాయకులు పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ నాయకుల పని రాళ్లు విసిరేదేనని అభివృద్ధి వారికి కనిపించాలని ఆరోపించారు. తమ అభివృద్ధి చూసి ఓర్వలేక రాళ్లు విసురుతున్నారని అదంతా జనం గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పొద్దెరగని బిచ్చగాళ్లు, ఎవరికి పుడితే ఎవరినో ముద్దాడుతారు, ప్రైవేట్ సైన్యం ఇలాంటి బిఆర్ఎస్ చెప్పిన అంశాలపై తాము చర్చకు సిద్ధమని దమ్ముంటే చర్చకు రావాలని సవాల్ విసిరారు

# సిట్ అధికారుల విచారణ

**షాద్ నగర్ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం**

**పలువురు నాయకులను విచారించిన అధికారులు**

**సిట్ అధికారుల దృష్టికి పలు ఆధారాలు**




తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన కేసు షాద్ నగర్ వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న రిటైర్డ్ ఐపీఎస్ అధికారి, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబీ) మాజీ ఓఎస్డీ ప్రభాకర్ రావు స్వదేశానికి తిరిగి వచ్చాక ఆయనను విచారించిన తర్వాత కేసులో దర్యాప్తు వేగం మరింత పెరిగింది. ఈ పరిణామాల్లో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ రాజకీయాలకు కూడా ఈ మచ్చ అంటడంతో తీవ్ర దుమారం చెలరేగింది. ముందుగా భారతీయ జనతా పార్టీకి చెందిన రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు స్థానిక బిజెపి నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి వ్యవహారం తెరమీదకు రావడంతో ఈ అంశం కీలకమైంది. ఆ తరువాత కాంగ్రెస్ పార్టీలో కూడా పలువురి ఫోన్లు ట్యాపింగ్ జరిగాయని అధికారుల నుండి సమాచారం రావడంతో సమస్య మరింత జఠలమైంది. షాద్ నగర్ నియోజకవర్గంలో ఈ ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడింది ఎవరు? ఎందుకు అన్న కోణంలో కూడా జనాల్లో రాజకీయాల్లో తీవ్ర చర్చ మొదలైంది. తాజాగా సిట్ అధికారుల నుండి సమాచారం అందుకున్న కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు నిన్న సిట్ దర్యాప్తుకు హాజరైనట్లు విశ్వసనీయ సమాచారం. నియోజకవర్గంలో రాజకీయాలను కలుషితం చేసి ప్రభావితం చేసేందుకు ప్రయత్నించిన వాళ్లు ఎవరు? వారు ఎలాంటి ప్రయోజనం పొందారు? అన్న కీలక ఆధారాలను చర్చించుకున్నట్లు సమాచారం. ఈ అవసరం ఎవరికీ ఉంది ఎవరు చేశారు ఎందుకు చేశారు? అతను ఎవరు? అన్న విషయాలు పక్కన పెడితే స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు ఆయన వెంట రాసుకుపూసుకు తిరిగిన అనుచరుల ఫోన్లు కూడా ట్యాపింగ్ కు గురయ్యాయి. ఆయనతో సత్సంబంధాలు, ఆర్థిక లావాదేవీలు ఉన్నవారిని కూడా టార్గెట్ చేసే విధంగా ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లు విశ్వసినీ సమాచారం అందింది. షాద్ నగర్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ నుండి పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నుండి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కృష్ణారెడ్డి, రఘునాయక్, అదేవిధంగా ఎమ్మెల్యే అనుచరుడు నవీన్, కొందుర్గులో ఇద్దరు మైనార్టీల ఫోన్లు ట్యాపింగ్ కు గురైనట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. అదేవిధంగా షాద్ నగర్ మైనార్టీ నాయకుడు జమ్రుద్ ఖాన్, పదో వార్డు మాజీ మహిళా కౌన్సిలర్ శ్రావణిల ఫోన్లు కూడా ట్యాపింగ్ కు గురైనట్లు సిట్ అధికారులు సమాచారం అందించారు. మైనారిటీ నాయకుడు జమ్రుద్ ఖాన్, శ్రావణిలు అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే కాంగ్రెస్ పార్టీలో చేరారు. అంతకుముందే వాళ్ళ ఫోన్లు ట్యాపింగ్ అయ్యాయి.షాద్ నగర్ లో ఈ జాబితా మరింత పెరిగే అవకాశాలు లేకపోలేదని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఇటీవల ఎమ్మెల్యే శంకర్, ఎంపీ డీకే అరుణ, బిజెపి నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు సైతం షాద్ నగర్ లో "ఓ యువనేత" ఇదంతా చేశాడంటూ మీడియా ముఖంగా ఆరోపణలు గుప్పించిన విషయం విధితమే. అయితే ఈ వ్యవహారంపై అధికార పార్టీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు విచారణ సందర్భంగా కీలక విషయాలు నేడో రేపో మీడియా ముందు పెట్టే అవకాశాలు ఉన్నాయి..!



## మహబూబ్ నాయక్ తండాలో ఘనంగా తీజ్ వేడుకలు

**నెక్కొండ ఆగస్టు 7:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని మహబూబ్ నాయక్ తండ గిరిజన మహిళలు ఎంతో అంగ రంగ వైభవంగా జరుపుకునే పండుగల్లో సేవలాల్ మహారాజ్ పండుగ అనంతరం వచ్చే తేజ్ పండుగ మండలంలోని వివిధ తండా గ్రామంలో మహిళలు తీజ్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహబూబ్ నాయక్ తండ కరోబార్ భూక్యా నరేష్ మాట్లాడుతూ యువతులు తొమ్మిది రోజులు పాటు ప్రార్థనలు చేస్తూ ఘనంగా జరుపుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో లంబాడి ఐక్యవేదిక యూత్ అధ్యక్షులు మాలోతు రమేష్, భూక్యా సురేష్,మాలోటు కల్పన,మౌనిక, స్వరూప, సుధాకర్ తదితరులు ఈ తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు

**కేసముద్రం ఆగస్టు 7:** గురువారం న్యూ ఢిల్లీ లోని పార్లిమెంట్ హౌస్ నందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,టీపిసిసి అధ్యక్షులుబొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు గౌరవ శ్రీ పోరిక బలరాం నాయక్ లను బీసీ గర్జనలో మర్యాదపూర్వకంగా ప్రత్యేకంగా మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు కలిసి అనేక విషయాలను చర్చించినట్లు తెలిపారు కేసముద్రంలో పళ్ళు రైళు ట్రైన్స్ ఆపేం దుకు సంబంధించిన రైల్వే అధికారులను కలవడం జరిగింది ఆయనతోపాటు ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, సీనియర్ నాయకులు బండారు దయాకర్, నెల్లికుదురు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముసలయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొట్టం రాము,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు...

# వనమహోత్సవం కార్యక్రమం

**యాదాద్రి భువనగిరి జిల్లా** ఆత్మకూరు(ఎం)మండలం ఖప్రాయపల్లి, సర్వపల్లి, ఆత్మకూరు(ఎం)గ్రామాల్లో వన మాహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిడిఓ జర్పుల రాములు నాయక్, వనమహోత్సవంలో భాగంగా గురువారం రోజు ఖప్రయిపల్లి గ్రామంలో అబ్కారీ శాఖ ఈత ప్లాంటేషన్ మొక్కలను నాటే క్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఈత మొక్కను నాటి ప్రారంభించిన ఎంపీడీఓ. అనంతరం సర్వపల్లి,ఆత్మకూరు గ్రామాల్లో మొక్కలు నాటి వాటికి నీరును పోసినారు.వారు మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను బ్రతికించుకోవాలని అన్నారు. మొక్కల పెరుగుదలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. మనిషి మనుగడకు ఈ మొక్కల పెంపకం ఎంతో అవసరమని అన్నారు.ప్రాణవాయువును అందించే ప్రకృతి దైవం. ఈ వనమహోత్సవం ప్రతి గ్రామ పంచాయతీలో ప్రతి ఒక్కరు నాటిన మొక్కలను చావకుండా చూడాలని కోరారు.ఈ వనమహోత్సవం కార్యక్రమంలో ఎంపిడిఓ జర్పుల రాములు నాయక్, అబ్కారీ సీఐ రవి చంద్రారెడ్డి, అబ్కారీ ఎస్సైలు సత్యనారాయణ, క్రాంతి,అబ్కారీ సిబ్బంది,ఉపాధి హామీ ఏపీఓ బొడిగే రమేష్ గౌడ్, టీఏలు డి శ్రీశైలం, జె యాదిరెడ్డి, ఎ మల్లేశం, డి నిర్మల, ఆయాగ్రామాల పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, వివోఏలు, మహిళా సంఘం అధ్యక్షురాల్లు, ఏఫ్ఏలు, ఆశాకార్యకర్తలు,గౌడ సంఘం సభ్యులు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాలొన్నారు.



# కరెంటు ఆదా కోసం సోలార్‌ను వాడండి

**● ట్రాన్స్కో ఏడిఈ రామచంద్రారెడ్డి**



**కడప ఆగస్టు 07:-** కరెంటు ఆదా కోసంసోలార్ సిస్టం ను వాడండి సోలార్ తో ప్రభుత్వ సబ్సిడీ లభిస్తుందని ఏ డి ఈ రామచంద్ర రెడ్డి అన్నారు. కడప నగరంలోని రాజంపేట బైపాస్, రామాంజనేయ పురం నందు గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన రితిక ట్రేడర్స్ ప్రారంభోత్సవం సందర్భంగా డిస్ట్రిబ్యూటర్ నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ సోలార్ పవర్ ఫినిషింగ్, వాటర్ హీటర్స్ అగ్రికల్చర్ పంప్ సెట్లు, ఆఫ్ గ్రిడ్, బ్యాటరీస్, హైబ్రిడ్, లైట్ వంటి వాటికి సోలార్ సిస్టం ఉపయోగపడుతుందన్నారు. ఇచ్చట అన్ని రకములైన ఎలక్ట్రికల్ కు సంబంధించిన సమస్యలను క్లియర్ చేయగలమన్నారు. ప్రభుత్వ సబ్సిడీతో పాటు ఈఎంఐ సౌకర్యాన్ని కూడా రితిక ట్రేడర్స్ అందిస్తుందని తెలిపారు. సోలార్ను 48 గంటలలో ప్రాసెసింగ్ పూర్తి చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి జనార్ధన్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, మన్యం చలపతి నాయుడు, ఫీల్డ్ అసిస్టెంట్ చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.


# సైబరాబాద్ సిపి ఆదేశాల మేర ఇంటి వద్దకే ఎఫ్ఐఆర్

**● ప్రయోగాత్మకంగా బాలానగర్ పిఎస్‌లో అమలు**



**బాలానగర్ ఆగస్టు 07:-** సాధారణంగా ప్రాథమిక సమాచార నివేదిక (ఎఫ్ఎస్ఐఆర్) కోసంఫిర్యాదుదారులు పోలీసుస్టేషన్ల చుట్టూ తిరుగుతూఉండటం మనం చూస్తుంటాం. సైబరాబాద్ సిపి అవినాష్ మొహంతి, ఐపీస్, ఆదేశాల మేరకు బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలో సీఐ నర్సింహా రాజు నేతృత్వంలో ప్రయోగాత్మకంగా వయవృద్ధుల ఫిర్యాదు పై ఎఫ్ఎస్ఐఆర్ నమోదుచేసి పోలీస్ స్టేషన్ నుంచి సీఐ నర్సింహా రాజు, ఎస్ఐ సరితా పటేల్ రెడ్డి, వినోద్ తో కలిసి నేరుగా ఫిర్యాదుదారులు ఇంటికి వెళ్లి వాటిని గురువారం అందజేశారు. ఆశ్చర్యపోయిన ఫిర్యాదుదారులు, గమనించిన స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. సైబరాబాద్ సిపికి, బాలానగర్ సీఐ నర్సింహా రాజుకు, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ న్యాయం కోసం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు ఎఫ్ఐఆర్ కాపీ కోసం అనేకసార్లు చక్కర్లు కొట్టాల్సిన అవసరం లేకుండా చూసేందుకు వయవృద్ధుల, వికలాంగులు ఇచ్చిన ఫిర్యాదులను పరిశీలించి, ఎఫ్ఎస్ఐఆర్ నమోదుచేసి వారి ఇళ్లకు వెళ్లి అందిస్తే ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం మరింత విశ్వాసం పెంచాలనే ఉద్దేశంతో ఈ విధానానికి శ్రీకారం చుట్టామన్నారు. అంతేకాక సున్నితమైన కేసులకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లు మఫ్టీలో ఇంటికి వెళ్లి ఎఫ్ఐఆర్ అందజేస్తామని వివరించారు.

# చేనేత కార్మికులను సన్మానించిన జెసి అస్మిత్ రెడ్డి



**యాడికి ఆగస్టు 07:-** యాడికి మండలం ఎంపీ.డీ.వో. వీర్రాజు అధ్యక్షతన ఎం.పీ.డీ.వో.మీటింగ్ హాల్ నందు జాతీయ చేనేత కార్మికుల దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. తాడిపత్రి శాసనసభ్యులు జె.సి. అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ చేనేత కార్మికులకు ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకొస్తే అసెంబ్లీలో చేనేత శాఖామంత్రి తో ప్రత్యేకంగా మాట్లాడి చేనేత కార్మికుల కష్టాలు మంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా నేను అందరికీ ఒకటే మాట ఇచ్చాను ధర్మవరం ఎలాగైతే చేనేత రంగంలో ముందుందో అలాగే మన యాడికి కి కూడా అలాంటి వైభవం తేవాలని ఒక చేనేత హబ్బుగా పేరు తేవాలని అన్నారు. అందరూ వ్యక్తిగత సమస్యలు నాతో చెబుతున్నారు తప్ప నేను కలిసిన వందమందిలో ఎవరో ఒకరు ఒక మీటింగ్ పెట్టుకొని చేనేత కార్మికుల సమస్యలు తీర్చాలని చెప్పారు. ఒక మీటింగ్ పెట్టుకుని ఏదైతే చేయగలుగుతామో అది కచ్చితంగా చేస్తాం అని శాసనసభ్యులు జె.సి. అస్మిత్ రెడ్డి తెలిపారు. వృద్ధులైన చేనేత కార్మికులకు తాడిపత్రి శాసన సభ్యులు జె.సి. అస్మిత్ రెడ్డి శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. తహసిల్దార్ ప్రతాపరెడ్డి, ఎంపీడీవో, వీర్రాజు, ఈ.ఓ.ఆర్.డి.శశికళ టి.డి.పి.మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎం.పీ.పీ. వేలూరి రంగయ్య, టౌన్ ప్రెసిడెంట్ ఆదినారాయణ, సింగిల్ విండో ప్రెసిడెంట్ చలమారెడ్డి, రవికుమార్ రెడ్డి, తిరంపురం నీలకంఠ, బొట్టు శేఖర్ మధురాజు, విశ్వనాథ్, గండికోట లక్ష్మణ్, సెల్ పాయింట్ చాంద్ బాషా, ఫైబర్ చందు, కరెంట్ రహంతుల్లా, తదితర తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు,చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి స్థితి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి

**● ఐసీటీసీ కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య**



**పులివెందుల టౌన్ ఆగస్టు 07:-** హెచ్ ఐ వి స్థితి ప్రతి ఒక్కరు తప్పకుండ తెలుసుకోవాలి అని ఐసీటీసీ కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో గురువారం రెడ్ రిబ్బన్ క్లబ్ మరియు ఎన్ ఎస్ ఎస్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య అవగాహనా సదస్సు కార్యక్రమం లో ఐసీటీసీ కౌన్సిలర్ మాట్లాడుతూ హెచ్ ఐ వి, ఎయిడ్స్ పట్ల అప్రమత్తం గా ఉండాలని, యువత ఎక్కడ ఎలాంటి చిన్న, పెద్ద సమావేశం అనే తేడా లేకుండా హెచ్ ఐ వి గురించి చర్చించుకోవాలని హెచ్ఐవి తో పాటు సుఖ వ్యాధులు, క్షయ వ్యాధుల గురించి వివరిస్తూ ఆ వ్యాధుల లక్షణాలు, సోకే మార్గాలు, సోకని మార్గాలను అలాగే తీసుకోవలసిన జాగ్రత్తలు, వివరించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ బాలనారాయణ మాట్లాడుతూ హెచ్ఐవి సోకక ముందే హెచ్ఐవి పైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ కాబోయే తల్లులు మీరంతా ఆరోగ్యంగా ఉండాలంటే జంక్ ఫుడ్, ఫాస్ట్ అలవాటు మానుకుని, నిత్యం పోషకాలతో కూడిన పౌష్టికాహారం తీసుకొంటూ ప్రతిఒక్కరు ఆరోగ్యం గా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ఎన్ఎస్ఎస్ కో. ఆర్డినేటర్ శ్రీనివాసులు,రెడ్ రిబ్బన్ క్లబ్ కో.ఆర్డినేటర్ శ్రీనిత తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీటిసి ఉప ఎన్నిక బహిష్కరణ కోసం

# వైఎస్ఆర్సిపి ఆరాటం

**● గొడవలకు ముందే ప్లాన్ చేసుకుంటున్నా వైఎస్ఆర్సిపి నాయకులు ● మా పార్టీలకు చేరిన వారిని ఇంటికి వినిపించి మళ్లీ దాడులు చేస్తున్నారు:ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి**



**పులివెందుల ఆగస్టు 07:-** జడ్పిటిసి ఉప ఎన్నిక బహిష్కరణ కోసం వైఎస్ఆర్సిపి నాయకుల ఆరాటపడుతున్నారని ఎమ్మెల్సీ భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆరోపించారు గురువారం ఉదయం ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ జడ్పిటిసి ఉప ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అవుతుందని భావించిన ఆ పార్టీ నాయకులు ఎలాగైనా ఎన్నికల బహిష్కరణకు వెళ్లాలని ఉద్దేశంతో అనవసరంగా గొడవలు సృష్టిస్తున్నారు అన్నారు అందులో భాగంగానే బుధవారం జరిగిన గొడవ కారణమని ఎమ్మెల్సీ పేర్కొన్నారు ఎన్నికల సమయంలో పోలీసు వారు నిర్ణయించిన ప్రాంతాలకు వెళ్లి ప్రచారం చేసుకుంటే ఎలాంటి గొడవలు ఉండవని అంతేకాకుండా అక్కడ పోలీస్ ప్రొటెక్షన్ ఉంటుందని అలా కాకుండా మాకు కేటాయించిన ప్రాంతాలకు వెళ్లి మా పార్టీలోకి జాయిన్ అయినా కార్యకర్తలను భయభ్రాంతులను గురిచేస్తూ వారిని తిడుతూ మరియు వారి పైన భౌతికంగా దాడులు చేయడం జరుగుతుందన్నారు అందులో భాగంగానే ఇరు పార్టీలు ఘర్షణ పడటం జరిగిందని ఆ ఘర్షణలో వైఎస్ఆర్ సీపీకి మరియు మా తెలుగుదేశం పార్టీ ఇద్దరికీ గాయాలు కావడం జరిగింది అన్నారు గొడవలు సృష్టించి ఎన్నికల బహిష్కరణ చేసుకోవడమే వాళ్ళ ప్రధాన లక్ష్యమని అన్నారు అంతేకాకుండా ఇటీవల మా పార్టీ లో చేరిన మోటుతుల పల్లి గ్రామానికి చెందిన రాజా అనే వ్యక్తి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరితే కొత్తపల్లెకు చెందిన బాల బాలగంగారెడ్డి అనే నాయకుడు మా కార్యకర్తల వాళ్ళ ఇంటికి వినిపించుకుని దాడి చేయడం జరిగిందన్నారు దాడులు చేస్తుంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వార లేక టిడిపి వారని సూటిగా ప్రశ్నించారు అదేవిధంగా గురువారం దాడులు చేయించింది వారే తర్వాత ధన బలం ఉందని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి వందలాది మందిని గుండాలను వారి పార్టీ కార్యకర్తలను ర్యాలీ నిర్వహించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు ఎన్నికలు జరిగే సమయంలో పోలీస్ శాఖ అనుమతులతోనే ర్యాలీలు ధర్నాలు నిర్వహించాల్సి ఉంటుంది కానీ వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ వారు వారికున్న గుండాయిజంతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేందుకు ధర్నాలు చేసి భయపడుతున్నారు అన్నారు ముఖ్యంగా ఇక్కడ జరుగుతున్న గొడవలకు ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి సతీష్ రెడ్డిల రెచ్చగొట్టే వ్యాఖ్యలే కారణం అని వారు ఎలాగైనా ఇక్కడ గొడవలు సృష్టించి వారు రెచ్చిపోయి వారి పార్టీ అధినాయకుడు జగన్మోహన్ రెడ్డి దృష్టిలో పడాలని ఇలా చేస్తున్నారని ఆరోపించారు ఎవరు ఎన్ని చేసినా జరగబోయే ఉప ఎన్నికలలో మా కూటమి అభ్యర్థి విజయం సాధిస్తారని రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు ఈ సమావేశంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తగుంట్ల రాఘవరెడ్డి మైసూరా రెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధిని గెలిపించండి.. లతా రెడ్డికి ఓటు వేయండి



ఇ కొత్తపల్లి ప్రచారంలో నాయకులు



**పులివెందుల ఆగస్టు 07:-** లతా రెడ్డికి ఓటేయండి అభివృద్ధిని గెలిపించాలని జడ్పిటిసి ఎన్నికల్లో భాగంగా కూటమి నాయకులు కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి పులివెందుల టిడిపి ఇన్చార్జి మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి జమ్మలమడుగు టిడిపి నాయకులు భూపేష్ రెడ్డి రాష్ట్ర మార్కుపేడు డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి వేముల టిడిపి నాయకులు పార్థసారథి రెడ్డి శేషారెడ్డిలతో పాటు పలువురు నాయకులు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధిని చూసి ఓటు వేయాలని అప్పుడే మీ ఓటుకు విలువ ఉంటుందని అన్నారు ఎర్రబల్లి చెరువుకు నీళ్లు రావాలన్నా ఈ ప్రాంతంలో రైతులు బాగుపడాలన్న ఒక కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని అన్నారు కావున 12వ తేదీ జరిగే జడ్పీటీసీ ఎన్నికలలో కూటమి అభ్యర్థిగా మారెడ్డి లతా రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యసించారు ఈ ఉపఎన్నికలతో కొత్తపల్లి పంచాయతీ లో వివిధ రాజకీయ పార్టీ నాయకుల రాకలతో హడావిడిగా ఉన్నది ఈ ప్రచార కార్యక్రమంలో పుష్పగిరి ఓబుల్ రెడ్డి పుష్ప నాథ రెడ్డి హాజరయ్యారు ఇక ప్రజలు ఎవరికి ఓటు వేసి వారు తీర్పిస్తారో 14వ తేదీ వరకు నేర్చు ఉండాల్సిందే

**వైయస్సార్ నుంచి టిడిపికి చేరిక**

ఇ కొత్తపల్లి గ్రామంలో పుష్పగిరి ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 100 కుటుంబాలు టిడిపిలో చేరడం జరిగింది గురువారం మధ్యాహ్నం పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి సమక్షంలో వారు పార్టీ కండవాకపోవడం జరిగింది ఈ సందర్భంగా పార్టీల చేరిన వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చూస్తున్న అభివృద్ధి పనులకు మా వంతు సహాయంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ లో చేరడం జరిగింది అన్నారు సార్ నమస్తే మా గ్రామము నుంచి కుటుంబ అభ్యర్థి లతారెడ్డి కి అత్యధిక ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపిస్తామన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరు వెంకటరామిరెడ్డి బాలగంగాధర్ యాదవ్ ఈశ్వర్ రెడ్డి తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పారిశుధ్య కార్మికులకు పీపీఈ కిట్లు పంపిణీ చేసిన ప్రముఖులు



**శేరిలింగంపల్లి ఆగస్టు 07:-** పారిశుద్ధ్య కార్మికులు పిపి కిట్లు ధరించి, తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి తెలిపారు. శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, కొండాపూర్,భారతి నగర్ డివిజన్లో పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య రక్షణ కోసం ప్రత్యేకంగా రూపొందించిన పీపీఈ కిట్లను శేరిలింగంపల్లి మున్సిపల్ కార్యాలయంలో పీఏసీ చైర్మన్ శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ , జోనల్ కమిషనర్ శేహేమంత్ బొర?డే , డీసీ శశిరేఖ , ఏ ఎం ఓ హెచ్ శ్రీకాంత్ రెడ్డి లతో కలిసి పారిశుధ్య కార్మికులకు పీపీఈ కిట్లు అందచేసిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య సిబ్బంది నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తున్న పరిస్థితుల్లో, వారి ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత మనదే అని అన్నారు.పీపీఈ కిట్లు అందించడం ద్వారా వారి భద్రతను సమర్థంగా కాపాడగలగుతాం. ముఖ్యంగా వారి ప్రధాన భద్రత కోసం కార్మికులందరికీ పిపిఈ కిట్లు, హెల్మెట్లు, గ్లౌజ్ వంటి రక్షణ కవచాలు అందించడం ద్వారా వ్యాధుల బారిన పడకుండా ఉంటారని అన్ని తెలిపారు. ఈ పీపీఈ కిట్ల బ్యాగ్ లలో రెయిన్ కోర్ట్ ,టోపి ,మాస్క్ లు, శాని టైజర్లు , కొబ్బరినూనె,సబ్బులు ,షూస్ ,హాండ్ గ్లౌస్ లు వంటి 11 రకాల వస్తువులు ఉంటాయి అని, వీటిని సద్వినియోగ పర్చుకొని విధి నిర్వహణ లో ఆరోగ్యము గా ఉండాలని తెలియచేసారు. విధుల్లో ఉన్నప్పుడు జీహెచ్ఎంసీ పారిశుధ్య సిబ్బంది తప్పనిసరిగా రక్షణ కిట్లు ధరించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అని సూచించారు. ప్రజలు పరిశుభ్రమైన వాతావరణంలో ఆరోగ్యవంతమైన జీవితం గడిపేందుకు నిరంతరం పనిచేస్తున్న పారిశుధ్య సిబ్బంది సేవలు వెలకట్టలేనివని ప్రశంసించారు. పారిశుధ్య కార్మికులకు ఏ కష్టం వచ్చినా, తాము అండగా ఉంటామన్నారు. పారిశుధ్య కార్మికుడి మృతి జరిగినప్పుడు, వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకం కింద ఉద్యోగ అవకాశం కల్పించబడుతుంది. ఇప్పటికే జీహెచ్ఎంసీ పరిధిలో పలువురికి ఉద్యోగాలు కల్పించాం అన్ని పేర్కొన్నారు. ఎం ఓ హెచ్ శ్ర శ్రీకాంత్ రెడ్డి , సీనియర్ నాయకులు, సత్యనారాయణ, రంగస్వామి మరియు పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు శిశువుకు అమృతంతో సమానం



**ఉరవకొండ ఆగస్టు 07:-** వజ్రకరూరు మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గూళ్య పాలెం గ్రామంలో గురువారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ముగింపు కార్యక్రమం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల వైద్యాధికారి డాక్టర్ తేజస్వి హాజరయ్యారు. ముందుగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఆగస్టు మొదటి వారంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. నవజాత శిశువుల సరైన అభివృద్ధికి తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం వారోత్సవాల ముఖ్య ఉద్దేశం. ప్రస్తుత ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం తల్లిపాల కంటే మెరుగైన ఆహారాన్ని తయారు చేయలేక పోయింది. అందుకే తల్లిపాల విశిష్టతను వివరిస్తూ ఏటా ఆగస్టు 1 నుంచి 7 వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఆధునిక సమాజంలో చాలా మంది బిడ్డకు తల్లిపాలు పట్టడం లేదు. ఉద్యోగాలు, బిజీలైఫ్, సౌందర్యం తగ్గుతుందనే అపోహ వంటి కారణాలతో పిల్లలకు డబ్బా పాలను అలవాటు చేస్తున్నారు. ఇది శిశువుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. ఈ పరిస్థితుల్లో శిశువుకు తల్లిపాలు పట్టాల్సిన ఆవశ్యకత, దాని వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తావ ం న్నా ర ం . ఈ కార్యక్రమం లో సీనియర్ ఏఎన్ఎం భ్రమరాంబ, ఎం ఎల్ హెచ్ పి అనురాధ, హెల్త్ అసిస్టెంట్ బసినేని నాగరాజు, ఏ ఎన్ ఎం జయమ్మ, ఆశా కార్యకర్తలు నీలావతి, నాగరత్నమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు కృష్ణవేణి, సువర్ణ, సరోజ మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని కలిసిన వివేకా కూతురు, అల్లుడు

**కడప ఆగస్టు 07:-** దివంగత మాజీమంత్రి వై.ఎస్ వివేకానందరెడ్డి కుమార్తె డాక్టర్ ఎన్ సునీత, అల్లుడు ఎన్ రాజశేఖర్ రెడ్డి లు గురువారం జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ను కలిశారు. వివేకా హత్య కేసు తాజా పరిణామాలను ఎస్పీకి వారు వివరించారు. సుప్రీం కోర్టులో నిందితుల బెయిల్ రద్దు పిటిషన్ దృష్ట్యా ఎస్పీతో వారు సమావేశం అయ్యారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ వై.ఎస్ వివేకా హత్య కేసు పై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం పులివెందుల రూరల్ జడ్.పి.టి.సి ఉప ఎన్నిక సందర్భంగా రెండు రోజులుగా పులివెందులలో జరుగుతున్న ఘటనలు చూస్తుంటే మా నాన్న వివేకానందరెడ్డి హత్య గుర్తుకు వస్తోందన్నారు. 2019 మార్చి 15న నాన్న హత్య జరిగిన ప్రదేశంల గొడ్డలి పోటుతో వివేకా నరకబడి వుంటే ఫస్ట్ గుండెపోటు అని చెప్పారు. పోలీసులు అధికారులను అక్కడ ముగ్గురు పోలీసు అధికారులువుంటే వారిని బెదిరించి క్రైం సీన్ ను తుడిచి వేశారని ఆరోపించారు. హత్య తర్వాత నేను వచ్చాక కొందరు వ్యక్తులు లేటర్ తీసుకు వచ్చి సి.ఆదినారాయణరెడ్డి, ఎస్. వి సతీష్ రెడ్డి, బిటెక్ రవి లు హత్య చేసినట్లు తనను సంతకం చేయాలని కోరారన్నారు. తర్వాత నారసుర రక్త చరిత్ర అని వ్రాశారన్నారు. నన్ను కూడ నమ్మించారని ఆ రోజు సాయంత్రం నా పక్కనే వుండి ఇది టిడిపి వారు చేయించుంటారని చెప్పడంతో నేను కూడ నమ్మానన్నారు. . తాను ఎంత బలవంతం చేసినా సంతకం పెట్టలేదని తెలిపారు. అప్పుడు వై.ఎస్ అవినాష్ రెడ్డి అనుచరులు పోలీసులను బెదిరించారన్నారు. ఇప్పుడు జడ్.పి.టి.సి ఉప ఎన్నికల్లోనూ ఇదే జరుగుతోందన్నారు. నాన్న ను టిడిపి నాయకులు చంపారని నమ్మబలికారని తెలిపారు. తమ బంధువు సురేష్ అలియాస్ చంటి అనే వ్యక్తి పై దాడి జరిగిందని సునీత ఆవేదన వ్యక్తం చేశారు. ఆయనకు దెబ్బలు తగిలాయని ఎం.పి వై.ఎస్ అవినాష్ రెడ్డి బాధపడుతున్నారన్నారు. ఆ రోజు మీరే చేయించినట్లు ఈ రోజు కూడ మీరే ఎందుకు చేయించి వుండరని ఎందుకు అనుకోకూడదన్నారు. అప్పటి ఘటన, ఇప్పటి ఘటన ఒకే విధంగా వున్నాయన్నారు. ఆ రోజు మీరేచేయించారు కదా ఈ రోజు మీరే రెచ్చగొట్టి చేయించుంటారన్నారు. . గత 6 సంవత్సరాలుగా కేసు పై పోరాడుతూనే వున్నామన్నారు. ఇంత వరకు దోషులకు శిక్ష పడలేదని అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు ఎవరికీ శిక్ష పడలేదన్నారు. లా అండ్ ఆర్డర్ పోలీసులు, కోర్టు , ప్రజలు తీర్పు లేదని ఇది కంటిన్యూ అవుతోందని, ఇది ఎలా ఆగుతుందో అర్థం కావడంలేదన్నారు. తప్పు చేసిన వారికి శిక్ష పడాలి కదా అన్నారు. సాక్షులను బెదిరిస్తున్నారన్నారు. నాన్న ను తాను, తన భర్త రాజశేఖర్ రెడ్డి కలిసి హత్య చేయించారని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బెదిరింపులకు లొంగే ప్రసక్తే లేదని, మాకు న్యాయం జరుగుతుందని , కేసు ఎప్పుడు తెగుతుందో భగవంతుడి దయ అని ఆమె అన్నారు. నాన్న మళ్లీ తిరిగి రాడు. కడప, పులివెందులలో శాంతి భద్రతలు రావాలంటే ప్రజలు ఆలోచించాలన్నారు. ప్రజలు ఆలోచించి నిజం బయటకు వచ్చేలా చూడాలన్నారు. తప్పు చేసిన వారికి శిక్షపడాలన్నారు. వారంతా బయట తిరుగుతున్నారని, ఇది న్యాయమా అని ప్రశ్నించారు. హత్య కేసు నిందితులు యధేచ్ఛగా బయట తిరుగుతున్నారన్నారు. ఇదే విషయాన్ని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి ఆవేదన వ్యక్తం చేశామన్నారు. రేపు నాన్న పుట్టిన రోజు.... రేపు నాన్న వివేకానందరెడ్డి పుట్టిన రోజు అన్నారు. తన తల్లి భయపడుతోందన్నారు. తనను తన తల్లి పులివెందులలో గొడవలు జరుగుతున్నాయని రావద్దని చెప్పిందని ఆవేదన వ్యక్తం చేశారు. నీకేమైన జరుగు తుందేమోనని అమ్మ భయపడు తోందన్నారు. న్యాయం కోసం పోరాడడానికి సెక్యూరిటీ పెట్టుకుని తిరగాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఏ రోజైనా ఖచ్చితంగా న్యాయం గెలుస్తుందని నమ్ముతున్నాని ధీమా వ్యక్తం చేశారు. తనమీద, తన భర్త మీద కేసులు పెడుతున్నారని తెలిపారు. ఎన్ని కేసులు పెట్టిన, బెదిరించిన భయపడే పరిస్థితి వుండదన్నారు. న్యాయం జరిగే వరకు పోరాడుతూనే వుంటామని సునీత స్పష్టం చేసారు. విలేకరులు అడిగిన ఓ ప్రశ్నకు సునీత సమాధానం ఇస్తూ సిబిఐ వారు సుప్రీం కోర్టులో విచారణ అయిపోయిందని చెప్పారన్నారు. కోర్టు ఆదేశిస్తే ఫాలో అవుతామని వారు చెప్పారన్నారు. ఇన్విస్టిగేషన్ చేయాలని కోరుతున్నామన్నారు.



# చేనేత సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

**● జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**


**ఎమ్మిగనూరు, కర్నూలు ఆగస్టు 07:-** చేనేత సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. గురువారం ఉదయం ఎమ్మిగనూరు పట్టణంలోని కుర్ని కళ్యాణ మండపంలో జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాచీన కాలం నుంచి చేనేత జాతీయ సంపదగా కొనసాగుతోందని, చేనేత అద్భుతమైన కళ అని, చేనేత కళాకారులు అందమైన డిజైన్లతో, రంగు రంగుల వస్త్రాలను సృష్టించి తరతరాలుగా అందిస్తున్నారని ప్రశంసించారు. దీని వెనుక కష్టం ఎంతో ఉందని, అయినా కూడా ఈ వృత్తిలో కొనసాగడం అభినందనీయం అని కలెక్టర్ తెలిపారు. టెక్స్టైల్ పార్క్ కొరకు గుర్తించిన 77 ఎకరాల్లో ప్రత్యేకంగా చేనేత సంక్షేమం కోసం 22 ఎకరాలను కేటాయించి, డిపిఆర్ సిద్ధం చేయడం చేయడం జరిగిందన్నారు. ఇందులో రూ. 6 కోట్లతో ఏపీఐఐసి ఆధ్వర్యంలో రోడ్లు, ఇతర మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. టిడ్కో గృహాల వద్ద ఒక ఎకరాలో వీవర్ శాల ను ఏర్పాటుచే సేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. చేనేత కార్మికులు స్వయం సహాయక సంఘాలు గా ఏర్పడితేనే చాలా సౌకర్యాలు, లబ్ధి చేకూరనున్నందున సంఘాలుగా ఏర్పడాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న 2 వేల 457 మంది చేనేత కుటుంబాలకు ఉచితంగా నెలకు 200 యూనిట్లు అదే విధంగా మరమగ్గాలు ఉన్న కుటుంబాలకు నెలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను అందించడం జరుగుతోందన్నారు. జిల్లాలో ఉన్న 3611 చేనేత కార్మికులకు ప్రతి నెల 4 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని, ఇందుకోసం ప్రతి నెల రూ. 1.44 కోట్లు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. సీడిపి పథకం కింద 484 మందికి రూ. 78.24 లక్షల విలువగల మగ్గం పరికరాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ముద్ర పథకం కింద 166 మందికి ఒకొకరికి 50 వేల రూపాయలు చొప్పున రూ. 83 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. చేనేత వస్త్రాల పై విధిస్తున్న 5 శాతం జిఎస్టీ కూడా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందన్నారు. త్రిఫ్ట్ ఫండ్ పథకం కింద 161 మందికి 2025 సంవత్సరమునకు రూ. 18.08 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. నూలు కొనుగోలు పై 15 శాతం రాయితీ కూడా ఇవ్వడం జరుగుతోందని కలెక్టర్ వివరించారు. ఎమ్మిగనూరు ఎంఎల్ఏ జయ నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ చేనేతకు పూర్వవైభవం తెచ్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గాన్ని దేశ చరిత్రలో చేనేత పురిగా నిలిపిన మహానుభావుడు పద్మశ్రీ మాచాని సోమప్ప అన్నారు. ఈ ప్రాంతంలో ఉన్నటువంటి చేనేత మగ్గాలు, చేనేత వర్గానికి, చేనేత కళాకారులకు ఒక సొసైటీని ఏర్పాటుచేసి, సొసైటీ ద్వారా అనేక కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. పోగు పోగుని దగ్గరకు చేసి ఒక అగ్గిపెట్టెలో చీరని ఇమిడ్చే విధంగా నేసే సామర్థ్యం ఉన్న మీరు చేనేత కార్మికులు కాదు చేనేత కళాకారులని ఎన్నోసార్లు చెప్పడం జరిగిందన్నారు. చీర ఎమ్మిగనూరు లో నేసి గద్వాల పేర్లు వేసుకోవడం జరుగుతోందన్నారు. ఈ పరిస్థితిని మార్చి పూర్వ వైభవం తీసుకొని వచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం 77 ఎకరాలు టెక్స్టైల్ పార్కు కొరకు కేటాయిస్తే, అందులో 22 ఎకరాలు కేవలం చేనేత మగ్గాల కోసం కేటాయించడం జరిగిందన్నారు. ఎమ్మిగనూరులో మగ్గం వేసే 1800 మంది చేనేత కళాకారులు కుటుంబాలకు కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ 1800 మంది కూడా రానున్న రోజుల్లో అతి త్వరలోనే గతంలో లాగానే సొసైటీలు నిర్మించుకోబోతున్నామన్నారు. రాబోయే రోజుల్లో మన సొసైటీల ద్వారా టెక్స్టైల్ పార్కు లో 22 ఎకరాలలో 100 కోట్ల రూపాయలతో పైలట్ ప్రాజెక్టు మొదలు



పెట్టబోతున్నామన్నారు. తద్వారా కొత్త మగ్గాలు, ఫ్రేమ్ మగ్గాలు, లేటెస్ట్ మగ్గాలు తెప్పిస్తామన్నారు. కొత్త ఎక్విప్మెంట్తో, కొత్త రకంగా, కొత్త డిజైన్లతో ఎమ్మిగనూరు బ్రాండ్ తో మార్కెటింగ్ చేయనున్నామని తెలిపారు. చేనేతలకు బ్రహ్మాండంగా పని కల్పించడమే కాకుండా ఆర్థికంగా కూడా బలోపేతం చేసే విధంగా ఈ టెక్స్టైల్ పార్క్ ఉండబోతుందన్నారు. శివన్న నగర్ లో కట్టిన టిడ్కో ఇళ్లను చేనేత కళాకారులకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. పోతామన్నారు. టిడ్కో ప్రాంగణంలో ఒక్క ఎకరాలో వీవర్ శాల ను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. అదే విధంగా కొత్తగా మార్కెటింగ్ కూడా లింకప్ చేసే కార్యక్రమాన్ని కూడా చేయబోతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. మగ్గాలపై విద్యుత్ సబ్సిడీ, జీఎస్టీ మాఫీ వంటి సహాయాలతో చేనేత వర్గానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయి మద్దతు ఇస్తుందని తెలిపారు. ఇటీవల ఆత్మహత్య చేసుకున్న రెండు చేనేత కుటుంబాలకు తక్షణ సహాయంగా ఒక్కొక్కరికి 1.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని, అంతలోపు ఈ సమస్యను కలెక్టర్ గారి దృష్టికి తీసుకొని వెళ్లగా ఒక్కొక్కరికి 50 వేల రూపాయల చెక్కులను కలెక్టర్ గారు అందజేశారన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నుండి ఒక్క కుటుంబానికి 1.5 లక్షల ఆర్థిక సహాయం అందించనుందన్నారు. ఎమ్మిగనూరులో తాగునీటి సమస్యల పరిష్కారానికి గాజులదిన్నె ప్రాజెక్టు నుండి 24 గంటలు నీరు అందించనున్న టెండర్లు ఆమోదం పూర్తయ్యాయన్నారు. జిల్లాలో ముద్ర రుణాలు కింద చేనేత కార్మికులకు మంజూరు అయిన రూ. 83 లక్షల 50 వేలకు సంబంధించిన మెగా చెక్కును కలెక్టర్, ఎంఎల్ఏ అందచేశారు. అనంతరం 20 మంది సీనియర్ చేనేత కళాకారులకు కలెక్టర్, ఎంఎల్ఏ సన్మానం చేశారు. ముందుగా అక్కడే ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాలపై ఆర్గానిక్ ప్రింట్ కు సంబంధించిన స్టాల్ ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి, ఎల్ డి ఎం రామచంద్ర రావు, నాబార్డు డీడీఎం సుబ్బారెడ్డి, చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు నాగరాజ రావు, ఎమ్మిగనూరు చేనేత సొసైటీ ప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

# స్విమ్స్- సి.టి. సర్జరీ విభాగం వైద్యుల ఆధ్వర్యంలో రెండు సంక్లిష్టమైన శస్త్రచికిత్సలు విజయవంతం

**తిరుపతి ఆగస్టు 07:-** శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) సి.టి. సర్జరి విభాగం నందు సంక్లిష్టమైన ఆపరేషన్లను విజయవంతంగా నిర్వహించారని స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్ తెలియజేశారు. బాలయ్యపల్లి గ్రామం, బద్వేల్ మండలం, కడప జిల్లా, నుండి సుంకర రత్నం (26) గల పేషెంట్ ఎక్కువ ఆయాశంతో ఇబ్బంది పడుతూ, దగ్గితే రక్తం పడుతూ కొంచం సిరియస్ కండీషన్లో స్విమ్స్ హాస్పిటల్ కు 22.07.2025వ తేదిన సి.టి సర్జరీ విభాగం నందు అడ్మిట్ అవ్వడం జరిగింది. వైద్యులు పరీక్షలు నిర్వహించి ఇతనికి గుండెలో పెద్ద గడ్డ వున్నదని దీని వల్ల ఊపిరితిత్తుల రక్తనాళాలు మూసుకపోవడం జరిగిందని నిర్ధారించి, ఇతని గుండెలో వున్న గడ్డను తొలగించి మరియు ఊపిరితిత్తుల బ్లాక్ అయిన రక్తనాళాలను క్లియర్ చేయడం ద్వారా ఇప్పుడు పూర్తిగా కోలుకుని డిశ్చార్జ్ అవ్వడం జరిగింది. కొల్లబైలు గ్రామం. వై.ఎస్.ఆర్.కాలనీ, మదనపల్లి మండలం, అన్నమయ్య జిల్లా, నుండి ముడివేడు సోమశేఖర్ (50) గల పేషంట్ కు హార్ట్ సంబంధించిన సమస్యతో




ముందుగా మదనపల్లి మరియు హైదరాబాద్ హాస్పిటల్స్లో చూపించిన కూడ వారు ఆపరేషన్ చేయలేమని స్విమ్స్ కు రెఫర్ చేశారని, తరువాత స్విమ్స్ హాస్పిటల్ కు 28.06.2025వ తేదిన సి.టి. సర్జరీ విభాగం నందు అడ్మిట్ అవ్వడం జరిగింది. వైద్యులు పరీక్షలు నిర్వహించి ఇతనికి గుండెలో నాలుగు కవాటాలు డ్యామేజ్ కావడంతో ఆపరేషన్ ద్వారా రెండు కవాటాలు మార్చి మరో రెండు బాగుచేయడం జరిగిందని, ఇది చాలా అరుదైన మరియు క్లిష్టమైన ఆపరేషన్ గా స్విమ్స్ సి.టి. సర్జరీ విభాగపు వైద్యులు తెలిపారు. ఈ సంక్లిష్టమైన శస్త్రచికిత్సను స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా ఆర్.వి. కుమార్ నేతృత్వంలో డా సత్యవతి, మరియు అనస్థీషియా విభాగాధిపతి డా ఆలోక్ సమంత్ రే మరియు ఇతర సి.టి. సర్జరీ విభాగపు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. పేషెంట్ సుంకర రత్నం మరియు ముడివేడు సోమశేఖర్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఈ అరుదైన ఆపరేషన్ లను డా ఎన్.టి.ఆర్ వైద్య సేవ మరియు టి.టి.డి. ప్రాణదానం ట్రస్టు ద్వారా పూర్తిగా ఉచితంగా నిర్వహించడం జరిగిందని, మాకు ఆపరేషన్ కు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించిన ఎ.పి. ప్రభుత్వం డా ఎన్.టి.ఆర్ వైద్య సేవ మరియు టి.టి.డి. చైర్మన్ బి.ఆర్.నాయుడు కి, ఇ.ఓ. శ్యామల రావు కి, మరియు స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా. ఆర్.వి. కుమార్ కి వారి వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా. ఆర్.వి. కుమార్ మాట్లాడుతూ స్విమ్స్ లో ఇలాంటి సంక్లిష్ట ఆపరేషన్లను చేసేందుకు సహకరించిన సి.టి. సర్జరీ మరియు అనస్థీషియా విభాగాల వైద్య బృందానికి అభినందనలు తెలియజేశారు.

## చేనేత సమస్యలను పరిష్కరించాలి

**- నేతన్నను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి**



**జమ్మలమడుగు ఆగస్టు 07 :-** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోనే 10 శాతం జనాభా ఉన్న చేనేతలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించి నేతలను ఆదుకోవాలని ఆలిండియా రివర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి చంద్రమౌళి పేర్కొన్నారు ఈరోజు జాతీయ చేనేత దినోత్సవం కార్యక్రమంగా పట్టణంలోని మోరగుడి మూడు రోడ్ల వద్ద ఉన్న రామయ్య విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు అనంతరం చేనేత నాయకులతో కలిసి చేనేత సమస్యలపై ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మూడు రోడ్ల నుంచి ఆర్డిఓ కార్యాలయం వరకు నిర్వహించి అనంతరం ఆర్డిఓ కార్యాలయ ఏవో ఇక్బాల్ భాషాకు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా చేనేత నాయకులు మాట్లాడుతూ చేనేతలకు ఉచిత కరెంటు అందిస్తామన్నందుకు ధన్యవాదాలు తెలిపారు రాష్ట్రంలో అనేక మంది చేనేతలు పనులు లేక నేసిన వస్త్రాలకు గిట్టుబాటు జరగలేక ఇబ్బందులు పడుతున్నారని అప్పుల బాధలు తాళలేక రాష్ట్రంలో సుమారు 57 మంది ఆత్మహత్య చేసుకున్నారన్నారు ఇప్పటికైనా చేనేత కళాకారులకు ఎటువంటి పూఛీ లేకుండా ముద్రా రుణాలు బ్యాంకుల ద్వారా మంజూరు చేయాలని ప్రతి జిల్లా కేంద్రంలో ఎన్హెచ్డీసీ ద్వారా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ బజార్ ఏర్పాటు చేసి అందులో చేనేత మరియు చేతి వృత్తి కళాకారులు తయారుచేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ చేసుకునేందుకు వీలు కల్పించాలని నిలిచిపోయిన సిల్క్ రాయితీ పునరుద్ధరించాలని కోరారు ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు శివనారాయణ, జయశంకర్, పల్లా గోపాలకృష్ణ, రామచంద్రుడు అధిక సంఖ్యలో చేనేతల పాల్గొన్నారు.

## ఒంటిమిట్టలో జడ్పిటిసి కూటమి అభ్యర్థి విజయం తథ్యం




**రాజంపేట ఆగస్టు 07:-** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ సారథ్యం పేరుతో జిల్లాల పర్యటన చేస్తున్నారని ఇందులో భాగంగా ఈ నెల 10వ తారీఖున అన్నమయ్య జిల్లా రాయచోటికి వస్తున్నారు కావున కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల పార్లమెంటు ఇన్చార్జి పోతుకుంట రమేష్ నాయుడు పిలుపునిచ్చారు. రాజంపేట బిజెపి కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఒక సాధారణ కార్యకర్త రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికవ్వడం కార్యకర్తల్లో నూతన ఉత్తేజం నింపుతూ రాష్ట్ర పర్యటన చేస్తున్నటువంటి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు అన్నమయ్య జిల్లాలో కూడా బ్రహ్మరథం పట్టాలని కోరారు. మన జిల్లాలో ఒంటిమిట్ట జడ్పిటిసి ఉపఎన్నికకు కూటమి అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డి అధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమని జోష్యం చెప్పారు. ఒంటిమిట్టకు జాతీయస్థాయిలో ఒక గుర్తింపు తీసుకొచ్చిన ఘనత గత ఎన్డీఏ ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. ముఖ్యంగా అప్పటి దేవదాయ శాఖ మంత్రి మాణిక్యాలరావు ఒంటిమిట్టకు రాష్ట్ర హోదా కల్పించడం జరిగిందని అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు టీటీడీలో విలీనం చేసి పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహిస్తూ జాతీయ స్థాయిలో ఒంటిమిట్టకు ఒక గుర్తింపు తీసుకొచ్చారని ఈ ఘనత ఇండియా ప్రభుత్వానికి దక్కుతుందని కావున ఒంటిమిట్ట ప్రజలందరూ కూడా కూటమి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, బిజెపి రైల్వే కోడూరు అసెంబ్లీ కో కన్వీనర్ గాదెల శ్రీనివాసులు, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి పెనుగొండ రమణ, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి ఎన్ గిరీష్ పాల్గొన్నారు.

## నేడు జాతీయ చేనేత దినోత్సవం

**యాదాద్రి ఆగస్టు 07:** మన దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన కళలలో చేనేతరంగం ఒకటి. స్వాతంత్ర్యోద్యమంలో ప్రధాన భూమిక పోషించి, స్వాతంత్ర్య సమపార్జనకు ఒక సాధనంగా నిలిచింది. దేశంలో వ్యవసాయం తర్వాత రెండో అతిపెద్ద ఉపాధి రంగమైన చేనేత రంగంలో వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి దొరుకుతోంది. ఆ రంగంలో ఉన్న నేతన్నల ఆదాయం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతీ సంవత్సరం ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్స వంగా 2015 లో ప్రకటించింది. చేనేత కార్మికులకు జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెల్పుతున్న మోత్కూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు గూదే మదుసుదన్ యాదవ్.

# మంగళగిరిలో జాతీయ చేనేత దినోత్సవం జరుపుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నా...

**• చేనేత సోదరుల ఆదాయం రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం • చేనేతలకు ఇచ్చిన ప్రతిహామీ ఈ రోజు మేం నిలబెట్టుకున్నాం**

**• మంగళగిరిలో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది • ఒక్క మంగళగిరి నియోజకవర్గంలోనే 200 అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం • జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో సీఎం చంద్రబాబుతో కలిసి పాల్గొన్న మంత్రి లోకేష్**







**మంగళగిరి ఆగస్టు 07:-** మంగళగిరి నియోజకవర్గంలో జాతీయ చేనేత దినోత్సవం జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి ఆటోనగర్ లోని వీవర్ శాల వద్ద నిర్వహించిన 11వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో గౌరవ సీఎం చంద్రబాబు గారితో కలిసి మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ముందుగా వీవర్ శాలలో ఏర్పాటుచేసిన చేనేత ఉత్పత్తుల స్టాళ్లను, వీవర్ శాలలో మగ్గాలు, చేనేత వస్త్రాలను మంత్రి పరిశీలించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో 'జై చేనేత' అంటూ మంత్రి నారా లోకేష్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మంగళగిరి నియోజకవర్గంలో జాతీయ చేనేత దినోత్సవం జరుపుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నా. అందరూ చేనేతలను కార్మికులని అంటారు. కానీ చేనేత కార్మికులు పడుతున్న కష్టాలు నేను నేరుగా చూశాను. దారానికి రంగు దగ్గర నుంచి మగ్గాలపై చీర నేసే వరకు అహర్నిశలు శ్రమిస్తారు. అద్భుతమైన డిజైన్స్ రూపొందిస్తారు. అందుకే నేతన్నలందరినీ నేను చేనేత కళాకారులని ఈ సందర్భంగా పిలుస్తున్నాను. 2019లో 21 రోజుల ముందు టీడీపీ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చా. 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. కానీ మంగళగిరి పట్టణం నాకు ఆనాడు 7వేల మెజార్టీ ఇచ్చింది. ఆనాడే నిర్ణయించాను.. చేనేత సోదరులు నా సొంత కుటుంబ సభ్యులని. ఓడిపోయిన మొదటి రోజు బాధ, ఆవేదన కలిగింది. రెండో రోజు నుంచి ఆ బాధ, ఆవేదన నాలో కసి పెంచింది. ఐదేళ్లు ఇక్కడే పనిచేసి ప్రజలకు దగ్గర కావాలని నిర్ణయించుకున్నా. **చేనేత సోదరుల ఆదాయం రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం**

ప్రతిపక్షంలో ఉంటూ మంగళగిరి నియోజకవర్గ ప్రజల కోసం 26 సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. మంగళగిరిలో పద్మశాలీ సోదరులకు రెండు కులవృత్తులు ఉంటాయి. ఒకటి చేనేత, రెండోది స్వర్ణకార వృత్తి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చేనేత సోదరులను ప్రోత్సహించేందుకు 873 రాట్నాలు ఆనాడు ఉచితంగా అందించాం. కరోనా సమయంలో చేనేతలకు కావాల్సిన మందులు, ఆక్సిజన్ సిలిండర్లు అందించాం. చేనేతల ఇబ్బందులు స్వయంగా చూసి వీవర్ శాల ఏర్పాటుచేయడం జరిగింది. ఈ రోజు డిజైన్ ల దగ్గర నుంచి ఆధునిక మగ్గాలు, టాటా తనేరా సంస్థతో ఒప్పందం, మార్కెట్ లింకేజీ చేసి చేనేత సోదరులకు ఆదాయం 30 శాతం పెంచాం. కానీ నేను ఆనందంగా లేను. వారి ఆదాయం రెట్టింపు చేయాలనే లక్ష్యం పెట్టుకున్నాం. స్వర్ణకారుల కోసం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు లక్ష్మీ నరసింహ స్వర్ణకారుల సంక్షేమ సంఘం ఏర్పాటుచేశాం. వారికి ఆరోగ్య బీమా, మెరుగైన పనిముట్లు, ఆర్థికసాయం అందజేయడం జరిగింది. **మంగళగిరిని మా గుండెల్లో పెట్టుకున్నాం**

యువగళం పాదయాత్రలో ప్రొద్దుటూరు, ధర్మవరం, మంగళగిరి, ఉప్పాడలో నేను చేనేతలను నేరుగా కలుసుకున్నా. వారు పడుతున్న ఇబ్బందులు చూశా. చేనేత సోదరులను దత్తత తీసుకుంటున్నానని ఆనాడు చెప్పా. కొంతమంది ఎగతాళి చేశారు. కానీ నా ఆలోచన ఒక్కటే. చేనేత రంగాన్ని పెద్దఎత్తున ప్రోత్సహించాలి, వారి ఆదాయాన్ని రెట్టింపు చేయాలనే లక్ష్యంతో నేను దత్తత తీసుకుంటానని ఆనాడు చెప్పా. ప్రభుత్వ పథకాలతో పాటు డిజైన్లు, మోడరన్ కలర్స్, స్కిల్లింగ్, మార్కెట్ లింకేజీ, ప్రమోషన్.. ఇవన్నీ చాలా అవసరం. అందుకే నేను మంగళగిరి చేనేత కళాకారుల వస్త్రాలను పెద్దఎత్తున ప్రమోట్ చేస్తున్నాం. కుటుంబపరంగా మేం పెళ్లికి వెళితే అక్కడ మేం ఇచ్చే చీర కూడా మంగళగిరి చేనేత చీరనే. నేను ప్రధాని, ఇతర రాష్ట్ర, జాతీయ నేతలను కలిసినప్పుడు ఇచ్చేది మంగళగిరి చేనేత శాలువానే. బ్రాహ్మణి మంగళగిరి చేనేత చీర కట్టిన తర్వాత చాలా వైరల్ అయింది. ఒకే ఒక్క షాపులో, అదే రంగు చీర 98 మంది కొనుగోలు చేశారు. మంగళగిరిని మా గుండెల్లో పెట్టుకున్నాం. **గౌరవ సీఎం సహకారంతో చేనేతలకు ఇచ్చిన ప్రతిహామీ ఈ రోజు మేం నిలబెట్టుకున్నాం**

నేను యువగళంలో చేనేత సోదరులకు కొన్ని హామీలు ఇచ్చా. ఇంట్లో మగ్గాలు ఉంటే 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా ఇస్తామని చెప్పా. మరమగ్గాలు ఉంటే 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చా. కేంద్రం ఒప్పుకోకపోతే చేనేత వస్త్రాలపై జీఎస్టీ రిబేట్ ఇస్తామని చెప్పా. థ్రిఫ్ట్ ఫండ్ తిరిగి ఏర్పాటుచేస్తామని చెప్పా. చేనేత భరోసా కింద ప్రతి చేనేతకు ఏడాదికి రూ.25వేలు ఆర్థిక సాయం అందిస్తామని ఆనాడు హామీ ఇవ్వడం జరిగింది. స్వర్ణకారులకు ఎప్పుడూ లేనివిధంగా కార్పోరేషన్ ఏర్పాటుచేస్తామని చెప్పడం జరిగింది. గౌరవ సీఎం సహకారంతో ఇచ్చిన ప్రతిహామీ ఈ రోజు మేం నిలబెట్టుకున్నామని చేనేత సోదరులకు తెలియజేస్తున్నా. **మంగళగిరిలో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది**

2019 ఎన్నికల్లో 5300 ఓట్ల తేడాతో ఓడిపోయానని, 2024 ఎన్నికల్లో 53వేల ఓట్లతో గెలిపించాలని ఆనాడు నేను కోరా. 91,413 ఓట్ల మెజార్టీతో నన్ను గెలిపించారు. నాకు ఎంత ఎక్కువ మెజార్టీ ఇస్తే అంత బలమొస్తుందని చెప్పా. అవసరమైతే చంద్రబాబు , పవనన్నతో పోరాడి నియోజకవర్గానికి కావాల్సిన నిధులు తీసుకువస్తానని ఆనాడు హామీ ఇచ్చా. అందుకే ఇప్పుడు మంగళగిరిలో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది. రాష్ట్రం మొత్తం డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తుండగా మంగళగిరిలో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది. కేంద్రంలో ప్రధాని మోడీ , రాష్ట్రంలో సీఎం చంద్రబాబు , మంగళగిరి గల్లీల్లో మీ లోకేష్. దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న వారికి శాశ్వత ఇంటి పట్టాలు అందజేశాం. మంగళగిరి దయ వల్ల రాష్ట్రం మొత్తానికి ఒక జీవో వచ్చింది. మొదటి విడతలో వెయ్యి కోట్ల విలువైన భూమిని 3వేల కుటుంబాలకు గౌరవంగా బట్టలు, పసుపు, కుంకుమ పెట్టి పట్టాలు అందించాం. లబ్ధిదారుల నుంచి ఒక్క గ్లాస్ నీరు కూడా తాగలేదు. **ఒక్క మంగళగిరి నియోజకవర్గంలోనే 200 అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం**

చంద్రబాబు గారి సహకారంతో 31 కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తున్నాం. పీఎం సూర్యఘర్ కింద ఇప్పటికే వెయ్యి కనెక్షన్లు ఏర్పాటుచేశాం. 20 వేల లక్ష్యాన్ని త్వరలోనే చేరుకుని చంద్రబాబు కి కానుకగా అందిస్తాం. మోడల్ లైబ్రరీ పనులు జరుగుతున్నాయి. మంగళగిరి-తెనాలి రోడ్డు నిర్మించాం. నాలుగు లేన్ల రోడ్ పనులు కూడా త్వరలోనే ప్రారంభిస్తాం. మంగళగిరి పట్టణంలో మహాప్రస్థానం పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 100 స్మశానాలు అభివృద్ధి చేస్తున్నాం. విద్యాశాఖ మంత్రిగా నిడమర్రు ప్రభుత్వ పాఠశాలను లీప్ స్కూల్ గా అభివృద్ధి చేస్తున్నాం. దేశంలో ఎక్కడా లేనివిధంగా తయారుచేస్తున్నాం. 46 పార్కులు, స్మార్ట్ బస్ షెల్టర్స్, తాడేపల్లి వంతెన, వంద పడకల ఆసుపత్రి, తాడేపల్లి ఫ్లడ్ ప్రొటెక్షన్ వాల్, మోడల్ ఫిష్ మార్కెట్, మోడల్ రైతు బజార్, భూగర్భ డ్రైనేజ్, వాటర్, పవర్, గ్యాస్ ప్రాజెక్ట్, జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్, నిడమర్రు రైల్వేగేట్ దగ్గర బ్రిడ్జ్, ఎయిమ్స్, మంగళగిరి పానకాల లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం అభివృద్ధి చేస్తున్నాం. దేవాలయం వద్ద ఉచితంగా రెండు ఈవీ బస్సులను నడిపిస్తున్నాం. ఇలా 200 అభివృద్ధి కార్యక్రమాలు ఒక్క మంగళగిరి నియోజకవర్గంలో మీ ఆశీస్సులతో చేపట్టడం జరిగింది. ఇవన్నీ మేం చేయగలుగుతున్నాం అంటే మంగళగిరి ప్రజలు నాపైన, మా కుటుంబంపైన చూపించిన ప్రేమ. **మంగళగిరి నియోజకవర్గ పద్మశాలీ నాయకులకు రాష్ట్రస్థాయి గుర్తింపు ఇచ్చాం**

మంగళగిరి నియోజకవర్గంలో ఉన్న మా పద్మశాలీ నాయకులకు మీరు రాష్ట్రస్థాయి గుర్తింపు అందించారు. నందం అబద్దయ్య ని పద్మశాలీ కార్పోరేషన్ ఛైర్మన్ గా, తమ్మిశెట్టి జానకమ్మ ని టీటీడీ బోర్డు మెంబర్ గా, చిల్లపల్లి శ్రీనివాసరావు ని ఏపీఎస్ఎమ్ఐడీసీ ఛైర్మన్ గా నియమించాం. కందుల నాగార్జునను పద్మశాలీ కార్పోరేషన్ డైరెక్టర్ గా నియమించాం. ఇది ఎన్డీయే ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని పద్మశాలీలకు తెలియజేస్తున్నా. **ప్రగడ కోటయ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలని కోరుతున్నా**

చేనేత సంక్షేమం కోసం అహర్నిశలు పోరాడింది ప్రగడ కోటయ్య పద్మశాలీల గుండెల్లో ప్రగడ కోటయ్య గారు దేవుడిలాంటి వ్యక్తి. మా చేనేత కుటుంబం తరపున ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించాలని గౌరవ సీఎం గారిని కోరుతున్నా. అంతేకాకుండా టిడ్కో హౌసింగ్ లో 6 ఎకరాల్లో అభివృద్ధి చేస్తున్న పార్క్ కు ప్రగడ కోటయ్య గారి పేరు పెట్టాలని నిర్ణయించాం. ఆ పార్క్ లో ప్రగడ కోటయ్య గారి విగ్రహాన్ని కూడా ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు. అనంతరం మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా శ్రీకాకుళం నుంచి మొదలుకుని పొందూరు ఖద్దరు, ఉప్పాడ, మంగళగిరి, వెంకటగిరి వంటి ప్రాంతాల నుంచి పట్టు, నూలు దారాలతో తయారుచేసిన ఏపీ చిత్రపటాన్ని సీఎం చంద్రబాబు కి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత, హ్యాండ్లూమ్స్ అండ్ హ్యాండ్ క్రాఫ్ట్స్ గౌరవ సలహాదారు సుచిత్ర ఎల్లా, మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనూరాధ, టీడీపీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీడీపీ గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు , కొల్లి శేషుతదితరులు పాల్గొన్నారు.

# పి-4 విధానాన్ని అధికారులు ప్రత్యేక శ్రద్ధతో అమలు చేయాలి

**• జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**



**కడప ఆగస్టు 07:-** జిల్లాలో పీ-4 పథకానికి సంబంధించి నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం బంగారు కుటుంబాల మ్యాపింగ్,దత్తత ప్రక్రియను అధికారులు ప్రత్యేక శ్రద్ధతో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులకు సూచించారు. గురువారం రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో.. పలు అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక కాలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు జేసి అదితి సింగ్ తో కలసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి హాజరయ్యారు. వీసీ ద్వారా..రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కావేటి విజయానంద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పి 4 పాలసీ,గ్రామ సభలు అసెస్మెంట్ సర్వేలు, వంటి అంశాలపై జిల్లా కలెక్టర్లు చొరవ చూపాలన్నారు.పి 4 బంగారు కుటుంబాల దత్తత, మండలాల దత్తత,గ్రామాల దత్తత,ఆర్థిక అవసరాలు తీర్చే విధంగా యాక్షన్ ప్లాన్ తయారు చేయడం జరిగిందన్నారు.ఆగస్టు 15 తేదీ నాటికి 15లక్షల బంగారు కుటుంబాలు గుర్తించడానికి లక్ష్యంగా నిర్దేశించుకోగా ఇప్పటికీ 10.10 లక్షల బంగారు కుటుంబాలు, మార్గదర్శులను 1.12 లక్షలు గుర్తించి 67% పూర్తయిందని ఈ సందర్భంగా కలెక్టర్లకు అభినందనలు తెలిపారు. మిగిలి ఉన్న లక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేయాలన్నారు.ఎన్టీఆర్ బరోసా పెన్షన్, రెవెన్యూ సేవలు,వైద్య సేవలు,దేవాలయాలు సేవలువంటి ప్రభుత్వ పథకాలు సేవలపై ఐ వి ఆర్ ఎస్, ద్వారా ప్రజల నుంచి సేకరిస్తున్న ప్రజాస్పందనపై ఆయా జిల్లాల వారిగా సమీక్షలు చేసి పాజిటివ్ పర్సెప్షన్ పెంచాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు.జిల్లాలలో పారిశ్రామిక అభివృద్ధి కి అవరోధాలు రాకుండా అందుకు సంబంధించిన ఎన్ ఓ సిలు,ఇతర రెవెన్యూ అంశాలలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు.యూరియా పంపిణీ లో ఎక్కడా సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు.వీసి అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ....జిల్లాలో గ్రామసభల ద్వారా నిర్వహిస్తున్న అసెస్మెంట్ సర్వే త్వరతగతిన పూర్తి అవ్వాలన్నారు.డాక్యుమెంట్సు అప్లోడ్ పెండింగ్ లేకుండా చూడాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతతో అమలు చేస్తున్న జీరో పావర్టీ, పి 4 పాలసీ, బంగారుకుటుంబాలు, మార్గదర్శులు,గ్రామ సభలు వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో యూరియా లో పంపిణీ లో ఎక్కడా సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి రైతుల ఖాతాలో అన్నదాత సుఖీభవ పతక నగదు జమ కావాలని ఈ అంశంలో ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలన్నారు.ప్రభుత్వ పథకాలు సేవలు అందించడంలో ప్రజల నుంచి సానుకూలత పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ సేవలు సంతృప్త స్థాయిలో ప్రజలకు అందేలా అన్ని శాఖల జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ వో విశ్వేశ్వర నాయుడు,సీపీవో హాజరతయ్య,పరిశ్రమల శాఖ జిఎం చాంద్ బాషా, ఏపీఐఐసీ జెడ్ ఎం శ్రీనివాసమూర్తి, కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి, డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి, వ్యవసాయశాఖ జేడీ చంద్రబాబు, డబ్ల్యుఎస్ ఎస్ఈ ఏడు కొండలు,పర్యాటక శాఖ అధికారి సురేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై పోలీసు శాఖ అనుచిత వ్యాఖ్యలు సరికాదు: ఏపీయూడబ్ల్యూ జె

**కడప ఆగస్టు 07:-** నిత్యం ప్రజాసేవలో ఉండే జర్నలిస్టులపై కడప పోలీసు శాఖ అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని కడప జిల్లా ఏపీయూడబ్ల్యూ జె శాఖ స్పష్టం చేసింది. నల్లగొండువారిపల్లె ఘటనపై డీఐజీ వివరణను వక్రీకరించి వక్రబుద్ధితో, ఒక పార్టీకి వత్తాసు పలికేలా వార్తలు రాశారంటూ జర్నలిస్టుల ఆత్మ గౌరవాన్ని కించపరచడం సరికాదని యూనియన్ నేతలు అన్నారు. పోలీసులు పేర్కొంటున్న ప్రెస్‌మీట్‌లోని వ్యాఖ్యలను ఎవరూ వక్రీకరించలేదని, డీఐజీ కోయప్రవీణ్ మాట్లాడిన మాటలనే యదాతథంగా ప్రసారం చేశారని పేర్కొన్నారు. ఒక బాధ్యతాయుతమైన ఉన్నత పదవిలో ఉన్న అధికారి ఎవరూ కూడా పరుషపదజాలం ఉపయోగించడం ఏమాత్రం వాంఛనీయం కాదన్నారు. అదే అంశాన్ని మీడియాలో యధాతథంగా ప్రసారం చేయడం ఏవిధంగా తప్పవుతుందని ప్రశ్నించారు. మీడియా తన బాధ్యత తాను నిర్వర్తించిందని దానికి రాజకీయ పార్టీలకు జర్నలిస్టులను అంటగట్టడం సరికాదన్నారు. పోలీసు శాఖ విడుదల చేసిన ప్రెస్‌నోట్ సదరు జర్నలిస్టులకు ఇచ్చిన నోటీసుల్లో వాడిన పదజాలం ఆక్షేపణీయమన్నారు. విద్వేషాలను రెచ్చగొట్టి శాంతి భద్రతల సమస్య ఉత్పన్నమయ్యేలా టీవీ ప్రసారాలు ఉన్నాయంటూ అభాండాలు మోపడం తగదన్నారు. డీఐజీ కోయ ప్రవీణ్ వ్యాఖ్యలను వక్రీకరించడం మీడియా పని కాదన్నారు. ఏపీయూడబ్ల్యూ జె రాష్ట్ర నాయకుడు పి. రామసుబ్బారెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఎం. బాలక్రిష్ణారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సి.వెంకటరెడ్డిలు ఈ మేరకు ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు.

# ఉచిత ఇసుక పంపిణీ విధానాన్ని పారదర్శకంగా అమలు చేయండి: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

**కడప ఆగస్టు 07:-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇసుక పంపిణీ విధానాన్ని పారదర్శకంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.గురువారం స్థానిక కలెక్టరేట్లోని బోర్డు రూమ్ పాలనందు వర్షాకాలం నేపథ్యంలో ఇసుక లభ్యత , ఉచిత ఇసుక పంపిణీ తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తో కలసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ. వర్షాకాల సమయంలో ఇసుక సరఫరా పాయింట్లు నిర్వహించేఏజెన్సీ ల కార్యనిర్వాహక ఖర్చుల చెల్లింపు పై చర్చించారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రస్తుతం అమలులో ఉన్న రేట్లనే కొనసాగించడానికి నిర్ణయించామన్నారు అయితే, ఏటూరు పి అనంతపురంపూడికతీత (డిసిల్టేషన్ లకు సంబంధించి మరొకసారి పరిశీలించి కమిటీ ముందు నివేదికఅందించాలని అధికారులను ఆదేశించారు. సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉన్న ప్రజా ప్రయోజన వ్యాజ్యమునకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇచ్చిన నివేదికల ప్రకారము జిల్లాలో 2021-2024 మధ్య ఇసుక తవ్వకాలు జరిపిన 69 ప్రదేశాలకు గాను అప్పుడు ఇసుక తవ్వకాలునిర్వహించిన జై ప్రకాష్ వెంచర్స్ మరియు ప్రతిమా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ లకు సంజాయిషీ నోటీసులు జారీ చేయవలసినదిగా తీర్మానించారు. ప్రస్తుతం ఏర్పాటు చేయబడిన జిల్లా స్థాయి టాస్కోర్స్ నుబలోపేతం చేకూర్చే విధంగా మండల



స్థాయి టాస్కోర్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఇసుకపై వచ్చే ఆదాయ వ్యయాలను పర్యవేక్షించడానికి ఒక ఆడిటర్ ను నియమించేందుకు చర్యలు చేపట్టాల న్నారు. డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, గనులు భూగర్భ శాఖ డిడి శ్రీవెంకట సాయి,సంబదిత ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్వామినాథన్ సూచనలకు విలువేదీ?

ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ శతజయంతి జరుపుకుంటున్న వేళ ఆయన సూచించిన అనేక విషయాలను మననం చేసుకుని,వాటిని అనుసరించాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.దేశంలో వ్యవసాయం గుడ్డెద్దు చేల్లో పడ్డ చందంగా మారింది. విపరీతమైన రసాయన ఎరువుల వాడకం వల్ల భూసారం తగ్గుతోంది. మనుషుల్లో రోగాలకు కారణం అవుతోంది. ఎరువులన్నీ మనుషుల్లో నిక్షిప్తం అయి కొత్త రోగాలను కొని తెచ్చుకుంటున్నాం. క్యాన్సర్ లాంటి వ్యాధులను ఆహ్వానిస్తున్నాం. ఈ క్రమంలో వ్యవసాయాన్ని సేంద్రియం వైపు మళ్లించాలి. అలాగే రైతులకు అసవరమైన సేంద్రియ పద్దతులను అందుబాటులోకి తీసుకుని రావాలి. వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లకు హామీ ఇవ్వాలి. ప్రజలకు ఆహార ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకుని రావాలి. సేంద్రియ ఉత్పత్తులను విదేశాలకు విరివిగా ఎగుమతి చేసుకునేలా చేయాలి. ఇందుకు పాలకులు ప్రతినబూని పనులు చేపట్టాలి. వ్యవసాయాన్ని పండగ చేయాలంటే ఇవి మాత్రమే చేయాలి. అంతేగానీ కబుర్లు చెప్పడం మానాలి. దేశ ఆహార భద్రతకు కీలకమైన, వ్యవసాయ రంగాన్ని ప్రభావితం చేసిన వారిలో ప్రొఫెసర్ స్వామినాథన్ ఒకరు. స్వామినాథన్‌ను హరిత విప్లవ పితామహుడిగా పిలుస్తున్నాం. కాని ఆయన తరచుగా వ్యవసాయ రంగం అభివృద్ధికి, రైతుల అభివృద్ధికి సూచించిన సలహాలను విస్మరిస్తూ వచ్చాం. జాతీయ రైతు కమిషన్ చైర్మన్‌గా స్వామినాథన్ ప్రభుత్వాల ముందుంచిన నివేదికలు చాలా విలువైనవి. వాటిని అమలు చేస్తామని అంటున్న పాలకులు వాటి జోలికి పోవడం లేదు. ఊకదంపుడు ఉపన్యాసాలు, రుణమాఫీలు,రైతుబంధు వంటి పథకాలతో మభ్యపెడు తున్నారు. ఆయన 2005-2006 సంవత్సరాల్లో ప్రభుత్వం ముందుంచిన సమగ్ర జాతీయ రైతు కమిషన్ నివేదికలు పాలకుల పక్షపాత వైఖరిని బహిర్గతం చేశాయి. అనేకమంది రైతులు తమ ఆందోళనలో తరచూ స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని కోరుతున్నారు. విచ్చలవిడి రసాయనాల వాడకం, యంత్రాల వినియోగం వలన జరుగుతున్న నష్టాల్ని 1968 సైన్స్ కాంగ్రెస్ స్థాయిలోనే వివరించారు. స్వామినాథన్ రాజ్యసభ సభ్యుడిగా మహిళా రైతుల హక్కుల గురించి, పటిష్ట వ్యవసాయ రంగ అభివృద్ధి గురించి, సమగ్ర భూ, రైతు రక్షణ అంశాలతో ముడిపడిన సంస్కరణల విషయాల్ని ప్రస్తావించారు. మహిళా రైతులకు భూ వనరు, ప్రభుత్వ పథకాల విస్తరణకు తగిన చట్టాల్ని ప్రవేశ పెట్టిన ఘనత స్వామినాథన్‌ది. వ్యవసాయ సాంకేతికాల విస్తరణ, ఉత్పత్తి పరంగా ప్రభుత్వ పాత్ర పెరగాలని, ప్రభుత్వేతర సంస్థల ద్వారా రైతులకివ్వబడే సాంకేతికాల పరంగా, నియంత్రణ జరగాలని చట్ట సభలో వ్యక్తపరిచారు. ముఖ్యంగా కృత్రిమ జన్యు మార్పిడి ద్వారా జరిగిన సాంకేతికాల్ని విశ్లేషించి, పరిశోధించకుండా విస్తరింప చేయ కూడదని చెప్పారు. స్వామి నాథన్ తన 98 ఏళ్ల జీవితంలో అనేక వైవిధ్యమైన విజయాలను అందుకున్నారు. అదే సమయంలో అసంబద్ధ విమర్శలనూ ఎదుర్కొన్నారు. స్వామినాథన్ దేశ ముఖ్య ఆహార పంటలైన గోధుమ, వరి వంటి వ్యవసాయాల్ని మలుపు తిప్పారు. స్వామినాథన్ తన కుటుంబ నేపథ్యమైన వైద్య వృత్తిని చేపట్టకుండా కీలకమైన వ్యవసాయ రంగాన్ని ఎన్నుకోవటమే దేశీయ వ్యవసాయంపై ఆయనకున్న ఆసక్తిని గుర్తించాలి. వ్యవసాయ-జన్యు శాస్త్రవేత్తగా నైపుణ్యత పొందటమే గాకుండా దేశీయ వ్యవసాయానికి విలువైన సూచనలు చేశారు. ప్రఖ్యాత విదేశీ సంస్థల్లో, గుర్తింపు పొందిన శాస్త్రవేత్తల నేతృత్వంలో ఐరోపాలో పని చేసి, అక్కడే ఉండకుండా భారతదేశం రావటమే స్వామినాథన్ దేశభక్తికి నిదర్శనం. ఆయన దేశ ఉన్నత వ్యవసాయ పరిశోధనా మండలి నిర్దేశకుడిగా ఎదగటం విలువైన విషయం. కేంద్ర ప్రభుత్వ ముఖ్య వ్యవసాయ సలహాదారుగా ప్రముఖ పాత్ర వహించారు. దేశ ఆహార భద్రతకు కీలకమైన గోధుమ పంట సాగును మలుపు తిప్పేందుకు కృషి చేసి ఎందరో శాస్త్రవేత్తల్ని, విద్యావేత్తల్ని తయారుచేశారు. సమాంత రంగా ఆసియా దేశాల మూల వరి వంగడాల ప్రభావాలతో మార్చ బడిన వారి వ్యవసాయాన్ని మలుపు తిప్పారు. ఫలితంగా 1980-85 నాటికి దేశంలో తిండిగింజల ఉత్పత్తి ఐదు రెట్లు పెరిగింది. సమాంతరంగా వివిధ ఆహార పంటలు, వ్యవసాయ ఉప వృత్తుల ఉన్నతికి తగిన మానవ వనరును రూపొందించగలిగిన సంస్థలెన్నో ఏర్పడ్డాయి. అనేక ఆసియా, ఆఫ్రికా దేశాల వ్యవసాయ పరిశోధ నారంగ ప్రగతికి తోడ్పడ్డారు. చైనా, వియత్నాం, ఆఫ్ఘనిస్థాన్, మయన్మార్ వంటి దేశాల పరిశోధనా రంగ ప్రగతికి తోడ్పాటు నిచ్చారు. చైనా నెలకొల్పిన వ్యవసాయ వ్యవస్థ ప్రత్యేకతను గుర్తించారు. స్వామినాథన్‌ను అనేక విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్లతో సత్కరించాయి. అలానే, అనేక సంస్థలు, వ్యక్తులు పురస్కాలిచ్చారు. ముఖ్యంగా ఐక్యరాజ్యసమితి ద్వారా ఆయన మొదటి 'ప్రపంచ ఆహార పురస్కారం' పొందటం విశేషం. మరణానంతరం భారత రత్న కూడా ఇచ్చారు. భారతదేశం హరిత విప్లవ వరవడిలో నష్టపోయిన, స్థానిక చిరుధాన్య పంటల అభివృద్ధికి తన సంస్థ ద్వారా కృషి సల్పారు. అలానే వ్యవసాయ అనుబంధ వృత్తిగా ఉన్న మత్స్యకారులు అభివృద్ధికి తగిన పథకాలను రూపొందించి దక్షిణ భారతదేశ తీర ప్రాంతంలో పరిశోధనలు, విస్తరణ కార్యక్రమాలు నిర్వహించారు. మడ అడవుల్ని రక్షించి జలజీవాల మనుగడను కాపాడే పథకాలను అమలు చేశారు. ఆహార భద్రత పథకాల అమలు విషయంలో ప్రభుత్వాల ఆచరణ అంశాలను విశ్లేషించగల శాఖల్ని నిర్వహించారు. జీవిత చివరి దశలో జాతీయ రైతు కమిషన్ బాధ్యుడిగా, భారతదేశ రైతులకు తగిన సంస్కరణలను ముఖ్యంగా ఆదివాసీలకు, చిన్న సన్నకారు వృత్తిదారుల అభివృద్ధికి తగిన విధంగా సూచనలివ్వటం గర్వించదగిన విషయమని చెప్పుకొన్నారు. అఖిల భారత కిసాన్ సభ నాయకులతో కలిసి, తను ఆశించిన ప్రభుత్వాల వైఖరిలో రావాల్సిన మార్పుల్ని వ్యక్తపరిచారు. పరోక్షంగా భూసారం, పర్యావరణం కాపాడబడాలంటే, దున్నే వారికే భూమి, సాగునీటి వనరు ఉండాలని వివరించారు. పంట భూములు వ్యవసాయేతర రంగాలకు, సంస్థలకు మరల్చకూడదని సూచించారు. వ్యవసాయ రక్షణకు ప్రత్యేక వ్యవసాయ మండళ్లను రూపొందించాలని సూచించారు. ఇవన్నీ ఎంతో విలువైన సమాచార భాండాగారంగా గుర్తించి అమలు చేయాలి. దేశీయ వ్యవసాయాన్ని పరుగులు పెట్టించి, రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడం, ప్రజలకు ఆహారధాన్యాలను అందించడమే స్వామినాథన్‌కు మనమిచ్చే నిజమైనా నివాళి అని గుర్తించాలి.

# జస్టిస్ యశ్వంత్‌వర్మకు చుక్కెదురు

**● పిటిషన్‌ను కొటటేసిన సుప్రీం ధర్మాసనం ● పార్లమెంట్‌లో అభిసంసనకు మార్గం సుగమం**

**న్యూఢిల్లీ,ఆగస్ట్7:** అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌వర్మకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. తనపై నిర్వహించిన అంతర్గత దర్యాప్తు నివేదికను సవాలు చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టేసింది. తాజాగా సుప్రీంకోర్టు నిర్ణయంతో పార్లమెంట్‌లో ఆయనపై అభిశంసన చేపట్టేందుకు మార్గం సుగమమైంది. జస్టిస్ వర్మను విధుల నుంచి తొలగించాలని నాటి సీజేఐ సంజీవ్‌ఖన్నా రాష్ట్రపతి, ప్రధానికి సిఫార్స్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా జస్టిస్ వర్మ పిటిషన్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా, ఏజీ మాషితో కూడిన ధర్మాసనం వాదనలు విన్నది. అనంతరం జస్టిస్ వర్మ పిటిషన్‌ను సమర్థించలేమని తేల్చిచెప్పింది. తన ఇంట్లో భారీ మొత్తంలో లెక్కలో లేని సొమ్ము బయట పడిన కేసులో భారీ మొత్తంలో నగదు బయటపడటంతో ఆయన్ను తొలగించాలని సదరు నివేదిక సిఫార్సు చేసిన విషయం తెలిసిందే. జస్టిస్ వర్మ పక్షాన వాదనలు వినిపించేందుకు సీనియర్ న్యాయవాదులు



కపిల్ సిబల్, ముకుల్ రోహత్గి హాజరయ్యారు. ఆయన అంతర్గత కమిటీ- విచారణలో పాల్గొన్న తీరు, ఆ తర్వాత అసలు కమిటీ సామర్థ్యాన్ని ప్రశ్నించడాన్ని తాము పరిగణనలోకి తీసుకొన్నట్లు- పేర్కొంది. ఆయన రిట్ పిటిషనే విచారణకు అనర్హమని తేల్చింది. నాటి చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా, ఆయన ఏర్పాటు-చేసిన అంతర్గత కమిటీ ఒక్క ఫొటోలు, వీడియోల అప్‌లోడ్ విషయంలో తప్పించి.. మిగిలిన అంశాల్లో చట్టాన్ని పూర్తిగా అనుసరించారని తేల్చిచెప్పింది. ఇక ఫొటోలు, వీడియోల విషయాన్ని జస్టిస్ వర్మ పిటిషన్ అభ్యంతరం చెప్పకపోవడంతో.. దానిని పట్టించుకోమని బెంచ్ పేర్కొంది. ఇక అదే సమయంలో జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ న్యాయవాది మాథ్యూ దాఖలు చేసిన ఓ రిట్ పిటిషన్‌ను కూడా కొట్టేసింది. ఈ ఏడాది మార్చి 14న ఢిల్లీలోని జస్టిస్ యశ్వంత్‌వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చోటుచేసుకోగా.. ఈ ఘటనలో భారీ మొత్తంలో కాలిన నోట్ల కట్టలు బయటపడటం కలకలం రేపింది. ఈ ఘటన అనంతరం మార్చి 28న సుప్రీంకోర్టు కొలీజియం జస్టిస్ యశ్వంత్‌వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసి.. ఆయనకు ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించొద్దని సూచించింది. నోట్ల కట్టల ఘటనపై సుప్రీంకోర్టు ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని నియమించింది. ఈ కమిటీ- దీనిపై విచారణ జరిపి నివేదిక సమర్పించింది. అందులో.. డబ్బు బయటపడిన మాట వాస్తవమేనని నిర్ధరించింది. ఆ సొమ్ములున్న స్టోర్‌రూమ్ నియంత్రణ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జస్టిస్ వర్మ లేదా అతని కుటుంబసభ్యుల అధీనంలోనే ఉందని పేర్కొంది. దీనికి సంబంధించి బలమైన ఆధారాలు ఉన్నట్లు- వెల్లడించింది. అసలు ఈ నోట్లను జస్టిస్ వర్మ లేదా ఆయన కుటుం-బసభ్యుల స్టోర్‌రూమ్‌లో ఉంచడం అనుమానాస్పదంగా ఉందని అభిప్రాయపడింది. కాలిపోయిన నోట్లు చిన్న నోట్లు లేదా తక్కువ మొత్తం కాదని వెల్లడించింది. అలహాబాద్ హైకోర్టు జస్టిస్‌గా ఉన్న వర్మను విధుల నుంచి తొలగించడానికి ఈ ఆధారాలు సరిపోతాయని కమిటీ అభిప్రాయపడింది.

# మనమూ తగ్గేదేలే అనాల్సిందే

**● అమెరికా దిగుమతులపై 50 శాతం సుంకాలు విధించాల్సిందే**

**● కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ వెల్లడి**



**న్యూఢిల్లీ,ఆగస్ట్7:** భారత్‌పై ట్రంప్ 50 శాతం సుంకం విధించారు. ఆగస్టు 27 నుంచి కొత్త టారిఫ్ అమల్లోకి రానుంది. కొత్త టారిఫ్ కారణంగా పలు రంగాలు ఘోరంగా దెబ్బతినే సూచనలు కనిపిస్తున్నాయి. మొట్టమొదటిగా వస్త్రాలు, ఆటో రంగం, సముద్ర ఫుడ్‌పై తీవ్ర ప్రభావం పడనుంది. తాజాగా ట్రంప్ టారిఫ్‌పై కాంగ్రెస్ ఎంపీ శశథరూర్ స్పందించారు. ట్రంప్ విధించిన సుంకాలకు భారత్ కూడా ప్రతీకారం తీర్చుకోవాలని సూచించారు. అమెరికాతో చర్చలు ఫలించకపోతే అమెరికా దిగుమతులపై కూడా 50 శాతం సుంకాలు విధించాలని.. అప్పుడే ట్రంప్ దిగొస్తారని పేర్కొన్నారు. అయినా మనపై ట్రంప్ ఎందుకు అంత కోపంగా ఉన్నారో తెలియడం లేదన్నారు. చైనాకు 90 రోజులు గడువు ఇచ్చారని.. మనకు మాత్రం 21 రోజులు మాత్రమే ఇచ్చారని గుర్తుచేశారు. మనం కూడా 50 శాతం సుంకం విధిస్తేనే దారిలోకి వస్తారని పేర్కొన్నారు. భారతదేశం ప్రస్తుతం అమెరికా దిగుమతులపై 17 శాతం సుంకాలను విధిస్తోందని.. దానిని 50 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. మీరు చేస్తే.. మేము చేస్తామన్న ధోరణిలో బెదిరించాలన్నారు. రష్యా దగ్గర చమురు తక్కువగా దొరుకుతుంది కాబట్టే భారత్ కొనుగోలు చేస్తుందని చెప్పుకొచ్చారు. ఏ దేశమైనా అదే పని చేస్తుందన్నారు. ఏ ప్రభుత్వమైనా అన్నదాతలకు నష్టం కలిగించే చర్యలకు పూనుకో కూడదని శశిథరూర్ సూచించారు. భారత్‌పై ట్రంప్ తొలుత 25 శాతం సుంకం విధించారు. అనంతరం రష్యాతో సంబంధం పెట్టు-కున్నందుకు జరిమానాగా మరో 25 శాతం సుంకం విధిస్తున్నట్లు- ట్రంప్ హెచ్చరించారు. ఆగస్టు 27 నుంచి అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. అయితే దీన్ని అన్యాయంగా విదేశాంగ శాఖ పేర్కొంది. ఇదిలా ఉంటే అమెరికా బృందం ఈనెలలో భారత్‌లో పర్యటించనుంది. అప్పుడైనా అమెరికాలో మార్పు వస్తుందేమో చూడాలి.

# వైపరీత్యాల సుడిలో దేవభూమి

దేవభూమిగా పేరు పొందిన ఉత్తరాఖండ్ తదితర రాష్ట్రాలు వైపరీత్య వలయాలుగా మారడం శోచనీయం. హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో ఆకస్మిక వరదల ప్రళయం జనజీవనాన్ని అతలాకుతలం చేస్తోంది. ఉత్తరాఖండ్‌లో మెరుపు వరదలు, క్లౌడ్ బరస్ట్‌ల విపత్తుతో కేరళకు చెందిన 28 మంది పర్యాటకుల బృందం గల్లంతైంది. వీరిలో 20 మంది మహారాష్ట్రలో స్థిరపడిన వారు కాగా, మిగిలిన 8 మంది కేరళలోని వివిధ జిల్లాలకు చెందిన వారుగా గుర్తించారు. ఉత్తరాఖండ్‌లో నాలుగు జాతీయ రహదారులతో సహా 617 రోడ్లు ధ్వంసమయ్యాయి. 130 మందికి పైగా ప్రజలను సహాయక బృందాలు రక్షించాయి. కొండచరియలు విరిగిపడుతున్నాయి. ధరాలీ గ్రామమే వరదలకు కొట్టుకుపోయింది. మరో గ్రామం సుకీ జలమయమైంది. హిమాచల్‌లో ఎడతెరిపి లేని వర్షాల కారణంగా కిన్నౌర్ జిల్లాలో భారీ వరదలు సంభవించడంతో కైలాస్ యాత్ర ట్రెక్కింగ్ మార్గంలో వందలాది మంది యాత్రికులు వరదల్లో చిక్కుకున్నారు. ఐటిబిపి సిబ్బంది స్పందించి 413 మంది యాత్రికులను కాపాడగలిగింది. ఈ విధంగా ఏటా ఈశాన్య భారతంలో జలప్రళయం సంభవించడం, కొండచరియలు విరిగిపడడం, గ్రామాలు నేలమట్టం కావడం తరచుగా జరుగుతోంది. పర్యాటక ప్రాంతాలకు ప్రసిద్ధి చెందిన ఈశాన్య భారతంలో టూరిజం అభివృద్ధి చెంది ఆదాయం బాగా వస్తున్నా పొంచి ఉన్న విపత్తుల నివారణ ప్రణాళికలపై ఆయా ప్రభుత్వాలు శ్రద్ధ చూపించడం లేదు. మూడేళ్ల క్రితం భారీ వర్షాలకు ఈశాన్య రాష్ట్రాల్లో 125 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు కొన్ని వేల మంది ప్రాణాలు కోల్పోయే సరికి పాలనా యంత్రాంగాలు కళ్లు తెరిచి లబోదిబోమనడం తప్ప ఈ వైపరీత్యాలను ఎలా నివారించగలమో అన్న ప్రయత్నాలు



సరిగ్గా జరగడం లేదు.2013 లో కేదార్‌నాథ్ విషాద సంఘటన నుంచి దేశం సరైన గుణపాఠం నేర్చుకోవడం లేదనిపిస్తోంది. ఆనాడు వేలాది గ్రామాలు వరదల్లో దెబ్బతిన్నాయి. 5000 మంది గల్లంతయ్యారు. క్రమబద్ధం లేకుండా సాగే రియల్ ఎస్టేట్ నిర్మాణాలు విధ్వంసాన్ని మరింత తీవ్రం చేశాయి. 2021లో హిమనదీయ సరస్సు విస్ఫోటనంతో వరద ప్రళయం సంభవించి చమోలీ ప్రాంతాన్ని నాశనం చేసింది. అలాగే జోషిమఠ్ విధ్వంసం ప్రళయం సృష్టించింది. టూరిస్టులను ఆకర్షించడానికి నదీ తీర ప్రాంతాల్లో విలాసవంతమైన విల్లాల నిర్మాణం యథేచ్ఛగా సాగుతోంది. ప్రకృతిపరంగా కొన్ని వైపరీత్యాలు జరుగుతుండగా, మానవ కల్పిత చర్యల వల్ల అంతకన్నా ఎక్కువగానే నష్టం జరుగుతోంది. ఈశాన్య రాష్ట్రాల్లో పెరుగుతున్న జనాభాకు తగ్గట్టు మౌలిక సదుపాయాల అభివృద్ధి జరగకపోవడం ప్రధాన లోపం.సౌకర్యాల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మధ్య నెలకొన్న సంక్లిష్టతపై చర్చలు జరుగుతున్నాయి. ఈ రాష్ట్రాల్లో శాస్త్రీయ విశ్లేషణ అనుసరించి నిర్మాణాలు చేపట్టడం అవసరం. హిమాలయ పర్వత ప్రాంతాల్లో ప్రాజెక్టుల నిర్మాణాలతో అత్యధిక సంఖ్యలో చెట్లను కూల్చి వేస్తున్నారు. 2015 నుంచి 2018 మధ్య కాలంలో 10.76 మిలియన్ చెట్లను కూల్చివేశారు. అరుణాచల్‌లోని భారీ డిబాంగ్ డ్యామ్ నిర్మాణం కోసం 2.7 లక్షల చెట్లను కూల్చివేశారు. డెహ్రాడూన్‌లో ప్రాజెక్టుల కోసం 11,000 చెట్లను కూల్చివేయడానికి ప్రభుత్వ వర్గాలు సిద్ధం కాగా, సుప్రీం కోర్టు అడ్డుచక్రం వేసింది. కొండలను తొలిచి సొరంగాలు నిర్మిస్తున్నారు. రోడ్లు, రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలు ఒక ప్రణాళిక లేకుండా సాగే కొండ క్వారీ పనులు ఇవన్నీ కొండచరియలు విరిగిపడడానికి కారణమవుతున్నాయని జిఎస్ఐ అధ్యయనం పేర్కొంది.గత ఏడాది నైరుతి పవనాల ప్రభావంతో సిక్కిం, అసోం, మణిపూర్, అరుణాచల్‌ప్రదేశ్, త్రిపుర, మిజోరాం, నాగాలాండ్, మేఘాలయాల్లో కుంభవృష్టి సంభవించి ఎక్కడికక్కడ కొండచరియలు విరిగిపడ్డాయి. వేలాది మంది నిర్వాసితులయ్యారు. 34 మంది ప్రాణాలు కోల్పోయారు. అసోంలోని 19 జిల్లాల్లో మూడు లక్షల మంది వరకు వరద బాధితులయ్యారు. ఉత్తరాఖండ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వైపరీత్యాల నివారణకు బడ్జెట్‌లో మూడోవంతు వెచ్చిస్తోంది. అయినా సరైన ప్రణాళికలు ఆచరణలోకి రావడం లేదు. హిమాలయ పర్వత ప్రాంతాల్లో నేల క్షీణించి కోతకు గురికావడం. జోషిమఠ్, ఉత్తరాఖండ్ ప్రాంతాల్లో విపరీత పరిణామాలు సంభవించడం చర్చనీయాంశం అవుతున్నాయి. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జిఎస్ఐ) ఈ కొండచరియల ప్రమాదాలపై 2020లో అధ్యయనం నిర్వహించింది.దేశంలోని 16 రాష్ట్రాలు, హిమాలయ రీజియన్‌లోని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు, ఈశాన్యంలోని హిమాలయ పర్వత దిగువ భాగాలు, పశ్చిమ కనుమలు ఇవన్నీ కొండచరియలు అకస్మాత్తుగా విరిగిపడడానికి కారణమవుతున్నాయని జిఎస్ఐ తన నివేదికలో హెచ్చరించింది. అలాగే కొండచరియలు విరిగిపడడానికి ఉత్తరాఖండ్ 51 శాతం అనువైన ప్రాంతంగా వాడియా ఇన్‌స్టిట్యూట్ అధ్యయనంలో తేలింది. ప్రపంచంలోనే భూకంపాలు సంభవించే ఆరో ప్రాంతంగా ఈశాన్య ప్రాంతం రికార్డుకెక్కింది. ఈ ప్రాంతాల్లో ఆరు నెలలపాటు భారీగా వర్షాలు కురుస్తుంటాయి. కొండచరియల ముప్పు తప్పించడానికి నిర్మాణాత్మక ఇంజినీరింగ్ పనులు చేపట్టడం అవసరమని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సూచిస్తోంది. కొండచరియలు విరిగిపడే ప్రాంతాలను గుర్తించి వాటిని నివారించడానికి, తగిన మౌలిక సౌకర్యాలు కల్పించడానికి 'నేషనల్ ల్యాండ్ స్లైడ్ ససెప్టిబిలిటీ మేపింగ్' ప్రక్రియను అమలు చేయవలసి ఉంటుందని జిఎస్ఐ సూచిస్తోంది.

# రాజస్థాన్ రాయల్స్‌తో సంజూ శాంసన్ తెగదెంపులు




ఐపీఎల్ 2025 ముగిసినప్పటి నుంచి సంజూ శాంసన్ పేరు చర్చనీయాంశంగా మారింది. అతడు 2015 నుంచి రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడుతున్న ఈ ప్లేయర్.. వచ్చే సీజన్‌లో కొత్త జెర్సీలో కనిపించనున్నాడి ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా అతడు చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి చేరతాడని వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా మరో విషయం వెలుగులోకి వచ్చింది. తనను జట్టు నుంచి రిలీజ్ చేయాలని సంజూ శాంసన్‌ను రాజస్థాన్ రాయల్స్‌ను కోరినట్లు క్రిక్‌బజ్ నివేదించింది. దీంతో అతడికి, రాజస్థాన్‌కు మధ్య తీవ్రమైన విభేధాలు తలెత్తినట్లు స్పష్టమవుతోంది.ఐపీఎల్ 2025 సందర్భంగా రాజస్థాన్ రాయల్స్, సంజూ శాంసన్ మధ్య తీవ్రస్థాయిలో విభేదాలు తలెత్తినట్లు తెలుస్తోంది. కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు నుంచి వచ్చిన తర్వాత 2015లో సంజూ.. రాజస్థాన్ రాయల్స్‌లో చేరాడు. అప్పటి నుంచి ఇదే జట్టులో కొనసాగుతున్నాడు. టీనేజ్ ప్లేయర్‌గా జట్టులోకి వచ్చిన అతడు.. కెప్టెన్ అయ్యాడు. కానీ గత సీజన్‌లో మేనేజ్‌మంట్ తీరుపట్ల అతడు హర్ట్ అయినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఓపెనింగ్ ప్లేస్ విషయంలోనూ వివాదాలు తలెత్తినట్లు సమాచారం. వైభవ్ సూర్యవంశీ, యశస్వి జైశ్వాల్‌లు ఓపెనర్‌లుగా సెట్ కావడంతో సంజూ వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు రావాల్సి వచ్చింది. ఇదే అతడు ఆర్ట్ అయ్యేందుకు కారణమా అంటే స్పష్టత లేదు. ఇక హెడ్‌కోచ్ రాహుల్ ద్రవిడ్‌తో సైతం అతడికి పొసగడం లేదని సమాచారం.కొన్ని రోజులుగా సంజూ శాంసన్.. సీఎస్కే మధ్య చర్చలు జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. సంజూ ఫ్యామిలీ అయితే ఏకంగా వచ్చే సీజన్‌లో అతడు రాజస్థాన్ రాయల్స్‌తో ఆడబోడని చెప్పేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తనను రిలీజ్ చేయలని అతడు రాజస్థాన్ రాయల్స్‌ను కోరినట్లు తెలుస్తోంది.అయితే ఐపీఎల్ 2025 వేలానికి ముందు రాజస్థాన్ రాయల్స్ రూ.18 కోట్లకు సంజూను రిటైన్ చేసుకుంది. 2027 సీజన్ వరకు ఈ ఒప్పందం కొనసాగుతోంది. ఒకవేళ అగ్రిమెంట్ బ్రేక్ చేయాలంటే ఫ్రాంఛైజీ అంగీకారం తప్పనిసరి. సంజూనే జట్టును వీడాలని భావిస్తున్నందున.. ప్రస్తుతం ఉన్న అవకాశాలపై ఆ ఫ్రాంఛైజీ దృష్టిసారించింది! ఇందులో భాగంగా సీఎస్కే సహా పలు ఇతర ఫ్రాంఛైజీలతో సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. అయితే కేవలం వన్ వే ట్రేడ్ ద్వారా సంజూను ఇచ్చేందుకు రాజస్థాన్ ఆసక్తి చూపించడం లేదట. బదులుగా ఆటగాడిని రీప్లేస్ చేయాలని చూస్తోందట. అందుకే డీల్ ఆలస్యం అవుతోందని సమాచారం. మరి సంజూ విషయంలో రాజస్థాన్ రాయల్స్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది తేలాల్సి ఉంది.

# భారత్‌కు బుమ్రా ఎన్నో గొప్ప విజయాలను అందించాడు

## • బుమ్రా వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌పై ట్రోలింగ్ : హర్షా భోగ్లే

వరల్డ్ నెంబర్ వన్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా పై నెట్టింట ట్రోలింగ్ జరుగుతోంది. ముఖ్యంగా అండర్సన్ – టెండూల్కర్ ట్రోఫీలో బుమ్రా రెండు మ్యాచ్‌లకు రెస్ట్ తీసుకోవడంపై నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. దానికి తోడు ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లో బుమ్రా ఆడిన మూడు టెస్టుల్లో భారత్ రెండు ఓడిపోయింది. ఒకదాంట్లో ఫలితం రాలేదు. బుమ్రా రెస్ట్ తీసుకున్న రెండు టెస్ట్లోనూ టీమిండియా విజయం సాధించింది.ఇదే విషయమై సోషల్ మీడియాలో కొందరు బుమ్రాని టార్గెట్ చేస్తూ వచ్చారు. దాంతో కామెంటేటర్ హర్షా భోగ్లే నెటిజన్లపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. భారత క్రికెట్ చరిత్రలో అత్యుత్తమ పేసర్లలో బుమ్రా ఒకడని, ఇలాంటి విమర్శలు అన్నీ దాటుకుని వచ్చాడని హర్షా గుర్తు చేశాడు. అలాంటి ఆటగాడిని ట్రోల్ చేయడం అంటే అజ్ఞానమే అంటూ గట్టిగా వాయించేశాడు. అభినందించకపోయినా ఇలా చేయడం కరెక్ట్ కాదన్నాడు."నిజంగా? బుమ్రాని ట్రోల్ చేస్తున్నావా? నువ్వు వాళ్లల్లో ఒకడివి కాకపోతే మంచిదే. అయితే వాళ్లలో ఒకడివే అయితే.. బుమ్రా అవడానికి ఎంత కష్టాన్ని, త్యాగాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందో నీకు ఎలాంటి అవగాహన లేదని చెప్పొచ్చు. ఇంకా.. అతను ఎంత గొప్ప మ్యాచ్ విన్నరో నీకు అర్థం కానట్టే. అతను భారతదేశానికి అత్యుత్తమ విజయాలు అందించిన బౌలర్లలో ఒకడు. నిజానికి మిగతా బౌలర్ల కన్నా దాదాపు ఎక్కువ ఓవర్లే వేశాడు" అంటూ ఎక్స్ వేదికగా హర్షా భోగ్లే పోస్ట్ చేశాడు.హర్షా భోగ్లే పోస్ట్ కింద ఓ నెటిజన్ రిప్లయ్ ఇచ్చాడు. మేమేమీ ట్రోల్ చేయడం లేదు. వర్క్ లోడ్ మేనేజ్‌మెంట్ గురించి మాత్రమే ప్రశ్నిస్తున్నాము. అది కూడా తప్పనే అంటారా? అని ప్రశ్నించాడు. దానికి హర్షా రిప్లయ్ ఇస్తూ.. 'కాదు, అది మంచిదే. అయితే గుర్తుంచుకోవాల్సింది ఏంటంటే.. ప్రతీ శరీరం వేరుగా ఉంటుంది. అన్ని సమస్యలకు ఒకటే పరిష్కారం చూపలేము కదా' అని రిప్లయ్ ఇచ్చాడు. అండర్సన్ – టెండూల్కర్ ట్రోఫీలో జస్ప్రీత్ బుమ్రా మూడు మ్యాచ్ లలో ఐదు ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఈ సిరీస్‌లో 119.4 ఓవర్లు వేసిన బుమ్రా 14 వికెట్లు పడగొట్టాడు. ఇంగ్లండ్ – ఇండియా సిరీస్‌లో మహమ్మద్ సిరాజ్ 23 వికెట్లతో టాప్ బౌలర్‌గా నిలవగా.. జోష్ టంగ్ 19 వికెట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. బెన్ స్టోక్స్ 17 వికెట్లు పడగొట్టగా, బుమ్రా 14 వికెట్లతో నిలిచాడు.



# బహుమతి తీసుకోవడానికి సిరాజ్ ఎందుకు నిరాకరించాడు!

భారత్ ఇంగ్లాండ్‌పై ఓవల్ టెస్ట్‌లో 6 పరుగుల తేడాతో సాధించిన ఉత్కంఠభరిత విజయం టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఐదో రోజున మహ్మద్ సిరాజ్ వేసిన డేంజరస్ బౌలింగ్‌తో ఇంగ్లాండ్‌ను 367 పరుగులకు భారత్ ఆలౌట్ చేసింది. సిరాజ్ ఆ మ్యాచ్‌లో మొత్తం 9 వికెట్లు తీశాడు, దీని కారణంగా అతనికి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది. మ్యాచ్ తర్వాత ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డ్ అవార్డు విజేతలకు బహుమతులు అందించింది, అయితే సిరాజ్ ఆ బహుమతిని తీసుకోలేదు. ఓవల్ టెస్ట్ తర్వాత మహ్మద్ సిరాజ్‌ను ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఎంపిక చేశారు. గౌతమ్ గంభీర్, బ్రెండన్ మెకల్లమ్ వరుసగా హ్యారీ బ్రూక్, శుభ్‌మన్ గిల్ లను ప్లేయర్ ఆఫ్ ద సిరీస్‌గా ఎంపిక చేశారు. ఈ అవార్డు విజేతలకు మ్యాచ్ తర్వాత షాంపైన్ బాటిల్‌ను బహుమతిగా ఇచ్చింది, అయితే మహ్మద్ సిరాజ్ దానిని తీసుకోలేదు. మరోవైపు, శుభ్‌మన్ గిల్ షాంపైన్ బాటిల్‌ను స్వీకరించాడు, కాని సిరాజ్‌కు గౌరవంగా అతను బాటిల్‌ను ఓపెన్ చేయలేదు. మహ్మద్ సిరాజ్ షాంపైన్ బాటిల్‌ను తీసుకోలేదు, ఎందుకంటే ఇస్లాంలో మద్యం సేవించడం హరామ్ (నిషిద్ధం). ఈ సంవత్సరం ఐపీఎల్2025 ప్రారంభానికి ముందు సిరాజ్ హజ్ యాత్రకు కూడా వెళ్ళిన సంగతి తెలిసిందే. మహ్మద్ సిరాజ్, భారత్ %జం% ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో అత్యధిక ఓవర్లు వేసి అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. అతను సిరీస్‌లోని ఐదు మ్యాచ్‌లలో మొత్తం 185.3 ఓవర్లు బౌలింగ్ చేశాడు, అదే సమయంలో అతను 23 వికెట్లు తీశాడు. ఇన్ని ఓవర్లు, నెట్స్‌లో ప్రాక్టీస్, చాలా రోజుల ఫీల్డింగ్ తర్వాత సిరాజ్ మాత్రమే కాదు, ఏ ఆటగాడి శరీరమైనా అలసిపోతుంది. అయినప్పటికీ, అతను ఓవల్ టెస్ట్‌లో ఐదో రోజున గంటకు 143 కిమీ వేగంతో బంతిని విసిరి అట్కిన్సన్‌ను క్లీన్ బౌల్డ్ చేశాడు.



ఆండర్సన్–టెండూల్కర్ ట్రోఫీ ముగిసిన తర్వాత, ఐసిసి తన తాజా టెస్ట్ ర్యాంక్‌లను విడుదల చేసింది. జస్ప్రీత్ బుమ్రా ప్రపంచ టాప్ ర్యాంక్ టెస్ట్ బౌలర్‌గా ఆధిపత్యం చెలాయించగా, ఇంగ్లాండ్‌కు చెందిన గస్ అట్కిన్సన్, భారతదేశానికి చెందిన మొహమ్మద్ సిరాజ్ గణనీయమైన పురోగతి సాధించారు. ఓవల్ అద్భుత ప్రదర్శన తర్వాత సిరాజ్ ర్యాంక్స్‌లో దూసుకుపోయాడు. కెన్నింగ్టన్ ఓవల్ టెస్ట్‌లో తొమ్మిది వికెట్లు తీసిన మొహమ్మద్ సిరాజ్ అద్భుతమైన ప్రదర్శనతో అతను 12 స్థానాలు పైకి ఎగబాకాడు. 27వ ర్యాంక్ నుంచి, భారత పేసర్ ఇప్పుడు ప్రపంచంలో 15వ స్థానంలో ఉన్నాడు. %×జజ% టెస్ట్ బౌలర్ల ర్యాంకింగ్స్‌లో అతని కెరీర్ అత్యుత్తమ స్థానం.రవీంద్ర జడేజా మూడు స్థానాలు దిగజారాడు. ఇప్పుడు అతను 14వ స్థానం నుంచి 17వ స్థానానికి తగ్గాడు. ప్రసిద్ధ్ కృష్ణ భారీ పురోగతి సాధించి 25 స్థానాలు ఎగబాకి 59వ స్థానానికి చేరుకున్నాడు. ఆకాశ్ దీప్, వాషింగ్టన్ సుందర్ ఇద్దరూ ఆరు స్థానాలు దిగజారారు.




# అంకిత్ కుమార్ తుఫాను బ్యాటింగ్‌తో విధ్వంసం

ఢిల్లీ ప్రీమియర్ లీగ్ 2025 ప్రారంభమైంది. దీంతో కొంతమంది ఐపీఎల్ స్టార్లు ఈ లీగ్‌లో తమ సత్తా చాటుతున్నారు. ప్రస్తుతం లీగ్‌లో 7వ మ్యాచ్ గత రాత్రి జరిగింది. ఇందులో వెస్ట్ ఢిల్లీ బ్యాటర్ అంకిత్ కుమార్ సౌత్ ఢిల్లీ వారియర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో తన తుఫాను బ్యాటింగ్‌తో విధ్వంసం సృష్టించాడు. ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌లో వెస్ట్ ఢిల్లీ లయన్స్ తరఫున ఆడే అంకిత్ కుమార్ తన విధ్వంసక బ్యాటింగ్‌తో మ్యాచ్ ఉత్కంఠను తారా స్థాయికి చేర్చాడు. సౌత్ ఢిల్లీ సూపర్‌స్టార్స్‌తో జరిగిన మ్యాచ్‌లో, అంకిత్ 46 బంతుల్లో 96 పరుగులు చేసి మ్యాచ్‌ను ఏకపక్షంగా మార్చాడు. తన తుఫాన్ ఇన్నింగ్స్‌లో 11 ఫోర్లు, 7 సిక్సర్లు బాదేశాడు. అంకిత్ విధ్వంసక బ్యాటింగ్ ఫలితంగా వెస్ట్ ఢిల్లీ జట్టు 15.4 ఓవర్లలో 186 పరుగుల లక్ష్యాన్ని చేరుకుంది. అంకిత్ తన బ్యాటింగ్‌తో విధ్వంసం సృష్టించడమే కాదు.. ఐపీఎల్ ఫేమ్ దిగ్వేష్ రతితో మైదానంలో అతని వాగ్వాదం మ్యాచ్ వాతావరణాన్ని మరింత హీటెక్కించింది. ఈ సమయంలో, ఇద్దరి మధ్య కొంత వాగ్వాదం జరిగింది. అయితే, త్వరగానే గొడవ సద్దుమణిగింది. ఈ మ్యాచ్‌లో దిగ్వేష్ రతి చాలా ఖరీదైనవాడిగా నిరూపితమయ్యాడు. అతను కేవలం 2 ఓవర్లలో 29 పరుగులు ఇచ్చి ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. అంకిత్ కుమార్‌తో పాటు, క్రిష్ యాదవ్ కూడా వెస్ట్ ఢిల్లీ తరపున అద్భుతంగా రాణించాడు. వికెట్ కీపర్ బ్యాట్స్ మాన్ క్రిష్ 42 బంతుల్లో 67 పరుగులు చేశాడు. ఈ ఇన్నింగ్స్ లో అతను 9 ఫోర్లు, 2 సిక్సర్లు కొట్టాడు. ఈ విధంగా, అంకిత్‌తో కలిసి, క్రిష్ మొదటి వికెట్‌కు 158 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈ మ్యాచ్ గురించి మాట్లాడితే, సౌత్ ఢిల్లీ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 185 పరుగులు చేసింది. సౌత్ ఢిల్లీ తరపున కున్వర్ బిధురి, కెప్టెన్ ఆయుష్ బదోని ఆకట్టుకున్నారు. మిగతా ప్లేయర్లు ఆకట్టుకోలేకపోయారు. ఈ కారణంగానే ఆ జట్టు 200 పరుగుల కంటే తక్కువ స్కోరుకే పరిమితమైంది. దీని కారణంగా స్టార్లతో నిండిన సౌత్ ఢిల్లీ సూపర్ స్టార్స్ జట్టు ఘోర పరాజయాన్ని చవిచూడాల్సి వచ్చింది.

# ఆర్టీఐ-2005 నుంచి బీసీసీఐకి మినహాయింపు

## • భారత క్రికెట్ నియంత్రణ మండలికి భారీ ఊరట




భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ)కి భారీ ఊరట లభించింది. సమాచార హక్కు చట్టం(ఆర్టీఐ)–2005 నుంచి బీసీసీఐకి మినహాయింపు ఇచ్చింది. ఇటీవల బీసీసీఐని ప్రభుత్వ పరిధిలోకి తెస్తూ నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ బిల్లును కేంద్రం రూపొందించిన విషయం తెలిసిందే. ఈ బిల్లు ప్రకారం దేశంలో గుర్తింపు పొందిన ఏ క్రీడా సంఘమైనా ప్రజలకు చెందినదేనని, తమ విధులు, అధికారాలు నిర్వహించే విషయంలో సమాచారా హక్కు చట్టం(ఆర్టీఐ)–2005 పరిధిలోకి అది వస్తుందని అందులో పేర్కొంది. అయితే దీనిపై బీసీసీఐ అభ్యంతరం తెలిపింది. ఇతర క్రీడా సంఘాల తరహాలో తాము ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆర్థిక సహకారం తీసుకోవడం లేదని, బోర్డు ఆర్టీఐ పరిధిలోకి తీసుకురావద్దని పలుమార్లు విజ్ఞప్తి చేసింది. చివరకు బోర్డు ఆశించిన ప్రకారం వారికి ఊరట కలిగించేలా ప్రభుత్వం కొత్త బిల్లులో సవరణను జోడించింది. సవరించిన బిల్లు ప్రకారం ప్రభుత్వం నుంచి నిధులు, సాయం పొందే క్రీడా సంఘాలు మాత్రమే ఆర్టీఐ పరిధిలోకి వచ్చేలా మార్పులు చేసింది. తాజా సవరణతో ఆర్టీఐ ద్వారా బీసీసీఐని ప్రశ్నించే అధికారం సామన్య ప్రజలకు లేకుండా పోయింది. 'తాజా స్పోర్ట్స్ బిల్లులో బీసీసీఐ అంశం ఒక సమస్యగా కనిపించింది. ఆర్థిక సహకారం తీసుకోవడం లేదనే కారణం చూపించి ఈ బిల్లు ఆమోదం పొందకుండా పార్లమెంట్‌లో అడ్డుకునే అవకాశం ఉండేది. లేదా ఇదే కారణంతో బీసీసీఐ కోర్టుకెక్కేది కూడా. అందుకే సవరణ చేయాల్సి వచ్చింది.'అని కేంద్ర క్రీడా శాఖ ఉన్నతాధికారి ఒకరు మీడియాకు తెలిపారు. ఆర్టీఐ నుంచి మినహాయింపు లభించినా.. కొన్ని ఇతర నిబంధనలు బీసీసీఐని ప్రభుత్వం ప్రశ్నించేందుకు అవకాశం కల్పిస్తున్నాయి. బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొంది చట్టంగా మారితే బీసీసీఐ కూడా వెంటనే జాతీయ క్రీడా సమాఖ్యగా కొత్త రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంటుంది. 2028 నుంచి క్రికెట్ కూడా ఒలింపిక్ క్రీడగా మారనుండటం దీనికి ఒక కారణం.కొత్త బిల్లు ప్రకారం నిధులు పొందకపోయినా.. వ్యవస్థ నడిచేందుకు ఇతర రూపాల్లో సహాయ సహకారాలు తీసుకుంటుంది కాబట్టి జవాబుదారీతనం ఉండాల్సిందే. బీసీసీఐ నేషనల్ స్పోర్ట్స్ ట్రెబ్యునల్ పరిధిలోకి రావడం వల్ల వివాదాలు ఏర్పడితే ఎన్ఎస్‌టీ పరిష్కరిస్తుంది. ట్రెబ్యునల్ తీర్పులను సుప్రీం కోర్టులో మాత్రమే సవాల్ చేయాల్సి ఉంటుంది.



# టీమిండియాకు అదృష్టంగా మారిన ధృవ్ జురెల్

యువ జట్టుతో ఇంగ్లాండ్‌లో పర్యటించిన టీమిండియా సిరీస్‌ను గెలవలేకపోయింది. కానీ వారి స్వంత గడ్డపై 2 మ్యాచ్‌ల్లో ఇంగ్లీష్ జట్టును ఓడించగలిగింది. శుభ్‌మాన్ గిల్ కెప్టెన్సీలో యువ భారత జట్టు ఇంగ్లాండ్‌పై అద్భుతమైన ప్రదర్శన చేసింది. సిరీస్‌ను 2–2తో సమం చేసింది. ఈ సిరీస్‌లోని చివరి మ్యాచ్‌లో ఓ ప్లేయర్‌కు ఆడే అవకాశం లభించడం టీమిండియా అదృష్టమని మరోసారి నిరూపితమైంది. టీమిండియా యొక్క ఆ అదృష్ట ఆటగాడి పేరు ధృవ్ జురెల్. తన వికెట్ కీపింగ్, బ్యాటింగ్‌తో టీమిండియాలో స్థానం సంపాదించడానికి ప్రయత్నిస్తున్న ధృవ్, టీమ్‌కే అదృష్టవంతుడిగా మారుతున్నాడు. జురెల్ తన టెస్ట్ కెరీర్‌లో ఇప్పటివరకు ఐదు టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. ఆశ్చర్యకరంగా.. భారత్ ఈ మ్యాచ్‌లన్నింటినీ గెలుచుకుంది. అంటే, ధ్రువ్ జురెల్ తన టెస్ట్ కెరీర్‌లో ఇంకా ఒక్క ఓటమి కూడా చవిచూడలేదు. నిజానికి.. టెస్ట్ క్రికెట్ చరిత్రలో, ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా అత్యధిక టెస్ట్ మ్యాచ్‌లను గెలిచిన రికార్డు వెస్టిండీస్ మాజీ ఆల్ రౌండర్ ఆల్డిన్ బాప్టిస్ట్ పేరు మీద ఉంది. బాప్టిస్ట్ తన టెస్ట్ కెరీర్‌లో వరుసగా 10 టెస్ట్ మ్యాచ్‌లు ఆడితే అన్నింటిలో టీమ్ గెలిపొందింది. అతను తన కెరీర్ చివరి వరకు ఒక్క టెస్ట్ మ్యాచ్ కూడా ఓడిపోలేదు.ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఈ యువ వికెట్ కీపర్ కమ్ బ్యాట్స్‌మన్ 2024లో ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ కెరీర్‌లో అరంగ్రేటం చేశాడు.



# శ్రీలీలతో నిర్మాతలకు భరోసా

## హీరోయిన్‌గా, డ్యాన్సర్‌గా డ్యూయల్ రోల్

శ్రీలీల ఉంటే ఇక ఆ సినిమాలో స్పెషల్ సాంగ్స్ కోసం మరో భామను వెతకాల్సిన పని లేదు. ఎందుకంటే హీరోయిన్ రోల్‌కే కాదు ఐటమ్ నెంబర్‌కు ఫర్ ఫెక్ట్ ఛాయిస్‌గా మారిపోయింది. డ్యూయెట్ సాంగైనా, ఊర మాస్ పాటైనా మేడమ్ రచ్చ రంబోలా చేయాల్సిందే. స్పెషల్ సాంగ్ కోసం స్టార్ హీరోయిన్లకు నిర్మాతలు కోట్లు వెచ్చించి తెచ్చుకునే ఛాన్స్ లేకుండా కిసిక్ బ్యూటీ డ్యూయల్ రోల్ పోషించేస్తోంది. ధమాకాలో పల్సర్ బైక్, జింతాకా అంటూ మాసీ స్టెప్పులు మొదలెట్టిన దగ్గర నుండి డ్యాన్సింగ్ క్వీన్‌గా ముద్రపడిపోయింది శ్రీలీల. ఫీమేల్ లీడ్‌గా నటిస్తే మాస్ సాంగ్ కంపల్సరీ. ఇక ఐటమ్ నంబర్ కోసం మరో భామకు తెచ్చుకోనక్కర్లేదు. ఏ టు- జెడ్ ఫెర్మామెన్స్ ఇచ్చేస్తుంది కిస్సిక్ బ్యూటీ-. యూట్యూబ్‌ను షేక్ చేయాలంటే మిస్ లీల ఉంటే చాలనేంతలా ప్రొడ్యూసర్ల మైండ్లలో ఫిక్స్ అయ్యేలా చేసింది. సినిమాపై హైప్ రావాలా, అ-టె-న్షన్ కావాలా వైరల్ వయ్యారీతో డ్యాన్స్ చేస్తే పోలా అని భావిస్తున్నారు. గుంటూరు కారంలో కుర్చీ మడత పెట్టినా, జూనియర్‌లో వైరల్ వయ్యారీగా మారినా తాను హీరోయిన్ కాని పుష్ప2లో కూడా కిస్సిక్ బ్యూటీ-గా ర్యాంపేజ్ గ్లామర్ షోతో మాస్ మహారాణిగా మారిపోయింది. ఇటు- హీరోయిన్‌గా, ఇటు- ఐటమ్ గర్ల్‌గా మూవీకి వన్ ఉమెన్ షోగా మేకోవరైంది శ్రీలీల. అంటే నిర్మాతలకు డబుల్ బోనాంజాలా మారిన మేడమ్.. నెక్ట్స్ రవితేజ మూవీ మాస్ జాతరలోనూ అటు- క్లాసీ లుక్, ఇటు- మాసీ సాంగ్స్‌లో గత్తర లేపడానికి రెడీ అయ్యింది. మరోసారి ఈ జోడీ బాక్సాఫీస్ దగ్గర ధమాకా హిట్ నమోదు చేస్తుందా ఎలాపుల్లో ఉన్న రవితేజ, శ్రీలీలకు కంబ్యాక్ మూవీగా మారుతుందో లేదో చూడాలి.



# సినీ కార్మికుల సమ్మె.. చిన్ననిర్మాతల భేటీ

టాలీవుడ్ లో గత ఐదు రోజులుగా షూటింగ్స్ లేక మూగబోయింది. వేతనాల పెంపుపు పై కార్మిక సంఘాలకు, ఫిల్మ్ ఛాంబర్ కు మధ్య మొదలైన వివాదం బంద్ కు దారి తీసింది. ఈ విషయమై గురువారం పలువురు చిన్న సినిమా నిర్మాతలతో ఫిల్మ్ ఛాంబర్ సభ్యులు సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. సీ. కళ్యాణ్ మాట్లాడుతూ చిన్న సినిమాల నిర్మాతలతో సమావేశం నిర్వహించాము. చిన్న నిర్మాతలు మార్కెటింగ్ లేక థియేటర్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. చిన్న సినిమాల వల్లే కార్మికుల మనుగడ ఉంది. ఇప్పటి వరకు తీసుకున్న జీతం కంటే 25శాతం జీతాలు తక్కువ తీసుకోవాలని నిర్మాతలు డిమాండ్ చేశారు. మేము ఒక్క పైసా పెంచమని నిర్మాతలు చెప్పారు. ఎవరితో అయినా సినిమాలు తీసుకుంటామని చెబుతున్నారు. ప్రొడ్యూసర్ కౌన్సిల్ ఏం నిర్మాణం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటామని చెప్పారు.రూ. 4 నుండి 5 కోట్లు- చిన్న సినిమాకు ఖర్చు అవుతుంది. చిన్న సినిమా నిర్మాతలు ఇప్పటి నుంచి ఎవరితో అయినా సినిమాలు చేసుకోవచ్చు. ప్రొడ్యూసర్స్ మీద దాడి చేస్తే తాట తీస్తాం.పెద్ద హీరోలకు నిర్మాతలు తమ బాధలు చెప్పుకున్నారు. కార్మికులు గొంతెమ్మ కోరికలు విడనాడాలి. రెండు రోజుల్లో సమ్మె ముగుస్తుందని భావిస్తున్నా...నిన్ననే దిల్ రాజుతో మాట్లాడను మళ్ళీ ఎప్పుడు కబురు పంపినా మాట్లాడడానికి మేము సిద్ధం అన్నారు.

నిర్మాత చదలవాడ శ్రీనివాస్ మాట్లాడుతూ చాంబర్, కౌన్సిల్ మాత్రమే ఈ సమస్య పై మాట్లాడే అధికారం ఉంది.తొందరలోనే సమ్మె ముగుస్తుందని ఆశిస్తున్నాం. ఫిల్మ్ ఛాంబర్ సెక్రటరీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల కంటే తెలుగు రాష్ట్రాల్లో జీతాలు ఎక్కువగా ఇస్తున్నాం. చిన్న సినిమా బ్రతికితేనే సినిమా బ్రతుకుటుంది.98 శాతం ఫెల్యూర్ ఉంది. నిర్మాత చనిపోతూ కార్మికులను బ్రతికిస్తున్నాడు. అసలు ఇస్తున్న రెమ్యునరేషన్ ను 25 శాతం తగ్గించి ఇవ్వాలని అనుకున్నాం. కానీ స్టార్ హిరోలతో తీయని సినిమా ఏదైనా చిన్న సినిమానే. నిర్మాతలు కోమాలో ఉన్నారు. ఆక్సిజన్ తీసేసి మమ్మల్ని చంపేయవద్దు.



ఈ సమస్య ఛాంబర్ లోనే పరిష్కరించుకుంటాం. ఇతరుల ప్రమేయం అవసరం లేదు. అందరం ఒకే కుటుంబ సభ్యులమని అన్నారు.

# ప్రభాస్ స్పిరిట్ కోసం ఆఫర్

## • నటించాలనుకునే యువతకు ఛాన్స్

అగ్ర కథానాయకుడు ప్రభాస్, దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కాంబోలో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. 'స్పిరిట్' అనే టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రం దాదాపు రూ. 300 కోట్ల బడ్జెట్‌తో రాబోతుండగా.. ఈ మూవీని టీ- సిరీస్, భద్రకాళి పిక్చర్స్ నిర్మించనున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రోడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం సెప్టెంబర్ చివరిలో షూటింగ్ ప్రారంభించనుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీకి సంబంధించి సాలిడ్ అప్‌డేట్‌ను వెల్లడించింది చిత్రబృందం. ప్రభాస్ స్పిరిట్ సినిమాలో నటించేందుకు ఆసక్తి ఉన్న వారిని డిజిటల్ ఆడిషన్స్‌కి పిలుస్తుంది చిత్రయూనిట్. ఈ సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేసింది భద్రకాళీ పిక్చర్స్. ప్రభాస్ స్పిరిట్ సినిమాలో నటించేందుకు 13 నుంచి 17 ఏండ్ల వయసున్న పురుష నటులను ఆడిషన్స్‌లో పాల్గొనవచ్చని తెలిపింది. అయితే ఆడిషన్స్‌లో పాల్గొనేవారు పాత్ర కోసం తమ జుట్టు- కత్తిరించుకోవడానికి కూడా సిద్ధంగా ఉండాలని తెలిపింది. అలాగే ఒక హెడ్ షాట్ ఫోటోతో పాటు- పర్సనల్ షాట్ ఫోటో కూడా జత చేయాలని కోరారు. ఇక ఇంట్రడక్షన్ వీడియోలో మీ పేరు ఇతర వివరాలు వెల్లడించడంతోపాటు మీ చదువుకు సంబంధించిన వివరాలు కూడా వెల్లడించాలని కోరారు.

# అర్జున్ చక్రవర్తి నుంచి మేఘం వర్షించదా పాట




టాలీవుడ్ యువ నటుడు విజయ రామరాజు టైటిల్ రోల్‌లో నటిస్తున్న తాజా చిత్రం'అర్జున్ చక్రవర్తి'. ఇప్పటికే పలు అంతర్జాతీయ చలనచిత్ర వేదికలలో 46కి పైగా అవార్డులు గెలుచుకున్న ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ 'మేఘం వర్షించదా' అనే పాటను విడుదల చేశారు. విఘ్నేష్ బాస్కరన్ ఈ అందమైన ప్రేమ గీతాన్ని కంపోజ్ చేయగా.. విక్రాంత్ రుద్ర రాసిన సాహిత్యం మనసును హత్తుకునేలా ఉంది. కపిల్ కపిలన్, మీరా ప్రకాష్, సుజిత్ శ్రీధర్ తమ మ్యాజికల్ వాయిస్‌తో ఆకట్టు-కున్నారు. ఈ పాటలో విజయరామరాజు, సిజా రోజ్ కెమిస్ట్రీ ఆకట్టు- కునేలా ఉంది. అద్భుతమైన స్పోర్ట్స్ డ్రామాతో పాటు- హార్ట్ టచింగ్ లవ్ స్టోరీతో 'అర్జున్ చక్రవర్తి' అలరించ బోతుందని ఈ పాట తెలియజేస్తుంది. విజయ రామరాజు, సిజా రోజ్, హర్ష్ రోషన్, అజయ్, అజయ్ ఘోష్, దయానంద్ రెడ్డి, దుర్గేష్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు.విక్రాంత్ రుద్ర దర్శకత్వం వహించిన ఈ సినిమాకి శ్రీని గుబ్బల నిర్మాతగా, ఈడే కృష్ణ చైతన్య సహ నిర్మాతగా వ్యవహరించారు. ఈ చిత్రానికి విఘ్నేష్ బాస్కరన్ సంగీతం అందించగా, జగదీష్ చీకాటి సినిమాటోగ్రఫీ, ప్రదీప్ నందన్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహించారు. ఈ సినిమాకు కృష్ణకాంత్ సాహిత్యం, రవీంద్ర పుల్లె సంభాషణలు రాశారు. పూజిత తాడికొండ కాస్ట్యూమ్ డిజైనర్‌గా, విష్ణు వర్ధన్ కలర్స్ ని అందించారు. పబ్లిసిటీ- డిజైన్ స్కేల్ టిల్ట్ స్టూడియోస్, విఎఫ్ఎక్స్ మ్యాడ్‌హౌస్ విఎఫ్ఎక్స్ చేయగా, తేజస్వి సజ్జా పిఆర్ఓ గా వ్యవహరించారు, హాష్‌ట్యాగ్ మీడియా మార్కెటింగ్ బాధ్యతలు చూసుకుంది.

# మణిరత్నం మరో లవ్‌స్టోరీ



## యువహీరో ధ్రువ్ విక్రమ్‌తో మూవీ

ప్రముఖ దర్శకుడు మణిరత్నం పేరు వినగానే అందరికీ గుర్తొచ్చేది హృదయాలను తాకే అందమైన ప్రేమ కథలు. అయితే ఇటీవల ఆయన దర్శకత్వంలో వచ్చిన 'థగ్‌లైఫ్' చిత్రం ఆశించిన స్థాయిలో ప్రేక్షకుల్ని ఆకట్టుకోలేకపోయింది. ఈ సినిమా ఫలితంగా కొంత నిరాశకు లోనైన మణిరత్నం, తన ఫేవరెట్ జోనర్ అయిన లవ్ డ్రామా వైపు మళ్లీ రీటర్న్ అవ్వడానికి సిద్ధమవుతున్నారు. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, ఆయన కొత్తగా తెరకెక్కించబోయే చిత్రంలో తమిళ యువ హీరో ధ్రువ్ విక్రమ్, కన్నడ బ్యూటీ- రుక్మిణి వసంత్ హీరో హీరోయిన్లుగా నటించనున్నారు. తొలిసారి స్క్రీన్ పై కలసి నటించనున్న ఈ జంట సినిమాకు హైలైట్‌గా నిలవనుందని భావిస్తున్నారు.ప్రేమ, కుటుంబ సంబంధాలు, వ్యక్తిగత సంఘర్షణలు అన్నీ కలగలిపిన ఒక భావోద్వేగ భరితమైన కథతో మణిరత్నం ఈ సినిమాను రూపొందించనున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ పనులు జోరుగా కొనసాగుతున్నాయి. నవంబర్‌లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించేందుకు ఎలాన్ చేస్తున్నారు. ఈ సినిమాకు సంగీతం అందించనున్న ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ మరో స్పెషల్ అట్రాక్షన్ కానుంది. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడే అవకాశముంది. మణిరత్నం గత సినిమాలకన్నా పూర్తి భిన్నంగా, కొత్త ఎనర్జీతో ఈ సినిమాను తెరకెక్కించనున్నారని తెలిసింది. కథలోని పాత్రలు, వారి మధ్య ఉన్న బంధాలు ప్రేక్షకులకు కొత్తగా అనిపించేలా మణిరత్నం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని ఫిలింనగర్ వర్గాలు చెబుతున్నాయి. సుదీర్ఘ విరామం తర్వాత మణిరత్నం మళ్లీ ఓ క్లాస్ లవ్ స్టోరీతో వెండితెరపై సందడి చేయబోతుండటంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు నెలకొన్నాయి.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656